
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



కర్నూలు

గురువారం 24 ఆగస్టు 2017 | 16



20 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభం

6.30 గంటలకే బారులు తీరిన ఓటర్లు

మొదటి గంటన్నరకే 20 శాతం పోలింగ్

గోస్పాడు, నంద్యాల రూరల్‌లో అధికం

చిన్నపాటి ఘటనలు మినహా ప్రశాంతం

ఉప ఎన్నిక ప్రశాంతంగా జరగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమైంది. ఈనెల 28న కౌంటింగ్ జరుగుతుంది.



నంద్యాలలో..

నంద్యాలలో ఓటు వేస్తున్న శిల్పా

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన భూమా బ్రహ్మానందరెడ్డి

ఓటెత్తారు

నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ 79.2 శాతం



ఈమె పేరు సుంకమ్మ.. వయసు 87 ఏళ్లు. నంద్యాలలోని సుద్దులపేట వాసి. ఓటు వేసిన ఆనందంలో ఇలా సిరా గుర్తు చూపిస్తోంది.

ఎప్పటి నుంచో.. అక్కడ ఎన్నికల వేడి. ఎన్నడూ.. ఎక్కడా లేనంత ఉత్కంఠ. అగ్రనాయకులు హోరెత్తించారు. ముఖ్యనాయకులు తిష్ఠవేసి వ్యూహాలు అమలుపరిచారు. ఆరోపణలు, ప్రత్యారోపణలు, విమర్శలు, ప్రతిస్పందనలు, వివాదాలు.. అన్నీ ముగిశాయి. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ఓటర్లు తీర్పు రిజర్వు చేశారు. అందులో ఏం నిక్షిప్తం చేశారో నాలుగు రోజుల తర్వాతగానీ తెలీదు. భారీ క్యూలలో ఓపిగ్గా నిలబడి.. ఓటు ప్రకటించి.. మళ్లీ దిన చర్యలో నిమగ్నమయ్యారు. ఇరుపార్టీల వారు ఎవరికి వారు గెలుపు తమదేనని, ఓటర్ల తీర్పు తమకే అనుకూలమని ధీమాగా ఉన్నారు. బుధవారం జరిగిన నంద్యాల ఉప ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మొత్తంగా 79.2శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం చిన్నపాటి గొడవ మినహాయిస్తే ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు.







కర్నూలు నుంచి పోలింగ్ పర్యవేక్షిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

చివరి నిమిషంలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. దొంగ ఓట్ల విషయంలో టీడీపీ నాయకులు అభ్యంతరం చెప్పడంతో ఇరుపార్టీల నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది.



మొత్తం ఓటర్లు: 2,18,858
పోలైన ఓట్లు : 1,73,335
పురుషులు: 84,831
మహిళలు: 88,503
ఇతరులు : 1
ఓటింగ్ శాతం: 79.2
నంద్యాల అర్బన్: 74.06 శాతం
నంద్యాల రూరల్: 87.61 శాతం
గోస్పాడు: 90.81 శాతం



పోలింగ్ కేంద్రాలకు మహిళా ఓటర్లు పోటెత్తారు. మొత్తం 1,11,018 మంది ఉంటే 88,503 మంది ఓటు వేశారు. పురుషుల కన్నా వీరే ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్నారు.

లోపలి పేజీల్లో..



2

ప్రకాశం ఆదర్శాన్ని కొనసాగించాలి

పేదలకు ఆస్తి దానం చేసిన ఔదార్యం: కలెక్టర్ సత్యనారాయణ

జిల్లా వ్యాప్తంగా టంగుటూరి జయంతి వేడుకలు

ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ తదితరులు

గణనాథా నమోస్తుతే

వాడవాడలా కొలువుదీరుతున్న విఘ్ననాయకుడి ప్రతిమలు

ఉత్సవ ఏర్పాట్లలో నిర్వాహకులు

16



గెలుపు మాదే..!

● ఇరు పార్టీల అభ్యర్థుల్లో ధీమా
● టీడీపీకే పట్టం అంటున్న విశ్లేషకులు
● వైసీపీకి అవకాశం ఉందంటున్న నాయకులు
● ఎవరికి వారు అంచనాల్లో నిమగ్నం

కర్నూలు - ఆంధ్రజ్యోతి: నెల రోజుల ఉత్కంఠకు తెర పడింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తిన రేకెత్తించిన ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్ల తీర్పు ఈవీఎం యంత్రాలలో నిక్షిప్తమై స్ట్రాంగ్ రూమ్‌కు భద్రంగా చేరింది. పోలింగ్ సరళిని పరిశీలించిన రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు విజయావకాశాలపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గెలుపు తమదే.. అని టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరిలో అసెంబ్లీ మెట్లు ఎక్కేది ఒక్కరే. ఆ ఒక్కరు ఎవరో తేలాలంటే 28వ తేదీ వరకు ఆగాల్సిందే.

నంద్యాల ఎమ్మెల్యేగా భూమా నాగిరెడ్డి అకాల మరణంతో జరిగిన ఉప ఎన్నికలో భూమా కుటుంబానికి చెందిన భూమా బ్రహ్మానందరెడ్డి టీడీపీ అభ్యర్థిగా, శిల్పా మోహన్‌రెడ్డి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. జూలై 29న నోటిఫికేషన్ వచ్చింది. అంతకు మునుపే నియోజకవర్గంపై పట్టు కోసం రెండు పార్టీలూ ఎన్నో ఎత్తులు వేశాయి. ఈ నెల 9వ తేది నుంచి వైసీపీ అధినేత జగన్ నంద్యాలలోనే మకాం వేసి సుదీర్ఘ ప్రచారం చేశారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సైతం ప్రచారంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 19, 20 తేదీలలో ప్రచారం చేశారు. రాష్ట్ర మంత్రులు నంద్యాలలో మకాం వేసి టీడీపీ గెలుపు కోసం వ్యూహాలు రచించి అమలు చేశారు. హోరా హోరీ ప్రచారాలు ముగిసిన అనంతరం బుధవారం ఓటర్లు తమ హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకున్నారు. పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గెలుపుపై చర్చ మొదలైంది.





ఎవరి ధీమా వారిదే..

2,18,858 ఓటర్లకు గాను 1,73,335 మంది ఓటర్లు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 84,831, మహిళలు 88,503 మంది ఓటు వేశారు. పట్టణంలో 1,42,628 మంది ఓటర్లు ఉంటే 1,05,629 మంది (74.06 శాతం) ఓటు వేశారు. నంద్యాల రూరల్ పరిధిలో 47,386 మంది ఓటర్లు ఉంటే 41,514 మంది (87.61 శాతం) ఓటు వేశారు. గోస్పాడు మండలంలో 28,844 ఓటర్లకు గాను 26,192 మంది ఓటు వేశారు. రికార్డు స్థాయిలో మొత్తంగా 90.81 శాతం నమోదైంది. భారీగా జరిగిన పోలింగ్ తమకే అనుకూలమని అధికార, ప్రతిపక్ష నాయకులు ప్రకటించుకున్నారు. పట్టణంలో భారీగా అభివృద్ధి పనులు చేశామని, పట్టణ ఓటర్లు ప్రగతికే పట్టం కట్టారని, గ్రామాల్లోని సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, ఇంటింటికి కొళాయిలు వంటి పనులకు శ్రీకారం చుట్టామని, పట్టణ, గ్రామీణ ఓటర్లు తమకే అనుకూలంగా ఉన్నారని టీడీపీ అంటోంది. 15 వేల నుంచి 20 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలుపు తథ్యమని టీడీపీ నాయకులు అంచనా వేస్తున్నారు. బూత్ స్థాయిలో ఓటింగ్ సరళిని పరిశీలించి ధీమాగా ఉన్నారు. వైసీపీ నాయకులు సైతం అదే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా పోలింగ్ శాతం పెరగటం, వైసీపీకి పట్టు ఉన్న కాలనీల్లో అదే హవా కొనసాగటంతో 15 వేలకు పైగా ఓట్ల ఆధిక్యతతో దీక్ష్యతతో వైసీపీ గెలుపు తథ్యమని ఆ పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. ఇలా పార్టీ నాయకులతో పాటు రాజకీయ విశ్లేషకులు సైతం ఎన్నికల సరళిని పరిశీలిస్తూ విజయవకాశాలు పలనా వ్యక్తికే ఉన్నాయని లెక్కలు చెబుతున్నారు.

రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు..

నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. అప్పటి నుంచ 2014 వరకు 15 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. 16వ ఎన్నికగా ఉప ఎన్నిక నమోదు చేసుకుంది. ఇప్పటి వరకు జరిగిన ఈ 16 ఎన్నికల పోలింగ్‌ను పరిశీలిస్తే రికార్డు స్థాయిలో ఈ ఉప ఎన్నిక ఓటింగ్ 79.20 శాతం నమోదు చేసింది. తద్వారా ఎన్నికల నిర్వహణాధికారులు భారత ఎన్నికల సంఘం ప్రశంసలు అందుకున్నారు. 1959 నుంచి 2017 ఉప ఎన్నికల వరకు ఓటింగ్ శాతాన్ని పరిశీలిస్తే 1979లో అత్యధికంగా 81.05 శాతం నమోదైంది. 38 ఏళ్ల తరువాత ఇప్పుడు 79.20 శాతం పోలింగ్ నమోదు అయింది. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో 81.05 శాతం అత్యధికం కాగా.. అత్యల్పంగా 1959 ఉప ఎన్నికల్లో 36.44 శాతం పోలింగ్ నమోదు అయింది. నియోజకవర్గంలో ఇప్పటిదాకా సగటు 72 శాతం పోలింగ్ నమోదు అయింది.

నాడు అత్యల్పం.. నేడు అత్యధికం..

నంద్యాల నియోజకవర్గంలో నేటి ఉప ఎన్నికలతో కలిపి రెండు పర్యాయాలు ఉప ఎన్నికలు జరిగాయి. 1955లో సాధారణ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో జి.రామిరెడ్డి స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలోకి దిగి కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎస్ రెడ్డిపై 11,558 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 1959లో ఉప ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా జీవీ రెడ్డి బరిలోకి దిగితే.. స్వతంత్ర్య అభ్యర్థిగా పీఎ రెడ్డి పోటీ చేశారు. 61,588 ఓటర్లకు గాను కేవలం 22,434 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. అంటే మొత్తం ఓటర్లలో 34.44 శాతమే. ఈ నియోజకవర్గం పరిధిలో జరిగిన ఎన్నికల్లో అత్యల్ప పోలింగ్ శాతం ఇదే. తాజా ఉప ఎన్నికలో 2,18,858 ఓటర్లకు గాను 1,78,335 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. రికార్డు స్థాయిలో 79.20 శాతం నమోదైంది.

1959 ఉప ఎన్నిక నుంచి 2017 ఉప ఎన్నికల వరకు జరిగిన ఎన్నికల్లో పోలింగ్ శాతం వివరాలు

సంవత్సరం	మొత్తం ఓట్లు	పోలైనవి	శాతం
2017	2,18,858	1,78,335	79.20
2014	2,42,842	1,74,999	72.09
2009	2,08,628	1,45,446	69.81
2004	2,08,226	1,35,348	65.00
1999	1,83,578	1,15,810	63.08
1994	1,65,338	1,11,830	67.63
1989	1,55,474	1,11,427	71.66
1985	1,24,684	88,852	71.26
1983	1,12,647	83,206	73.86
1978	1,03,119	78,342	75.97
1972	1,02,305	82,982	81.05
1967	79,271	60,886	76.80
1962	63,554	39,413	62.01
1959	61,558	22,434	36.44

ప్రకాశం ఆదర్శాన్ని కొనసాగించాలి

పేదలకు ఆస్తి దానం చేసిన ఔదార్యం - కలెక్టర్ సత్యనారాయణ



కర్నూలు నగరంలో ప్రకాశం చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న బ్రాహ్మణసంఘం నాయకులు

కర్నూలు(అగ్రికల్చర్): టంగుటూరు ప్రకాశం పంతులు ఆదర్శాన్ని కొనసాగించాలని కలెక్టర్ సత్యనారాయణ కొనియాడారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్‌హాల్లో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని ఎన్నికల కోడ్ వల్ల నిరాడంబరంగా నిర్వహించారు. ప్రకాశం చిత్రపటానికి కలెక్టర్, ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం పేద ప్రజల కోసం ఉన్న ఆస్తినంతా దానం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పని చేసి కర్నూలు రాజధాని నుంచి పాలన నిర్వహించారని తెలిపారు. నేటి రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శప్రాయుడని అన్నారు. ఆంధ్రకేసరి బిరుదుతో తెలుగు ప్రజల గౌరవాన్ని పొందారని అన్నారు. ఏజేసీ రామస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రకారం పంతులు కర్నూలులో ఏ, బీ, సీ క్యాంప్‌లను ఏర్పాటు చేసి పాలన చేపట్టారని గుర్తు చేశారు. ఆయన నిరాడంబరతకు మారు పేరని డీఆర్‌వో గంగాధర్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు హుసేన్‌సాహెబ్, శ్రీదేవి, మల్లికార్జున, సీపీవో ఆనంద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాటాల్లో మోసాలు

● తనిఖీలు మరిచిన తూనికలు, కొలతల శాఖ అధికారులు

ఆదోని: తూకాల్లో పక్కా మోసాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపానపోలేదు. బంగారు దుకాణాలు, వేబ్రిడ్జీలు, కిరోసిన్ డీలర్లు, ఎల్‌పీ గ్యాస్ ఏజెన్సీలు, ధాన్యం, నూనె మిల్లులు, ఇనుప అంగళ్లు, టింబర్ డిపోలు, పాల ఉత్పత్తులు, కూరగాయలు, పండ్లు, చేపలు, కోడి మాంసం, వస్త్ర పరిశ్రమలు, దుకాణాలు ఇలా ప్రతిరంగంలో తూనికల కొలతల శాఖ తనిఖీలు నిర్వహించాలి. కాటాలతో మోసం జరుగుతుందని, ఎలక్ట్రానిక్ కాటాలనే ఉపయోగించాలన్న తూనికల కొలతల శాఖ అధికారుల ఆదేశాలు కొందరికి వరంలా మారాయి. తూకాల్లో అక్రమాలకు పాల్పడేవారికి ఈ కాటాలు వరంగా మారాయి. తనిఖీలు లేకపోతే.. ఎలక్ట్రానిక్ కాటాలతోనూ దగా చేస్తున్నారు. అరిగిన తూకం రాళ్లు, అనుమతులు లేని తూకం రాళ్లు, ఎలక్ట్రానిక్ కాటాలు దర్శనమిస్తున్నాయి. 25 కిలోల బియ్యం బస్తాలంటున్నా.. అందులో 23 కిలోల మాత్రమే ఉంటున్నాయి. చేపలు, కూరగాయలు, మాంసం దుకాణాల్లోనూ ఇదే పరిస్థితి ఎదురవుతోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించి అక్రమాలను అరికట్టాలని వినియోగదారులు కోరుతున్నారు. వివరణ కోరేందుకు ఆదోని అధికారి మహ్మద్‌ను ఫోన్ ద్వారా ప్రయత్నించగా ఆయన అందుబాటుటోకి రాలేదు.

సిబ్బంది అరకొరే..

ఆదోని మున్సిపాలిటీలో సిబ్బంది అరకొరగా ఉన్నారు. దీంతో ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. ఉన్న ఒకే ఒక తూనికల కొలతల అధికారి మహమ్మద్ మాత్రం ఆదోని కార్యాలయానికి రెగ్యులర్‌గా ఉండాల్సి ఉంది. ఈయన కుటుంబం మొత్తం కర్నూలులోనే ఉంటున్నారు. ఆదోని రెగ్యులర్ అయినప్పటికీ అదనపు బాధ్యత కింద ఇన్‌చార్జిగా కర్నూలుతో పాటు డోన్‌లో కూడా బాధ్యతలు నిర్వహించాల్సి ఉంది. దీంతో ఈ అధికారి ఆదోనికి ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో ఎవరికి తెలియని పరిస్థితి. ఆదోని కార్యాలయంలో ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్‌లతో పాటు ఒక అటెండర్ ఉన్నారు. తూనికల కొలతల అధికారి సక్రమంగా ఆదోనికి రాకపోవడంతో ఈ ముగ్గురు విధులకు డుమ్మా కొడుతున్నారు. ఎప్పుడూ కార్యాలయం మూతవేసే ఉంటుంది.



తూనికలు కొలతల శాఖ కారాలయం

భక్తులకు మట్టి గణపతి



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఈవో భరత్‌గుప్తా

శ్రీశైలం: వినాయచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల దేవస్థానం భక్తులకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలు అందజేస్తోంది. ఉభయ దేవాలయాల ప్రాంగణంలో ఈవో భరత్‌గుప్తా భక్తులకు బుధవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. దేవస్థానం తరపున మొత్తం 10 వేల విగ్రహాలు భక్తులకు అందజేస్తున్నారు. విగ్రహ వితరణ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు, వేదపండితులు ముందుగా మహాగణపతిపూజ నిర్వహించి ప్రారంభించారు. రంగులతో కూడిన రసాయన విగ్రహాలను ఏర్పాటు చేయరాదని అధికారులు భక్తులను కోరారు ఈ క్రమంలో భక్తులకు, స్థానిక ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను దేవస్థానం పంపిణీ చేస్తోంది.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని

యాచకుడి మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాచకుడు

జూపాడుబంగ్లా: జూపాడుబంగ్లా మండలం తంగడంచ చెక్‌పోస్టు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో యాచకుడు మృతి చెందాడు. బుధవారం తెల్లవారుజామున ఈ ఘటనలో యాచకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. ఎస్‌ఐ అశోక్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందికొట్కూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పురుగు మందు తాగి ..



మృతిచెందిన ఉసేని

కోసిగి రూరల్: మండల పరిధిలోని డి. బెళగల్ గ్రామంలో పింజరి ఉసేని (27) కుటుంబ కలహాలతో పొలంలో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు మొదట కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి, మెరుగైన చికిత్స కోసం ఆదోని ఏరి యా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపో యాడు. ఉసేనికి భార్య ఉసేన్‌బీ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

8 మంది మహిళలపై ఆవు దాడి

మద్దికెర: మండల కేంద్రంలో దేవుడి ఆవు బుధవారం ఎనిమిది మంది మహిళలపై దాడి చేయడంతో గాయపడ్డారు. ఆ ఆవు మరికొంత మందిపై దాడి చేస్తుందని గ్రామస్థులు దాన్ని మల్లప్ప దేవాలయం వద్ద బంధించి అధికారులకు సమాచారం అందించారు. సాయంత్రానికే ఆవు మృతి చెందింది.

అదనపు కట్నం కోసం వేధింపులు

● **పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు**

హొళగుంద(ఆలూరు రూరల్): అదనపు కట్నం కోసం అత్తింటి వారు వేధిస్తున్నారని గజ్జహల్లి గ్రామానికి చెందిన తలారి మహాలక్ష్మి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గజ్జహల్లికి చెందిన బొజ్జప్ప, మహాలక్ష్మి రెండేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం అయిన కొన్ని రోజులకు అదనపు కట్నం తేవాలని భర్త, అత్త బంగారమ్మ, బావ రామలింగ, తోడికోడలు లక్ష్మి తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారని, తన కు న్యాయం చేయాలని పోలీసులను కోరారు. కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పాము కాటుతో బాలుడి మృతి



మృతి చెందిన కౌశిక్

కోడుమూరు: తెల్లారితే కుమారుడు కౌశిక్ (9) పుట్టిన రోజు ఘనంగా జరపాలని తల్లిదండ్రులు ఉత్సాహంతో ఉన్నారు. కానీ పాము కాటుకు గురై కుమారుడు మృత్యు ఒడిలోకి చేరాడు. ఈ విషాదం బుధవారం కోడుమూరు పట్టణంలో జరిగింది. పట్టణానికి చెందిన నాగేళ్ల శేఖర్, మణి దంపతులు చేనేతను నమ్ముకొని జీవిస్తున్నారు. వీరికి కుమారుడు కౌశిక్, కుమార్తె శ్వేత ఉన్నారు. కౌసిక్ స్థానిక శ్రీనివాస స్కూల్లో 4వ తరగతి చదువుతున్నాడు. తెల్లారితే కుమారుడి పుట్టిన రోజు ఘనంగా జరపాలని అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఇంట్లో నిద్రపోతున్న కౌశిక్ తెల్లవారుజామున అపస్మారక స్థితిలో ఉండటం గమనించిన తల్లిదండ్రులు ఆందోళనతో ప్రైవేటు డాక్టర్ దగ్గరికి తీసికెళ్లారు. డాక్టర్ ప్రథమ చికిత్స చేసి పంపించారు. ఇంటికెళ్లగానే బాలుడు నోట్లో నుంచి నురుగు వచ్చి ఒళ్లంతా రంగు మారింది. వీపు భాగంలో రెండు కాట్లు కనిపించాయి. కుమారుడు పాము కాటుకు గురైనట్లు అనుమానించి తిరిగి అదే డాక్టర్ దగ్గరికి తీసికెళ్లారు.

పుట్టిన రోజే మృత్యు ఒడిలోకి..



బాలుడిని చూసి కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు

కాని అప్పటికే విద్యార్థి మృతి చెందాడు. పుట్టిన రోజు వేడుక జరుపుకోవాల్సిన కుమారుడు మృత్యుఒడిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు. ఈ విషయం తెలుసుకొన్న శ్రీనివాస స్కూల్ యాజమాన్యం కౌశిక్‌కు సంతాపం తెలిపారు. పాఠశాలకు బుధవారం సెలవు ప్రకటించారు.

కుమార్‌గౌడ్ మృతి టీడీపీకి తీరని లోటు

28న సంతాప సభ

ఆలూరు: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ మృతి ఆలూరు నియోజకవర్గ టీడీపీకి తీరనిలోటని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామనాథ్‌యాదవ్, జడ్పీటీసీలు రాం భీంనాయుడు, మీనాక్షినాయు డు అన్నారు. బుధవారం టీడీ పీ కార్యాలయంలో తాలుకా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధికి పాటుపడుతూ ఎప్పటికప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటున్న కుమార్‌గౌడ్ మరణం జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు.

ప్రమాదంపై విచారణ జరపాలని తీర్మానం..

రోడ్డు ప్రమాదంలో కుమార్‌గౌడ్ మృతి చెందడంపై పలు అనుమానాలు ఉన్నాయని, వెంటనే ప్రభుత్వం ప్రమాదంపై విచారణ జరపాలని టీడీపీ సీనియర్ నాయకుడు చిన్నహ్యాట శేషగిరి, జడ్పీటీసీ రాంభీంనాయు డు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామనాథ్‌యాదవ్ సమన్వయ కమిటీ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ నెల 28న ఆలూరులో కుమార్‌గౌడ్‌కు సంతాప సభ నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. నియోజకవర్గం నుంచి కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున తరలిరావాల ని పిలుపునిచ్చారు. సమావేశంలో దేవనకొం డ ఎంపీపీ రామచంద్ర నాయుడు, జిల్లా నాయకుడు కృష్ణంనాయుడు, మండల కన్వీన ర్లు సుధాకర్, తిప్పయ్య, భీమలింగ, టీడీపీ నాయకులు రఘుప్రసాద్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



కుమార్‌గౌడ్‌కు నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు

లారీ ఢీ కొట్టడంతో కూలీ మృతి



నవీన్ మృతదేహం

ఓర్వకల్లు: మండల పరిధిలోని కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై బుధవారం రాత్రి లారీ ఢీ కొట్టడంతో కూలీ మృతి చెందాడు. తెలంగాణా రాష్ట్రం రవీం ద్ర భూపాల్ నగర్ జిల్లాకు చెందిన నవీన్ (20) రోడ్డు దాటుతుండగా నంద్యాల నుంచి కర్నూలుకు వెళ్తున్న లారీ వేగంగా ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. నవీన్ శకునాలలో జరుగుతున్న సోలార్ ప్లాంట్‌లో కూలి. జీవనోపాధి నిమిత్తం ఓర్వకల్లు మండలానికి వచ్చాడు. ఏఎస్సై రామిరెడ్డి లారీని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

గుర్తు తెలియని మహిళ మృతి

డోన్(రూరల్): డోన్ పట్టణం పాతబస్టాండు సర్కిల్ ప్రాంత సమీపంలో ఓ గుర్తు తెలియని మహిళ మృతిచెందింది. గత కొద్దిరోజుల నుంచి తిండి,తిప్పలు లేకుండా ఉంటూ తీవ్ర అనారోగ్యానికి గురై మృతిచెందినట్లు స్థానికులు చెబుతున్నారు. మృతురాలి వయసు 50సంవత్సరాలు ఉండి, తెలుపు రంగు చీర ధరించి ఉంది.

ఒక పాయింటు పెరిగిన

శ్రీశైలం డ్యాం నీటిమట్టం

శ్రీశైలంప్రాజెక్టు: నదీ పరివాహక ప్రాంతాలలో కురిసిన వర్షాలకు శ్రీశైలం డ్యాం నీటిమట్టం ఒకరోజు వ్యవధిలో ఒక పాయింటు పెరిగింది. బుధవారం సా యం త్రం 6గంటల సమయానికి డ్యాం నీటిమట్టం782.30అడుగులుగా జలాశయ నీటినిల్వాలు 21.2582టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా 31డిగ్రీలు, కనిష్టంగా 22డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 42క్యూసెక్కుల నీరు ఆవిరైంది.



శ్రీశైలం డ్యాం

విష గుళికలు మింగి యువకుడి ఆత్మహత్య

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండలం వెలగటూరు గ్రామానికి చెందిన రమేష్ (22) బుధవారం సాయంత్రం విష గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. వెలగటూరుకు చెందిన నెరబోయిన పెద్ద శ్రీనివాసులు, రామలక్ష్మమ్మకు ఇద్దరు కుమారులు. పెద్దబ్బాయి మిలిటరీలో పనిచేస్తున్నాడు. రెండో అబ్బాయి రమేష్ ఇంటర్ వరకు చదివాడు. మిలీటరి సెలక్షన్స్‌కు మూడుసార్లు ప్రయత్నం చేసినా ఉద్యోగం రాలేదు. దీంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో విష గుళికలు మింగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. తల్లిదండ్రులు, బంధువులు వెంటనే కోవెలకుంట్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ శ్రీధర్ తెలిపారు.

ప్రిసైడింగ్ అధికారికి అస్వస్థత

గడివేముల: నంద్యాల ఉప ఎన్నికలో నంద్యాల మండల పోలూరు గ్రామంలోని రెండో పోలింగ్ కేంద్ర ప్రిసైడింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఉదయం ఛాతీ నొప్పితో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎన్నికలకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా మరొక అధికారికి బాధ్యతలు అప్పజెప్పారు. పోలూరు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

• మొరాయించిన ఈవీఎంలు • ఆలస్యంగా ప్రారంభమైన పోలింగ్




కొత్తపల్లెలో బారులు తీరిన ఓటర్లు, ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధురాలు

నంద్యాల రూరల్: నంద్యాల మండలంలో 54 కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాల ముందు జనం బారులు తీరారు. నంద్యాల మండలం నందమూరినగర్‌లోని 19/139వ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం బ్యాటరీ పనిచేయకపోవడంతో 7 గంటలకు ప్రారంభం కావాల్సిన పోలింగ్ ప్రక్రియ 8.40 గంటలకు ప్రారంభమైంది. అలాగే మిట్నాల లోని మరొక పోలింగ్ కేంద్రంలోని ఈవీఎం మొరాయించడంతో 30 నిమిషాల ఆలస్యంగా పోలింగ్ ప్రారంభించారు. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు క్యూలో నిల్చుండాల్సి వచ్చింది.

ఉదయాన్నే బారులు తీరిన ఓటర్లు:

మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం 6.30 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఇటీవల వర్షాలు కురవడంతో గ్రామాల్లోని ప్రజలు పొలం పనుల్లో బీజీగా ఉన్నారు. పొలం పనుల నిమిత్తం వెళ్లేందుకు ఉదయం 6.30 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్దకు భారీ స్థాయిలో ఓటర్లు చేరడం విశేషం. ఓటు వేసి పొలం పనులకు వెళ్ళడం గమనార్హం. మండలంలోని పోలూరు, ఊడుమాల్పురం, మిట్నాల, మునగాల, తదితర గ్రామాల్లో ఉదయం 11 గంటలకే 40 శాతం పైగా పోలింగ్ నమోదైంది. 11 నుంచి 12 గంటలలోపే పులిమద్ది, వెంకటేశ్వరపురం, పుసులూరు, బ్రాహ్మణపల్లె గ్రామాల్లో దాదాపుగా 65 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మధ్యాహ్నం నుంచి పోలింగ్ కొంత మందకోడిగా సాగడంతో కొన్ని గ్రామాల్లో పోలింగ్ అధికారులు ఖాళీగా కూర్చోవలసి వచ్చింది. ఎండను కూడా లెక్క చేయకుండా ఓటర్లు క్యూలో నిల్చొని ఓట్లు వేశారు. కానాలలో ఉదయం కొంత మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ 11 గంటల నుంచి వేగం పుంజుకుంది. సాయంత్రం పోలింగ్ ముగిసేంత వరకు సాగింది. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పూర్తిస్థాయిలో బందోబస్తు నిర్వహించారు. గ్రామాల్లో 144 సెక్షన్ అమలు చేయడంతో ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగలేదు.

బండిఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో భాగంగా నియోజకవర్గంలోని ఫ్యాక్షన్ గ్రామంలో కొత్తపల్లెలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బుధవారం ఉదయం 7 గంటలకు మూడు కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఓటర్లు ఉదయం 6.30 గంటల నుంచే క్యూలైన్లలో బారులు తీరారు. ఉదయం 8 గంటలకు టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. గ్రామంలో మూడు కేంద్రాల్లో 2,520 ఓట్లకు గాను 2,225 ఓట్లు పోలయ్యాయి. ఇద్దరు డీఎస్పీలు భారీ సిబ్బందితో కట్టుదిట్టంగా బందోబస్తు చేపట్టారు. గ్రామంలోని రెండు వర్గాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా గ్రామంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. అలాగే మండలంలోని పెద్ద కొట్టాల, బిల్లలాపురం గ్రామాల్లో ఓటర్లు బారులుతీరి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

నంద్యాల(కల్చరల్): నంద్యాలలోని టెక్కె ప్రాంతంలో గల పాలిటెక్నిక్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7.10 నుంచి ఓటర్లు బారులు తీరి ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు, వృద్ధులకు నేరుగా క్యూలైన్‌లో నిలవకుండా పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లి ఓటు వేసుకొనే అవకాశాన్ని అధికారులు కల్పించారు.

వెల్లివిరిసిన ఓటు చైతన్యం

● పోలింగ్ కేంద్రాలకు

బారులు తీరిన మహిళా ఓటర్లు

నంద్యాల టౌన్: పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు ఓటు వేయడానికి ఉదయం 7 గంటల నుంచి బారులు తీరారు. పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలలో అరగంట సేపు ఈవీఎంలు మొరాయించడంతో అరగంట ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో ఓటర్లు బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓటర్ల రద్దీ కొనసాగింది.

మూసివేసిన వ్యాపార దుకాణాలు

నంద్యాలలో ఉప ఎన్నిక జరుగుతుండటంతో పట్టణంలోని వ్యాపార, వాణిజ్య, భోజన హోటళ్లు మూసివేశారు. ఇతర ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చిన ప్రజలకు భోజనం దొరకకపోవడంతో టిఫిన్ సెంటర్ల వద్ద బారులు తీరారు. ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి ప్రత్యేకంగా ఆటోలు ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు పట్టణంలోకి రాకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.



ఓటు వేసేందుకు వృద్ధురాలిని మోటార్ సైకిల్‌పై తీసుకెళ్తున్న దృశ్యం




దీబగుంట్ల, నంద్యాలలో ఓటు వేసేందుకు బారులు దీరిన ప్రజలు



నందమూరినగర్‌లో ఓటు వేసేందుకు బారులుతీరిన ప్రజలు



మొరాయించిన ఈవీఎం




ఓటు వేసేందుకు వస్తున్న వికలాంగుడు, పోలింగ్ కేంద్రం వద్ద కూర్చొన్న బాలింతలు



భార్య ఆసరాతో ఓటు వేసేందుకు వస్తున్న వికలాంగుడు



పోలింగ్ కేంద్రం వద్ద ఎండలో నిల్చున్న ఓటర్లు

నేడు ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నంద్యాల(కల్చరల్): పర్యావరణ పరిరక్షణ కోసం ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నంద్యాలలో ఆత్మకూరు బస్టాండ్‌లో ని గణపతి ఆలయం వద్ద గురువారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోతాయి. రసాయనాలతో కూడిన విగ్రహాలు వాడటం వలన అవి నీటిలో కరగక రేడియేషన్ రూపంలో నీరు, నేల కాలుష్యం అయి విష పదార్థాలు విడుదలై అనారోగ్య పరిస్థితులను ఎదుర్కొనే అవకాశం ఉంది.


నీటి బొట్టు.. పంటకు పట్టు

- బిందు సేద్యంతో అధిక దిగుబడులు
- నాటు సారా వండే చోట సిరుల పంటలు
- అభివృద్ధి పథంలో తండా వాసులు



ఏపుగా పెరిగిన చిక్కుడు మొక్కలు

గడివేముల: ఎర్రమల్ల కొండల్లో భూగర్భ జలాలు తక్కువ. దీంతో అక్కడి ప్రజలకు నీరు కరువు. పంటలకు సంవృద్ధిగా నీరు దొరకవు. దీంతో ప్రతి ఏటా నష్టాల పాలయ్యే వారు. విధిలేక నాటుసారా తయారీ వైపు మొగ్గారు. ఒక క్రమంలో ఆధునిక వ్యవసాయంపై అవగాహన ఏర్పడింది. నీరు తక్కువగా ఉన్నా బొట్టు, బొట్టును ఒడిసిపట్టుకొని పంటలు సా గు చేయడం అలవాటైంది. ఇప్పుడు సారారా వండే ప్రాంతాల్లో సిరులు పండిస్తు_న్నారు. గడివేముల మండలంలోని ఎల్‌కే తండా, వైకే తండా గ్రామాలు ఎర్రమల కొండల్లో ఉన్నాయి. దీంతో ఈ ప్రాంత పొలాల్లో రాతి పొరలు ఎక్కువగా ఉంటాయి. ఎంతో భగీరథ ప్రయత్నాలు చేస్తేనే భూమి లోపలి నీరు పైకి వస్తుంది. ఈ నీటి లభ్య త కూడా త క్కువ పరిమాణంలో ఉంటుంది. రైతులు కాలువల ద్వారా నీరు పారించి పంటలు పండించడం వల్ల మొక్కలకు నీరు సంవృద్ధిగా సరిపోక చనిపోయేవి. దీంతో రైతులు తీవ్రంగా నష్ట పోయేవారు. వర్షాభావం వల్ల భూగర్భ జలాలు ఎండిపోయి వీరి పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగంలో వచ్చిన ఆధునిక పద్ధతులు వీరి భవిష్యత్‌ను మార్చేశాయి. డ్రిప్ పరికరాలపై ప్రభుత్వం వీరికి అవగాహన కల్పించడంతో నీటి బొట్టును ఒడిసి పట్టుకొని సిరుల పంటలు పండిస్తున్నారు.



పొలంలో ఏర్పాటు చేసిన డ్రిప్ మిషన్

బిందు సేద్యంతో అధిక దిగుబడులు:

ఎల్‌కే తండాలో 340 మంది రైతులు 1100 ఎకరాలు విస్తీర్ణంలో పొలం ఉంది. ఈ ప్రాంతంలోని బోరులలో రెండించుల నీరు కూడా ఉండేది కాదు. దీంతో సుమారు 500 ఎకరాలలో మాత్రమే కంది, పత్తి, జొన్న పంటలు వేసేవారు. ఈ పంటలకు కాలువల ద్వారా నీరు పెట్టడం వల్ల నీరు సక్రమంగా సరఫరా కాక పంటలు ఎండిపోయేవి. దీంతో రైతులు ఎకరానికి 20 వేల నుంచి రూ.35 వేల వరకు నష్టపోయేవారు. ఈ పరిస్థితుల్లో రైతులకు ప్రభుత్వం బిందు సేద్యంపై అవగాహన కల్పించింది. ఎల్‌కే తండా గ్రామంలోని సుమారు 90 మంది రైతులు బిందు సేద్యం ద్వారా పంటలు పండిస్తున్నారు. ఈ సేద్యంలో డ్రిప్ పరికరాల వల్ల నీటి బిందువులను మొక్కలకు నేరుగా పంపుతారు. దీని వల్ల నీరు ఆదా అవుతుంది. రెండు ఎకరాలకు సరిపోయే నీటితో నాలుగు ఎకరాలకు పంట పండించవచ్చు. దీని వల్ల ఎల్‌కే తండా గ్రామంలో 300 ఎకరాలలో అదనంగా చిక్కుడు, మిర్చి, వె ుు క్క జొ న్న, టమోటా పంటలను సాగు చేస్తున్నారు. పంటలకు వేయాల్సిన ద్రవరూప, పొడి మందులను ఈ డ్రిప్ పైపుల ద్వారా మొక్కలకు నేరుగా వేయవచ్చు. దీంతో ఎరువుల వృథా కావు. పెట్టుబడి తగ్గుతుంది. ఎరువులు, నీరు నేరుగా మొక్కలకు చేరడంతో మొక్కలు ఏపుగా పెరిగి అధిక దిగుబడులను ఇస్తున్నాయి. వీటిని రైతులు నంద్యాల, కర్నూలు, సత్రం దగ్గర వ్యాపారులకు అమ్ముకొని ఎకరాకు రూ.40 వేల నుంచి రూ.50 వేల ఆదాయాన్ని పొందుతున్నారు.



నీరు ఆదా అవుతుంది



గతంలో 4 ఎకరాలు పొలం సాగు చేశాను. పంటకు కాలువల ద్వారా నీరు పారించడం వల్ల పంట కీలక దశల్లో ఉన్నప్పుడు నీరు చాలక ఇబ్బంది పడ్డాను. ప్రస్తుతం డ్రిప్ మిషన్‌ను వాడుతున్నాను. దీంతో రెండు ఎకరాలకు అవసరమయ్యే నీటిని నాలుగు ఎకరాలకు సరిపోతుంది. దీని వల్ల నీరు ఆదా అవుతుంది.

-నామ నాయక్, రైతు

అధిక దిగుబడి వస్తుంది



డ్రిప్ మిషన్ వల్ల నేరుగా మొక్కకు నీరు అందించవచ్చు. దీని వల్ల మొక్కకు సరిపడా నీరు అందుతుంది. ద్రవరూప మందులను, పొడి మందులను నేరుగా మొక్కలకు అందించవచ్చు. దీంతో మొక్కలు ఆరోగ్యంగా పెరిగి అధిక దిగుబడులు వస్తున్నాయి.

-సుంకన్న నాయక్



నంద్యాలలో ఓటు వేసేందుకు బారులుతీరిన ప్రజలు



ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధుడు



ఓటు వేసేందుకు క్యూ కట్టిన ప్రజలు



వీధుల్లో పోలీసుల పహారా



ఓటు వేసేందుకు వస్తున్న మహిళలు



గోస్పాడులో రికార్డు స్థాయి పోలింగ్



గోస్పాడులో బారులు తీరిన ఓటర్లు

గోస్పాడు: మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగాయి. అందరి దృష్టినీ ఆకర్షించిన ఈ మండలంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 28,600 ఓటర్లు ఉన్నారు. గ్రామాల వారీగా పోలైన ఓట్లు ఇలా ఉన్నాయి. కానాలపల్లెలో 1449కి గాను 1349 పోలయ్యాయి. నెహ్రూనగర్‌లో 864 ఓట్లకు 808, యాళ్ళూరులో 6600 ఓట్లకు 5940, పసురుపాడులో 1641 ఓట్లకు 1501, దీబగుంట్లలో 3220 ఓట్లకు 2725, ఎం.చింతకుంట్లలో 1083 ఓట్లకు 972, జూలేపల్లెలో 1890 ఓట్లకు 1702, తేళ్ళపూరిలో 587 ఓట్లకు గాను 543, రాయపాడులో 481 ఓట్లకు 443, కూలూరులో 417 ఓట్లకు 381, సాంబవరంలో 1920 ఓట్లకు 1740, గోస్పాడులో 2934 ఓట్లకు 2670, ఎం.కృష్ణాపురంలో 1300 ఓట్లకు 1242, ఒంటివెలగలలో 737 ఓట్లకు 684, జిల్లెల్లలో 3450 ఓట్లకు 3086, ఎస్.నాగులవరంలో 772 ఓట్లకు 658 ఓట్లు పోలయ్యాయని ఎన్నికల అధికారులు తెలిపారు. గోస్పాడు మండలంలో రికార్డు స్థాయిలో ఉప ఎన్నికలో 90.20 శాతం పోలింగ్ నమోదైంది. గ్రామాల్లో 144 సెక్షన్ అమలు చేయడంతో ఎక్కడా ఏలాంటి సంఘటనలు జరగలేదు.

పాములపాడు/నంద్యాల(ఎడ్యుకేషన్)/పాణ్యం: నంద్యాల ఉపఎన్నిక పోలింగ్ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని బొమ్మల సత్రం, ఎస్పీజీ, గాంధీ నగర్, మూలసాగరం, నూనెపల్లె ప్రాంతా ల్లో చిన్న చిన్న సంఘటనలు మినహా పోలింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదు. ఎస్పీజీ ఉన్నత పాఠశాలలోని 96వ మహిళల బూత్‌లో గంటన్నర సేపు ఈవీఎం మొరాయించింది. అనంతరం పోలింగ్ జరిగింది. నూనెపల్లె మున్సిపల్ పాఠశాల, పొట్టిశ్రీరాముల హైస్కూల్‌లో మహిళలు పోలింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వికలాంగులు, బాలింతలు, గర్భిణులు సహాయకులతో వచ్చి ఓటు వేశారు.

ఉదయాన్నే ఓటు వేసిన ఎంపీ: ఎంపీ ఎస్పీవై రెడ్డి తన ఓటును ఉదయం 7 గంటలకే గాంధీనగర్‌లో వినియోగించుకున్నారు. ఆర్‌జీఎం విద్యాసంస్థల అధినేత మిద్దె శాంతిరాముడు తన ఓటును ఎస్పీజీ కళాశాలలో వినియోగించుకున్నారు.

ఓటింగ్‌ని పరిశీలించిన మంత్రి అఖిలప్రియ

పట్టణంలోని ఓటింగ్ సరళిని మంత్రి అఖిలప్రియ పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల బయట తన అనుచరులను ఓటింగ్ పరిస్థితిపై ఆరా తీశారు. ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని తమ అనుచరులకు సూచించారు. మంత్రి సోదరి భూమా మౌనిక పలు బూత్‌ల వద్ద ఓటింగ్ సరళిని పరిశీలించారు.

పోలీసుల ముమ్మర తనిఖీలు: కొన్ని ప్రాంతాల్లో ఓటర్లను తనిఖీచేసిన తరువాత పోలింగ్ బూత్‌లలోకి పోలీసులు అనుమతించారు. మధ్యాహ్నం వరకు వేగంగా జరిగిన పోలింగ్ అనంతరం మందకొడిగా జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద సమాచార కేంద్రాలు లేక పోవటంతో ఓటర్లు బూత్ నెంబర్లు తెలియక ఇబ్బంది పడ్డారు. కొందరు ఓటర్లు పలు బూత్‌ల వెంట తిరుగుతూ కనిపించారు.

అంతటా ప్రశాంతం



ఎస్పీజీ కాలేజీలో చంటి బిడ్డలతో..



ఎంపీ ఎస్పీవై రెడ్డి

చంటి బిడ్డలతో ..

గోస్పాడు మండలం దీబగుంట్లలో చంటి బిడ్డలను ఎత్తుకొని ఓటువేసేందుకు వచ్చిన మహిళలు ఇబ్బంది పడాడ్డరు. నీడ లేకపోవడంతో ఎండలో క్యూలైన్‌లో నిలబడాల్సి వచ్చింది. క్యూలైన్ అధికంగా ఉండటంతో బాలింతలు ఇబ్బందులు పడ్డారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు తాగునీటి వసతి కూడా కల్పించలేదు. నంద్యాలలోని నూనెపల్లెకు సమీపంలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు ఓ వృద్ధురాలు అతి కష్టం మీద చేరుకున్నారు. అయినా.. ఓటు వేసేందుకు ఎక్కువ సేపు వేచి చూడాల్సి వచ్చింది. ఇలా పలువురు వృద్ధులు, వికలాంగులకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొందరు వికలాంగులకు సిబ్బంది సహకరించారు.

స్ట్రాంగ్ రూంలో భద్రం

- ఈవీఎంలను తరలించిన అధికారులు
- అర్ధరాత్రి వరకూ అక్కడే ● స్ట్రాంగ్ రూంకు పటిష్ఠ బందోబస్తు

కర్నూలు - ఆంధ్రజ్యోతి: ఓటర్ల తీర్పు నిక్షిప్తమైన ఈవీఎంలు నంద్యాలలోని పాల్‌టెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. మొత్తం 255 పోలింగ్ కేంద్రాలు కాగా, 149 పోలింగ్ కేంద్రాలు పట్టణంలో, 106 నంద్యాల రూరల్, గోస్పాడు మండలాల్లో ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో కనిష్ఠంగా 734, గరిష్ఠంగా 1,478 మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఈవీఎంతో పాటు తొలిసారిగా ఓటరు తాను వేసిన ఓటు తాను మాత్రమే చూసుకునే వీలు కల్పించే వీవీపీఏటీ మిషన్‌లను సైతం సమకూర్చారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఈవీఎం మిషన్‌లు ప్రత్యేకంగా సీల్ చేశారు. 20 జోన్‌ల పరిధిలో ఉన్న పోలింగ్ ఆఫీసర్లు వీటిని ప్రత్యేక వాహనాల్లో పాల్‌టెక్నిక్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. అక్కడ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారాయణ, ఆర్‌వో ప్రసన్న వెంకటేష్, ఎన్నికల పరిశీలకులు హిమాన్షు జ్యోతి చౌదరి తదితరులు పరిశీలించి భద్రపరిచారు. అక్కడ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియ అర్ధరాత్రి 12.30 గంటల వరకు సాగింది.

ఎన్నికలను పరిశీలించిన అధికారులు: ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ సత్యనారాయణ, ఆర్‌వో ప్రసన్న వెంకటేష్, ఎన్నికల పరిశీలకులు హిమామ్షు జ్యోతి చౌదరి పక్కా ప్రణాళితో ముందుకు సాగారు. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి పోలింగ్ వరకు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించటమే కాకుండా ఎక్కడ ఏ చిన్న సమస్యా రాకుండా చూసుకున్నారు. గోస్పాడు మండలం దీబగుంట్ల, నంద్యాల మండలం నందమూరి నగర్ వంటి రెండు, మూడు చోట్ల మాత్రమే ఈవీఎం యంత్రాలు మోరాయించాయి. అరగంటలో ఆ సమస్యను పరిష్కరించారు. ఎన్నికల సిబ్బందికి సైతం ఏ సమస్య రాకుండా చూశారు. ప్రజల్లో ముందు నుంచి చైతన్యం కల్పించటంతో రికార్డుస్థాయిలో 79.20 శాతం పోలింగ్ నమోదైంది. దీంతో భారత ఎన్నికల సంఘం కలెక్టర్, జేసీలను ప్రత్యేకంగా ప్రశంసించింది.

భారీ బందోబస్తు: 255 పోలింగ్ కేంద్రాల్లో 141 పోలింగ్ కేంద్రాలు అత్యంత సమస్యాత్మకం, 74 సమస్యాత్మక కేంద్రాలుగా పోలీసు వర్గాలు గుర్తించారు. ఆయా కేంద్రాల్లో పోలింగ్ రోజున అల్లర్లు జరిగే అవకాశం ఉందని గుర్తించి ముందుగానే 1,971 మందిని బైండోవర్ చేశారు. నంద్యాల 2వ పట్టణ పోలీసు స్టేషన్‌లో పోలీసు కమాండింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆయా పోలింగ్ కేంద్రాలకు అనుసంధానం చేశారు. ప్రతి కేంద్రం వద్ద బాడీ ఓర్న్ కెమెరాతో పాటు సమస్య తీవ్రత ఉన్న కేంద్రాల వద్ద డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక నిఘా మధ్యలో నంద్యాల ఉప ఎన్నికను ప్రశాంతంగా నిర్వహించటంలో కర్నూలు ఎస్పీ గోపినాథ్ జెట్టి సఫలీకృతులయ్యారు. ఈయనతో పాటు బందోబస్తు నిర్వహణలో చిత్తూరు, విశాఖ, రూరల్, ప్రకాశం ఎస్పీలు రాజశేఖర్ బాబు, రాహుల్‌దేవ్‌శర్మ, సత్య యేసుబాబు బందోబస్తు పర్యవేక్షించారు. కేంద్ర బలగాలతో పాటు రాష్ట్ర పోలీసులు దాదాపు 6 వేల మందికి పైగా బందోబస్తులో పాల్గొన్నారు. వెబ్ కెమెరాలతో పాటు బాడీ ఓర్న్ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిఘాను కట్టుదిట్టం చేశారు. దీంతో రెండు స్వల్ప సంఘటనలు మినహా ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగియటంతో పోలీసు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గతంలో నంద్యాల ఎన్నికలు అంటేనే అధికారులు టెన్షన్.. టెన్షన్. ఎక్కడ ఏ సంఘటన జరుగుతుందో.. ఏ నాయకుడు ఏ గొడవకు దిగుతాడోనన్న ఆందోళనతోనే విధులు నిర్వర్తించేవారు.

ఓటింగ్‌పై అభ్యర్థుల నిఘా

- పోలింగ్ కేంద్రాలను కలయదిరిగిన అభ్యర్థులు, నాయకులు

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఒక్కరు మాత్రమే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన శిల్పా మోహన్ రెడ్డి రామకృష్ణ విద్యాలయంలో బూత్ నంబర్ 81లో ఓటు వేశారు. శిల్పాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి నంద్యాలలో ఓటు హక్కు లేదు. కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు సైతం నంద్యాలలో ఓటు హక్కు లేదు. రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థి భవనాశి పుల్లయ్య తన స్వగ్రామం పుసులూరులో ఓటు వేశారు. మాజీ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఫాతిమా హైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఏపీఆర్ఐసీ మాజీ ఛైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి ఎన్‌జీవో కాలనీలోని పురపాలక ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌తో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు.

పరిశీలనలో అభ్యర్థుల కుటుంబ సభ్యులు..

ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రధాన పార్టీల అభ్యర్థుల తరుపున వారి కుటుంబ సభ్యులు విస్తృతంగా పోలింగ్ సరళిని పరిశీలించారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఉదయం పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి నియోజకవర్గంలోని పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించి సరళిని అడిగి తెలుసుకున్నారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్‌ఖాదర్ పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. టీడీపీ అభ్యర్థి తరుపున జనరల్ ఏజెంట్లుగా వారి కుటుంబ సభ్యులు భూమా మౌనికా రెడ్డి, జగత్‌విఖ్యాతరెడ్డి పరిశీలించారు. శిల్పా తరుపున ఆయన కుమారుడు రవిచంద్ర కిషోర్ రెడ్డి, మరికొందరు ముఖ్యనేతలు ఎన్నికల సరళిని పరిశీలించారు. వీరి వాహనాల వెంట షాడో పోలీస్ పార్టీలు అనుసరించాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించారు.

ఓట్లు.. నాట్లు..



పొద్దున్నే ఓటేసి ఒచ్చినామన్నో..

పాములపాడు/ నంద్యాల రూరల్: రైతులు, కూలీలు ఉదయమే ఓటు హక్కును వినియోగించుకొని పొలాలకు వెళ్ళారు. ఉదయం 6.30 గంటల నుంచి పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరారు. గోస్పాడు మండలంలోని యాళ్లూరు, నంద్యాల మండలం రైతు నగర్‌కు చెందిన కొందరు మహిళా కూలీలు ఓటువేసి తరువాత వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. యాళ్లూరులో ఆరుగురు మహిళా కూలీలు రామసుబ్బుడు అనే రైతు పొలంలో మినుము పంట కోతకు వెళ్లారు. గోస్పాడులో రైతు రామ్‌నాథ్ తన ఓటు హక్కును వినియోగించుకునిని వెంటనే పొలానికి ఎద్దుల బండిపై వెళ్లారు. రైతునగర్‌లో మహిళా కూలీలు ఓటు వేసి వ్యవసాయ పనుల్లో పాల్గొన్నారు. వ్యవసాయ పనులే తమకు జీవనాధారమని మహిళా కూలీలు పేర్కొన్నారు.



పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

భారీగా పోలింగ్

- 20 నిమిషాల ఆలస్యంగా పోలింగ్ ప్రారంభం
- 70 శాతం కేంద్రాల్లో ఇదే పరిస్థితి
- 6.30 గంటలకే క్యూ లైన్లలో ఓటర్లు
- మొదటి గంటన్నరకే 20 శాతం పోలింగ్

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్‌కు ఓటర్లు పోటెత్తారు. బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా 6.30 గంటలకే కేంద్రాల వద్దకు ఓటర్లు భారీగా తరలి వచ్చారు. నంద్యాల పట్టణంతోపాటు రూరల్, గోస్పాడు మండలం పరిధిలోని గ్రామాల్లో సైతం ఓటర్లు ముందుగానే వచ్చారు. అయితే పోలింగ్ ఏజెంట్ల రాక ఆలస్యం కావడంతో ఉదయం 7 గంటలకు ప్రారంభం కాలేదు. 7 గంటలకు ముందే వివిధ పార్టీలకు చెందిన ఏజెంట్లు వచ్చి గుర్తింపు పత్రాలను ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల నిర్వహణ సిబ్బందికి చూపించి అక్కడ కూర్చోవాల్సి ఉంది. అయితే వారు రావడం ఆలస్యం కావడంతో సిబ్బంది ఎదురు చూడాల్సి వచ్చింది. పోలింగ్ ఏజెంట్లు వచ్చాక వారి సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి ఈవీఎం మిషన్లు సక్రమంగా పని చేస్తున్నాయని నిర్ధారణకు రావడానికి సమయం పట్టింది. దీంతో దాదాపు 70 శాతం కేంద్రాల్లో 15 నుంచి 30 నిమిషాలు ఆలస్యంగా పోలింగ్ మొదలైంది. మిగతా కేంద్రాల్లో సకాలంలో పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఎస్‌పీజీ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రం, మిట్నాల, ఎం.కృష్ణాపురం, నందమూరినగర్, బ్రాహ్మణపల్లె, దీబగుంట్ల కేంద్రాల్లో ఈవీఎంలలో నెలకొన్న సాంకేతిక సమస్యల కారణంగా పోలింగ్ ప్రక్రియ ఆలస్యమైంది. దీంతో ఈవీఎంలను సరి చేసే సాంకేతిక సిబ్బందిని అప్రమత్తం చేసి సమస్యలను వెంటనే పరిష్కరించడంతో కొంచెం ఆలస్యంతో పోలింగ్ ప్రారంభమైంది.

పోటెత్తిన ఓటర్లు:

నియోజకవర్గంలోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల వద్దకు పోటెత్తారు. అయితే పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహించేందుకు వచ్చిన సీఆర్‌పీఎఫ్ బలగాలు పోలింగ్ కేంద్రాల ఆవరణలోకి సైతం ఓటర్లను మొదట అనుమతించలేదు. దీంతో దాదాపు 30 నుంచి 40 నిమిషాల పాటు పోలింగ్ కేంద్రాల బయటే ఓటర్లు ఉండిపోవాల్సి వచ్చింది.

79.20 పోలింగ్ శాతం నమోదు:

నంద్యాల అర్బన్‌లో వార్డులు 42, పోలింగ్ కేంద్రాలు 159, నంద్యాల రూరల్‌లో 20 గ్రామ పంచాయతీలు, పోలింగ్ కేంద్రాలు 57, గోస్పాడు మండలంలో 17 గ్రామ పంచాయతీలు, పోలింగ్ కేంద్రాలు 39, మొత్తం 255 పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి 79.20 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేశ్ అధికారికంగా ప్రకటించారు. అర్బన్‌లోని మొత్తం 1,42,628 ఓట్లకు గాను 1,05,629 ఓట్లు పోల్ అయి 74.06 శాతం నమోదైనట్లు తెలిపారు. నంద్యాల రూరల్‌లో మొత్తం 47,386 ఓట్లకు గాను 41,514 ఓట్లు పోలై 87.61 శాతం నమోదైనట్లు తెలిపారు. గోస్పాడు మండలంలో మొత్తం 28,844 ఓట్లకు గాను 26,192 ఓట్లు పోలై 90.81 శాతం నమోదైనట్లు, సరాసరి నియోజకవర్గం మొత్తంపైన 79.20 పోలింగ్ నమోదైనట్లు ఆర్వో ప్రకటించారు.

మొట్టమొదటి సారిగా వీవీప్యాట్‌తో..:

ఈవీఎం మిషన్లకు మొట్టమొదటిసారిగా వీవీప్యాట్ అనుసంధానంతో ఓటు వేసిన తరువాత ఓటు వేసిన వ్యక్తి మాత్రమే 7 సెకన్ల పాటు తన ఓటును మాత్రమే చూసుకునే అవకాశం పోలింగ్ కేంద్రాల్లో కల్పించారు. పలువురు ఓటర్లకు వీవీప్యాట్ అంశంపై అవగాహన లేనప్పటికీ ఈవీఎం మిషన్ పక్కనే వీవీప్యాట్‌ను ఉంచడం, ఓటర్ తనకు నచ్చిన అభ్యర్థి పేరు పక్కన ఉన్న బటన్‌ను నొక్కగానే సెకన్ల వ్యవధిలో వీవీప్యాట్ మిషన్‌లో తెల్ల కాగితంపై ఎవరికి ఓటు వేశారన్న విషయం పేరు, పార్టీ గుర్తు 7 సెకన్ల పాటు కనిపించాయి. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల వారీగా 20 సెక్టార్లుగా విభజించి ఒక్కొక్క సెక్టార్‌కు ప్రత్యేక ఉన్నతాధికారుల బృందాలు పోలింగ్ సరళిని పరిశీలించాయి.

సమస్యాత్మక గ్రామాలపై అడుగడుగునా ప్రత్యేక నిఘా:

నంద్యాల నియోజకవర్గంలో ఉప ఎన్నికల సందర్భంగా అత్యంత సమస్యాత్మక, సమస్యాత్మక గ్రామాలతో పాటు పట్టణంలోని అత్యంత సమస్యాత్మక వార్డులు, సమస్యాత్మక వార్డుల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు, ఏపీఎస్‌పీ పోలీస్ బలగాలు విధులు నిర్వహించాయి. .

పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది



నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించారు. దీంతో ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 79.20 శాతం పోలింగ్ నమోదైంది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపట్టాం. పోలింగ్ శాతం పెరిగినందుకు కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా ఎన్నికల అధికారిని అభినందించింది.

- ప్రసన్న వెంకటేశ్,
ఎన్నికల రిటర్నింగ్ అధికారి

పోలింగ్‌ను పర్యవేక్షించిన రాయలసీమ ఐజీ

నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్‌ను రాయలసీమ ఐజీ ఇక్బాల్ అహమ్మద్ నేతృత్వంలో రాయలసీమ డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్, ఎస్పీ గోపినాథ్‌జెట్టీ ఆధ్వర్యంలో నంద్యాల అర్బన్, నంద్యాల రూరల్, గోస్పాడు మండలాలకు ముగ్గురు ఐపీఎస్ అధికారులు భద్రతా చర్యలను పరిశీలించారు. నంద్యాల అర్బన్‌కు చిత్తూరు జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు, నంద్యాల రూరల్‌కు ప్రకాశం జిల్లా ఎస్పీ సత్య యేసు బాబు, గోస్పాడు మండలానికి విశాఖ ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ పర్యవేక్షించారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన ఓటింగ్‌ను ప్రత్యేక నిఘా వ్యవస్థ ద్వారా కేంద్రాలవారిగా వీడియో చిత్రీకరణ, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు బాడీఓన్ కెమెరాలు, సీసీ కెమెరాలతోపాటు సమస్యాత్మక కేంద్రాల వద్ద డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా చర్యలతో ఎప్పటికప్పుడు మానిటరింగ్ వ్యవస్థ ద్వారా పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న భద్రతా సిబ్బందికి సలహాలు, సూచనలు ఇస్తూ పోలింగ్ సరళిని పర్యవేక్షించారు.

వాగ్వాదాలు.. లాఠీ దెబ్బలు

- 59, 60 కేంద్రాల వద్ద ఉద్రిక్తత
- చెదర గొట్టిన పోలీసులు
- పోలింగ్ ముగిసే సమయంలో వివాదాలు

నంద్యాల టౌన్/ (ఎడ్యుకేషన్) / పాణ్యం/ పాములపాడు: నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ ముగింపు సమయంలో పట్టణం లో ఉద్రిక్తత తలెత్తింది. సాయంత్రం 5 గంటల నుంచి వైసీపీ కౌన్సిలర్ కలాం దొంగ ఓట్లు వేయిస్తున్నాడంటూ టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. విషయం చిలికి చిలికి గాలివానలా మారడంతో, ఇరు పార్టీలకు చెందిన ప్రధాన నాయకులు రంగంలోకి దిగారు. వారంతా సంఘటన స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్తవాతావరణం ఏర్పడింది. దీంతో పోలీసులు అప్రమత్తమై ఇరు వర్గాలను చెదరగొట్టారు. 7వ వార్డుకు చెందిన వైసీపీ కౌన్సిలర్ కలాం 59, 60 పోలింగ్ కేంద్రాల్లో దొంగ ఓట్లు వేయిస్తున్నట్లు సమాచారం రావడంతో టీడీపీ నాయాకులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లారు. కలాంను టీడీపీ నాయకులు హెచ్చరించి వెళ్ళారు. కానీ పరిస్థితిలో మార్పు రాకపోవడంతో సాయంత్రం 5 గంటల తరువాత టీడీపీ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి తన అనుచరులతో అక్కడికి చేరుకున్నారు. వైసీపీ కౌన్సిలర్‌ను ఏవీ సుబ్బారెడ్డి మందలించడంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో స్థానికులు పెద్దఎత్తున చేరుకున్నారు. ఈ విషయం టీడీపీ, వైసీపీ నాయకులకు తెలియడంతో వారి అనుచరులతో పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్‌ఎండీ ఫరూఖ్‌తో పాటు అనుచరులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులు ఫరూఖ్‌ను అక్కడి నుంచి పంపించి వేశారు. అనంతరం టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డితోపాటు భూమా నాగమౌనిక 59, 60 పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. టీడీపీ వర్గీయులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో పోలీసులు భూమా బ్రహ్మానందరెడ్డిని తిరిగి పంపించి వేశారు. తరువాత వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి కుమారుడు శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి తన అనుచరులతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో మరోమారు ఉద్రిక్తత ఏర్పడింది. ఆ ప్రాంతానికి స్థానికులు గుంపులు గుంపులుగా చేరుకోవడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి తన అనుచరులతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. దీంతో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య మరోమారు వాగ్వాదం జరిగింది. పోలీసులు జోక్యం చేసుకొని టీడీపీ, వైసీపీ నాయకులను వారివారి వాహనాల్లో పంపించి వేశారు. పరిస్థితి చేజారకుండా ఆ ప్రాంతంలో అదనపు పోలీసులు మోహరించారు. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియడంతో బ్యాలెట్ బ్యాక్స్‌లను ప్రత్యేక వాహనాల్లో స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు.

వైఎస్‌ఆర్ నగర్ 20వ పోలింగ్ బూత్‌లో..

వైఎస్‌ఆర్ నగర్‌లోని పోలింగ్ బూత్ 20లో టీడీపీ వర్గీయులు దొంగ ఓట్లు వేస్తున్నారని వైసీపీ నాయకులు ఆరోపించారు. ఉదయం పోలింగ్ సమయంలో ఒక పార్టీకి చెందిన నాయకులు డబ్బులు పంచుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య వాగ్వాదం జరిగింది. విషయం తెలుసుకున్న రెండు పార్టీల నాయకులు సంఘటన స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని చెదరగొట్టారు.

29వ వార్డులో ఘర్షణ

పట్టణంలోని 29వ వార్డులో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వాగ్వాదం మొదలై ఘర్షణకు దారితీసింది. 1633, 164, 165, 166 పోలింగ్ బూత్‌లలో వైసీపీ దొంగ ఓట్లు వేయిస్తోందని టీడీపీ నాయకులు ఆరోపించారు. పరుచూరి ఎమ్మెల్యే అనుచరులు 163, 164 బూత్‌లలో ఉన్న సమయంలో వైసీపీ నాయకుడు మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అక్కడికి చేరుకున్నారు. అదే సమయంలో కౌన్సిలర్ అజ్మీర్ అక్కడికి చేరుకోవడంతో ఇరువర్గాలకూ వాగ్వాదం జరిగింది. ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని కౌన్సిలర్ అజ్మీర్‌ను వైసీపీ నాయకుడు రాజగోపాల్‌రెడ్డి మందలించారు. ఈ సమయంలో రాజగోపాల్‌రెడ్డి అనుచరులు అజ్మీర్‌పై చేయి చేసుకోవడంతో ఘర్షణ జరిగింది. టీడీపీ, వైసీపీ కార్యకర్తలు పెద్దఎత్తున సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ ప్రాంతంలో గుంపులుగా వచ్చిన స్థానికులను పోలీసులు చెదరగొట్టారు. తరువాత అదే వార్డుకు చెందిన గాంధీనగర్ పోలింగ్ బూత్‌లో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకొని గుంపులను చెదరగొట్టారు.

నంద్యాల, గోస్పాడు మండలాల్లో: నంద్యాల మండలంలోని 20 గ్రామాల్లో, గోస్పాడు మండలంలోని 15 గ్రామాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. దీంతో అధికారులు, పోలీసులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



స్థానికులను చెదరగొడుతున్న పోలీసులు


ఓటేసిశా.. ఈవీఎంపై వేలితో నొక్కా.. ఇదిగో.. వేలిపై సిరా గుర్తు


గోస్పాడుపైనే అందరి నిఘా.. అందుకే ఇలా బారులు తీరా..


నెమ్మదిగా కదులుతూ.. స్వేచ్ఛగా తీర్పు రాస్తూ..


ఈ సిరా సాక్షిగా.. ప్రజాస్వామ్యం పరిఢవిల్లింది.. (ఎన్జీవో కాలనీలో)


మరిచిపోలేదన్నా.. కావాలంటే చూపుడువేలుపై చుక్క చూడూ.. (గోస్పాడులో రైతు రామనాథ్)

పోటెత్తిన ఓటరు


అవ్వా.. ఆటోవద్దకు వచ్చేశాం..


ప్రగతి వైపు అడుగు పడాలి కదా..


ఎంతసేపైనా సరే.


ఓటేసి వద్దాం


జీవితాంతం తోడుగా


ఓటుపై ఆసక్తి

సీమలోని కోనసీమలో ఓటర్లు పంట పండించారు. ఎనభై శాతందాకా హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యానికి అండగా నిలిచారు. అధికార, ప్రతిపక్షాలకు ప్రతిష్టాత్మకంగా మారిన ఉప సమరపు ఉత్కంఠకు తెరదించేందుకు ఒక్కొక్కరుగా క్యూ కట్టారు. తెల్లవారింది మొదలు.. తండోపతండాలుగా వచ్చారు. పట్టణం.. పల్లె.. పోటీ పడి ఓటు వేసేందుకు ఆసక్తి చూపారు. ఈవీఎంలపై తమకు నచ్చిన మీటను తనివితీరా నొక్కి.. ప్రశాంతంగా ఇళ్లకు చేరుకున్నారు. పురుషుల్ని మించి.. మహిళలు పోటెత్తారు. చదివేందుకు దూర ప్రాంతాలకు వెళ్లినవారు.. సెలవు తీసుకుని సొంత నియోజకవర్గానికి చేరుకుని ఓటేశారు.


ముందడుగు..


నీళ్లుతాగు నాన్నా.. ఇంకా టైం పడుతుంది..




ఈ జ్ఞాపకం.. మధురమేనా..?


అడుగులు.. అన్నయ్యకు అండగా..


బాధ్యత కదా..


కొడవలి కాదన్నా.. పిడిపై చూపుడువేలు.. దానిపై సిరా చుక్క.. చాలా పదును తెలుసా.. (యాళ్లూరు పొలంలో..)


పదండి.. ముందుకు..


ఈ రద్దీ తగ్గేదెప్పుడబ్బా..




ఒక్క ఓటూ కీలకమే..


పనులన్నీ పక్కనబెట్టి.. పదునైన ఓటు వేసేందుకు..


ఎవరి వరుస వారికి.. (పాలిటెక్నిక్ కళాశాలలో)


పదండి.. ప్రజాస్వామ్యపు పండుగ ఇది..


అంతా ఓకేనా..




చిన్న కుటుంబం మరి..


తాతకు తోడుగా..

‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’విజేత?

1. 2017కి గాను ‘మాలతి చందూర్’ సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ఠ సేవలందించినందుకు ‘మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017’కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన ‘అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ’ నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. ‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’ పురుషుల సింగల్స్ విజేత?
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వానిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై ‘మూడ్ ఆఫ్ ద నేషన్’ పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే ‘వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017’కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. ‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017’కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని ‘సద్భావన దివస్’గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన ‘నావికా సాగర్ పరిక్రమ’ ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం ‘సాంస్కృతిక రథాన్ని’ ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. ‘నికోలాయ్ కుద్‌షెవ్’ ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహలోధి
సి) సోహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను ‘స్పానిష్ సూపర్ కప్’ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రిమీయర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని ‘పోలియో రహిత దేశం’గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. ‘అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018’కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన ‘ఇండియా ఎట్ 70; స్నాప్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్’ పుస్తక రచయిత?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ‘నమో యువ రోజ్‌గార్ కేంద్ర’ ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ ‘ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్’ ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. ‘ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్’ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం ‘మేఘశాల’ అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ధక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను ‘ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. 2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న’కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను ‘ఖేల్‌రత్న’ పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను ‘ధ్యాన్‌చంద్’ అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. 2017కిగాను ‘ద్రోణాచార్య’ అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను ‘అర్జున’ అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజరా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్‌ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్‌ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్‌ఎల్‌బి/ ఎల్‌ఎల్‌ఎం / బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: w w

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్‌ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: w w

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940





ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్

24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి

30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షాన్‌వాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ

36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు

పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1

వయసు: 21 ఏళ్లు

అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి

దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31

చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016

వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 23

పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1

అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి

వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్‌కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 19

మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.

సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి

సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.

ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి

డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.

అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.

ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5

వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010

వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6

అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.

వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.

వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000

ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29

వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016

వెబ్‌సైట్: www.ncert.nic.in

పుట్టాలమ్మ క్షేత్రంలో గంగుల పూజలు

ఆళ్లగడ్డ: పుట్టాలమ్మ క్షేత్రంలో నంద్యాల మాజీ ఎంపీ, టీడీపీ నాయకుడు గంగుల ప్రతాపరెడ్డి బుధవారం పూజలు చేశారు. పుట్టాలమ్మ, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, లక్ష్మీనరసింహస్వామికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన తనయులు గంగుల ఫణికృష్ణారెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, సోదరుడు గంగుల సుదర్శన్‌రెడ్డి, కాటన్ బోర్డు మాజీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి(వాసు), కాంట్రాక్టర్లు సుబ్బారెడ్డి, గోపాల్‌రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పూజిద్దాం

● ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉందామని విద్యార్థుల పిలుపు



ఉయ్యాలవాడలో మట్టి విగ్రహాలతో విద్యార్థులు



యల్లావత్తుల విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహం

రుద్రవరం: మట్టితో తయారు చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహాలను పూజిద్దాం.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు దూరంగా ఉందాం అంటూ విద్యార్థులు పిలుపునిచ్చారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలతో నీరు కలుషితం కాదని విద్యార్థులు యల్లావత్తుల ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్నారు. విద్యార్థులు వినాయక మట్టి విగ్రహాలను తయారు చేశారు.

ఉయ్యాలవాడలో..

పర్యావరణాన్ని పరిరక్షించి కాలుష్యాన్ని తగ్గించటానికి ప్లాస్టిక్ విగ్రహాల బదులు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల విద్యార్థులు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో మట్టి విగ్రహాలను తెచ్చుకొని బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దాదాపీర్ మాట్లాడుతూ రసాయనాలతో తయారు చేసే విగ్రహాల వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహిద్దాం'



గణేష్ ఉత్సవ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

ఆళ్లగడ్డ: గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకుందామని ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు టీఎంసీ వేణుగోపాల్ పిలుపునిచ్చారు. పట్టణంలోని భారతి విద్యా మందిరంలో బుధవారం గణేశ్ ఉత్సవ నిర్వహణ విధివిధానాలతో కూడిన పుస్తకాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లాయరు నీలకంఠం, న్యాయవాది పడకండ్ల మల్లికార్జునరెడ్డి, త్రినేత్ర మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకుడి ఉత్సవాలు జాగ్రత్తగా జరుపుకోవాలని వినాయక ఉత్సవ కమిటీ జిల్లా కార్యదర్శి రాంప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక అగస్తీశ్వర ఆలయంలో గ్రామ కమిటీ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. కాలుష్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణం కాలుష్యమవుతుందని అన్నారు. అందరూ మట్టి విగ్రహాలనే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ కమిటీ సభ్యుడు లక్ష్మీనారాయణ, పుల్లయ్య, శ్రీనివాసులు, ఆయా గ్రామాల కమిటీ సభ్యులు, ఏఎస్ఐ నాగవీరయ్య పాల్గొన్నారు.

'ఎల్లో కవర్స్‌తో కీటకాలు దూరం'



ఎల్లోకవర్ ఏర్పాటు చేస్తున్న వ్యవసాయాధికారులు

ఉయ్యాలవాడ: పత్తి పంటలో ఎల్లోకవర్స్ ఏర్పాటు చేయటం ద్వారా కీటకాలు దూరమవుతాయని వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఉయ్యాలవాడలోని పత్తి పొలాల్లో బుధవారం ఎల్లో కవర్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లో కవర్ల మీద ఉండే జిగట బంక వల్ల పత్తిని ఆశించే కీటకాలు, రెక్కల పురుగులు, ఎల్లో కవర్‌కు అతుక్కొని వాటి ఉధృతిని తగ్గిస్తుందని తెలిపారు. ముఖ్యంగా రెక్కల పురుగులు, రసం పీల్చే పురుగుల నుంచి పంటను రక్షించుకోవటానికి ఈ ఎల్లో కవర్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవోలు విజయ్, అశోక్ పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలకు ఏర్పాట్లు

ఆళ్లగడ్డ: నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని గ్రామాల్లో ఈనెల 25వ తేదీ నుంచి 29 వతేది వరకు గణేశ్ ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వినాయక చవితి పండుగ నాడు గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి మూడు, ఐదు రోజుల్లో నిమజ్జనం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. గ్రామాల్లో ఇప్పటికే గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు షెల్టర్లు ఏర్పాటు చేసుకున్నారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	ఆనందో బ్రహ్మ
భవాని:	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ మినీ:	మాయన్మార్
ఏవీ:	జయ జానకి నాయక
రామలక్ష్మి:	ఫిదా

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	30
వంకాయలు	30
బంగాళాదుంప	25
మట్టికాయలు	40
బీన్స్	50
కాకరకాయలు	40
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	30
క్యాబేజీ	40
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	20
ఉల్లిగడ్డలు	20
చిక్కుడు కాయలు	40
అల్లం	80

నాణ్యమైన భోజనం అందించాలి

● ఎంఈవో హుసేన్ సాహెబ్



గుడ్లను పరిశీలిస్తున్న ఎంఈవో

రుద్రవరం: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంఈవో హుసేన్ సాహెబ్ ఆదేశించారు. మండలంలోని కొండమాయపల్లెలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. కోడి గుడ్లను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఆర్పీ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.28 లక్షలతో సీసీ రోడ్డు: ఏఈ



రోడ్డు పనులు చేస్తున్న కార్మికులు

రుద్రవరం: మండలంలోని కొండమాయపల్లె గ్రామ సమీపంలో రూ. 28 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు ఆర్‌అండ్‌బీ ఏఈ సురేష్ తెలిపారు. రుద్రవరం-నంద్యాల ఆర్‌అండ్‌బీ రహదారిలో భాగంగా ఈ రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.రోడ్డు 175 మీటర్లు పొడవు, 7 మీటర్లు వెడల్పు, 14 ఇంచి ఎత్తుతో రోడ్డు నిర్మాణపు పనులు చేపడుతున్నామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

వెంకటరామిరెడ్డి, కమిషనర్, నగర పంచాయతీ



ఆళ్లగడ్డ: నగర పంచాయతీలో ప్రజారోగ్యానికి మొదటి ప్రాధాన్యం ఇస్తామని కమిషనర్ వెంకటరామిరెడ్డి తెలిపారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆయన చెప్పిన మరిన్ని వివరాలు..

ప్ర: నగర పంచాయతీలో జనాభా ఎంత?

జ: పట్టణ జనాభా: 43,880, నివాసాలు: 12,544 కుటుంబాలు

ప్ర: పారిశుధ్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: ప్రత్యేకంగా వాహనాన్ని ఏర్పాటు చేసి ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసి పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: రెండు ఫాగింగ్ మిషన్లు, నాలుగు స్ప్రేయర్లతో దోమల నివారణకు పిచికారి చేస్తున్నాం.

ప్ర: పన్నుల వసూళ్లు ఎలా ఉన్నాయి?

జ: నగర పంచాయతీ ప్రజలకు డిమాండ్ నోటీసు అందిన వెంటనే కార్యాలయానికి వచ్చి చెల్లిస్తున్నారు.

ప్ర: మార్కెట్‌లో అపరిశుభ్రత నివారణకు తీసుకుంటున్న చర్యలు?

జ: చెత్తా చెదారాన్ని ఒక చోట వేసేందుకు తొట్టిని ఏర్పాటు చేశాం.

ప్ర: ఎస్సీ కాలనీల్లో పరిశుభ్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: రహదారులు, మురికి కాలువల నిర్మాణం వంటి వాటిని చేపడతాం.

బస్సు సర్వీసు వేళల్లో మార్పు: డీఎం

ఆళ్లగడ్డ: ఆర్టీసీ డిపో పరిధిలోని మైదుకూరు, నంద్యాల ప్రాంతాలకు రాత్రి వెళ్లే బస్సు సర్వీసుల సమయంలో మార్పుడు చేసినట్లు డీఎం కిరణ్ కుమార్ బుధవారం తెలిపారు. గతంలో మైదుకూరుకు రాత్రి 6 గంటలకు చివరి సర్వీసు ఉండేదని, ఈ బస్సు సమయాన్ని రాత్రి 7.15 గంటలకు మార్చినట్లు తెలిపారు. అలాగే నంద్యాలకు రాత్రి 9.30 గంటల వరకు పల్లెవెలుగు బస్సులను నడుపుతున్నామని డీఎం తెలిపారు.

నిమజ్జనానికి నీటి కొరత

● ఒట్టిపోయిన వకుళానది ● తర్జనభర్జన పడుతున్న నిర్వాహకులు

ఆళ్లగడ్డ: ఈ ఏడాది వర్షాలు అంతంత మాత్రమే కురిశాయి. దీంతో వ్యవసాయ సబ్ డివిజన్‌లోని వాగులు, వంకలు వట్టిపోయాయి. ప్రతి ఏడాది గ్రామాల్లోని ప్రజలు, పట్టణ ప్రజలు సమీపంలోని వాగులు, వంకల్లో గణేష్ విగ్రహాలను నిర్వాహకులు నిమజ్జనం చేసేవారు. అయితే ఈ ఏడాది వాగుల్లో, వంకల్లో నీరు ప్రవహించేంత వర్షాలు కురవక పోవడంతో వట్టి కుండల్లా ఉన్నాయి. పట్టణ వాసులు సమీపంలోని వకుళానదిలో నిమజ్జనం చేయాల్సి ఉండగా ఈ నదిలో చుక్కనీరు ప్రవహించడం లేదు.



ఒట్టిపోయిన వకుళానది

ఈ ఏడాది మరింత దారుణం

గతేడాదికంటే ఈ ఏడాది వాగులు, వంకల్లో చుక్క నీరులేక ఎండిపోయాయి. గతేడాది కొంతమేరకు నీరు ప్రవహించడంతో విగ్రహాలను నిమజ్జనం చేశారు. కానీ ఈ ఏడాది చుక్క నీరు లేదు. దీంతో గణేశ్ విగ్రహాలను ఎలా నిమజ్జనం చేయాలన్న ఆలోచనలో నిర్వాహకులు పడ్డారు.

గణేశ్ నిమజ్జనం సాధ్యమేనా?

నియోజకవర్గంలోని వాగుల్లో, వంకల్లో చుక్కనీరు ప్రవహించడం లేదు. ఈ తరుణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం సాధ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతోంది. మంచి వర్షాలు కురిస్తే వాగులు, వంకల్లో నీరు ప్రవ హించిన పుడే సాధ్యమవుతుంది.

తర్జనభర్జన

విగ్రహాలను నిమజ్జన చేసేందుకు నిర్వాహకులు తర్జనభర్జన పడుతున్నారు. ఎక్కడ నిమజ్జనం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం



వినాయక నిమజ్జన సమయానికి వకుళానదికి నీరు రాక పోతే పట్టణ శివార్లలోని కాశీచింతల క్షేత్రం వద్ద విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. అక్కడ లేక పోతే చింతకుంట చెరువులో నిమజ్జనం చేస్తాం. ప్రస్తుతం వకుళా నదిలో కొద్ది నీరు ప్రవహిస్తోంది. అయితే ఈ నీటిలో విగ్రహాలు మునగవు.

- టీఎంసీ వేణుగోపాల్,
గణేష్ ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు

'న్యాయం జరిగే దాకా పోరాటం'



మాట్లాడుతున్న విద్యార్థి నాయకులు

ఆళ్లగడ్డ: జిల్లా కేంద్రంలోని కట్టమంచి పాఠశాలలో అనుమానాస్పదంగా మరణించిన విద్యార్థిని ప్రీతిబాయి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఎస్‌ఎఫ్ఐ, ఏఐఎస్‌ఎఫ్, పీడీఎస్‌యూ నాయకులు ధనుంజయుడు, రఫి, చిన్న తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ విద్యార్థిని ప్రీతిబాయి మృతిపై సమగ్ర విచారణ జరిపించకుండా, ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి చర్యలు తీసుకోకుండా ప్రైవేటు పాఠశాలల సంఘాల పేరుతో విద్యార్థి సంఘాలకు వ్యతిరేకంగా ధర్నాలు చేయడం, విద్యార్థి సంఘాలను గుండాలని అనడం తగదన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కట్టమంచి యాజమాన్యానికి వత్తాసు పలకడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు తీరు ఇలాగే ఉంటే వారికి భవిష్యత్తులో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో విద్యార్థి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

'ప్రజలకు సంచార వైద్య సేవలు'

ఆళ్లగడ్డ: మండలంలోని ఓబుళంపల్లె, యాదవాడ గ్రామాల్లో సంచార వైద్య వాహనం ద్వారా ప్రజలకు వైద్య సేవలు చేసినట్లు వైద్యుడు రామకృష్ణారెడ్డి తెలిపారు. ఓబుళంపల్లె, యాదవాడ గ్రామాల్లో బుధవారం వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా అందించామని తెలిపారు. రెండు గ్రామాల్లో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు వైద్యుడు తెలిపారు.

అనుమతి తప్పనిసరి: ఎస్ఐ

శిరివెళ్ల: మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ సుధాకరరెడ్డి బుధవారం తెలిపారు. విగ్రహాలు, మండపాలను ఏర్పాటు చేసుకోవాలనుకున్న వారు మీ సేవా కేంద్రంలో తగిన రుసుం చెల్లించి కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో రాత పూర్వకంగా అనుమతి పొందాలని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఐకమత్యంగా వినాయక చవితిని జరుపుకోవాలని సూచించారు. ప్రజల ప్రశాంతతకు భంగం కల్గించకుండా విగ్రహాలను, మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ దీపాలతో మండపాలను అలంకరించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ సుధాకరరెడ్డి సూచించారు. అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ సుధాకరరెడ్డి హెచ్చరించారు.

శిరివెళ్ల మండలం

అధికారి	హోదా	నెంబర్
ఇంద్రాణి	తహసీల్దార్	8333988980
సద్గుణబాయి	ఎంపీడీవో	9100971471
శివమల్లేశ్వరప్ప	ఈవోపీఆర్డీ	9866293102
మహబూబ్ బాషా	ఎంఈవో	9963365783
అహ్మద్‌బాషా	హౌసింగ్ ఏఈ	7093931276
విజయ్‌కుమార్	పంచాయతీరాజ్ ఏఈ	8886111472
మధుసూదన్‌రెడ్డి	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9100122472
ప్రసాద్	ఐకేపీ ఏపీఎం	9177904923
యుగంధర్‌బాబు	సీఐ	9440795541
సుధాకర్‌రెడ్డి	ఎస్ఐ	9440795542
అనిల్‌కుమార్	విద్యుత్ ఏఈ	9440813405
శ్రీనివాసులు	పశువైద్యాధికారి	9966903849
అబ్దుల్‌హక్	వ్యవసాయాధికారి	8886613112

పడకేసిన పారిశుధ్యం

● పట్టించుకోని అధికారులు ● ఇళ్ల మధ్యన పందుల సంచారం ● ఆందోళనలో ప్రజలు

చాగలమర్రి: మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. పంచాయతీలు ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణపై దృష్టి పెట్టక పోవటంతో వ్యాధులు అధికమవుతున్నాయి. ప్రభుత్వం ప్రత్యేక పారిశుద్ధ వారోత్సవాలు నిర్వహిస్తోంది. గ్రామ స్థాయిలో సర్పంచ్, వార్డు మెంబర్లు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆరోగ్య, పర్యవేక్షణాధికారులు, ఉపాధ్యాయులు, గ్రామైక్య సంఘాలు కీలక పాత్ర పోషించేలా కార్యాచరణ రూపొందించింది. పారిశుధ్య నిర్వహణకు అవసరమైన సామగ్రి, క్రిమి సంహారక మందులు, బ్లీచింగ్ పౌడర్ లాంటివి గ్రామ పంచాయతీల్లో కొనుగోలు చేయాలని కలెక్టర్ సర్పంచ్‌లను ఆదేశించారు. అయితే పంచాయతీల్లో వారోత్సవాలు మొక్కుబడిగా మారిపోయాయి. ర్యాలీలు, సమావేశాలకే పరిమితమయ్యారు. అక్కడక్కడ మురుగు కాలువల్లో పూడిక తొలగింపు లాంటి పనులు నామమాత్రంగానే జరిగాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం ఆశించిన మేర చేకూరటం లేదు. ఆళ్లగడ్డ అసెంబ్లీ పరిధిలోని చాగలమర్రి, శిరివెళ్ల, ఉయ్యాలవాడ, దొర్నిపాడు, రుద్రవరం, దొర్నిపాడు, ఆళ్లగడ్డ మండలాలు ఉన్నాయి. ఆయా మండలాలు, వాటి పరిధి గ్రామాల్లో నేటికి 60 శాతం మేర సీసీ రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ లేదు. రహదారులు, కాలనీల మధ్యే మురుగు, వర్షపు నీరు నిల్వ ఉంటోంది. పంచాయతీలకు లక్షల రూపాయలు విడుదలవుతున్నా వాటిని సద్వినియోగం చేసుకోక పోవటంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షం కురిసిన ప్రతి సారి రహదారులపై డ్రైనేజీ నీరు, అపరిశుభ్రత నిల్వ ఉంటోందని, పిల్ల పాపలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తచేస్తున్నారు.



పాఠశాల రహదారిపై మురుగు



ఇళ్ల మధ్య పందుల సంచారం

ర్యాలీలకే పరిమితం..

పారిశుధ్యం వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ, పరిసరాల పరిశుభ్రత తదితర సమస్యలు గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే ర్యాలీలు నిర్వహించారు తప్ప ఎవరూ పట్టించుకోవడం లేదు.

పని చేయని ఫాగింగ్ కేంద్రాలు

చాగలమర్రి, రుద్రవరం గ్రామాల్లోని ఫాగింగ్ కేంద్రాలు మూలన పడ్డాయి. దొర్నిపాడు, ఉయ్యాలవాడ మండలాల్లో ఫాగింగ్ కేంద్రాలు లేవు. ఆళ్లగడ్డలో ఫాగింగ్ కేంద్రం ఉన్నా వినియోగం నామమాత్రమే.

సమస్య పరిష్కారంలో విఫలం

చాగలమర్రి, ఉయ్యాలవాడ, శిరివెళ్ల, దొర్నిపాడు, రుద్రవరం, ఆళ్లగడ్డ మండలాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. వర్షం వస్తే ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలిచిపోతోంది. సమస్యను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

రోడ్లపైనే మురుగు నీరు



చాగలమర్రిలోని పలు కాలనీల్లో మురుగు నీటి సమస్య అధికమైంది. కొద్ది పాటి వర్షానికే సీసీ రహదారులపై వర్షపు నీరు, మురుగు నీరు నిలుస్తోంది. దోమల వల్ల ప్రజలు రోగాల బారీన పడుతున్నారు. పారిశుధ్య చర్యలు చేపట్టడం లేదు.

- వాసు, చాగలమర్రి

చర్యలు తీసుకుంటున్నాం



చాగలమర్రి మేజర్ పంచాయతీలో పారిశుధ్య మెరుగునకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూనే ఉన్నాం. ఫాగింగ్ యంత్రం పని చేయటం లేదు. వారం రోజుల్లో మరమ్మతులు చేయిస్తాం. దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం.

- వెంకటేశ్వర్లు, ఈవో, చాగలమర్రి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అహోబిలంలో హుండీ లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

ఆళ్లగడ్డ: అహోబిల క్షేత్రం హుండీని బుధవారం లెక్కించారు. ఎగువ అహోబిలంలో రూ.28,84,840, 114 గ్రాముల బంగారం, 3,700 గ్రాముల వెండిని, పావన క్షేత్రంలోని హుండీలో రూ. 5,48,343, 14 గ్రాముల బంగారం, 1,200 గ్రాముల వెండిని, దిగువ అహోబిలంలోని హుండీలో రూ. 15,82,526లు, 24 గ్రాముల బంగారం, 1,400 గ్రాముల వెండిని భక్తులు సమర్పించారని ఈవో కామేశ్వరమ్మ తెలిపారు. లెక్కింపులో దేవాలయాల ఇన్‌స్పెక్టర్ రఘురాం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలన్, మనియార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

'మల్లన్న హుండీ ఆదాయం రూ.2.38 కోట్లు'



హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

శ్రీశైలం: శ్రీశైలభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల హుండీ ఆదాయం రూ.2.38 కోట్లు వచ్చిందని దేవస్థానం ఈవో భరత్‌గుప్తా తెలిపారు. బుధవారం స్వామి వారి నిత్య కళ్యాణ మండపంలో హుండీ లెక్కింపు జరిగింది. 27రోజుల పాటు భక్తులు సమర్పించిన కానుకల్లో రూ. 2,38,26,311 నగదు, బంగారం 138 గ్రాములు, 7.750 కేజీల వెండిని భక్తులు సమర్పించారని ఈవో చెప్పారు. విదేశీ కరెన్సీ యుఎస్‌ఎ డాలర్లు 471, మలేషియా రింగిట్స్ 720, ఇంగ్లాండ్ పౌండ్లు 20, సింగపూర్ డాలర్లు 100, సౌది రియాల్స్ 2,852 వచ్చాయని చెప్పారు.

కొత్తూరు సుబ్బరాయుడికి రూ.లక్ష విరాళం

పాణ్యం: కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి బుధవారం సంజామల మండలం బొందెలదిన్నె గ్రామానికి చెందిన ఏరాసి సురేష్‌కుమార్‌రెడ్డి రూ.1,00,116 విరాళాన్ని ఆలయ అర్చకుడు నారాయణస్వామికి అందించారు. అంతకుముందు సురేష్‌కుమార్ రెడ్డి స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు.

నేడు ప్రినిపాళ్ల సమావేశం

కర్నూలు(ఎడ్యుకేషన్): జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, అన్‌ఎయిడెడ్, జూనియర్, రెసిడెన్షియల్ కళాశాలలు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాళ్లు గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో సమావేశం కానున్నారు. జ్ఞానభూమి, బయోమెట్రిక్ ఆన్‌లైన్ అడ్మిషన్ల గురించి వారితో మాట్లాడనున్నట్లు ఆర్ఐవో పరమేశ్వరరెడ్డి, డీవీఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

కర్నూలువ్యవసాయ మార్కెట్ ధరలు

పంట	వచ్చింది	కనిష్టం	గరిష్టం
వేరుశనగ	74	3019	4498
పొద్దుతిరుగుడు	8	2398	2398
ఆముదం	9	4223	4223
ఉల్లి	7133	1300	2150
కందులు	5	3760	3790

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	322	3368	5626
వేరుశనగ	86	2489	4816
ఆముదం	39	4080	4160

నేడు జిల్లా ప్రైవేటు పాఠశాలలు బంద్

కర్నూలు(ఎడ్యుకేషన్): జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థలకు గురువారం బంద్ ప్రకటించారు. ఈ నెల 19న కట్టమంచి రామలింగారెడ్డి స్కూల్‌లో ఓ విద్యార్థిని మృతిచెందిన ఘటనలో ఆమె తల్లిదండ్రులను ఆసుపత్రిలో పరామర్శించేందుకు వెళ్లిన పాఠశాలల కరస్పాండెంట్లను విద్యార్థి సంఘాల నాయకులు దాడి చేసి గాయపరిచారు. ఈ ఘటనను ఖండిస్తూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు మూసివేయాలని నిర్ణయించినట్లు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షుడు సాధుశ్రీనివాసరెడ్డి విలేఖరులకు చెప్పారు.

ప్రస్తుతం ఈయన స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విద్యార్థుల సమస్యలను యాజమాన్యం లేదంటే పోలీసుల దృష్టికి తీసుకుపోకుండా దాడులకు పాల్పడడం బాధాకరమన్నారు. కొన్ని విద్యార్థి సంఘాలు పాఠశాలల యాజమాన్యాలను బెదిరించి డబ్బులు వసూళ్లకు పాల్పడుతుండడం దురదృష్టకరమన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు.

పే కమీషన్ను అమలు చేయాలి

- ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఉద్యోగుల సమ్మె
- డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విరమణ



సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

కర్నూలు(న్యూసిటీ): దేశవ్యాప్తంగా 6,7వ పే కమీషన్‌ను అమలు చేయాలని తపాలా ఉద్యోగుల యూనియన్ నాయకులు డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట సమ్మె చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తపాలా శాఖలో గత కొన్నేళ్ల నుంచి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, టార్గెట్ల పేరుతో ఉద్యోగులపై అధికారులు ఒత్తిడిని ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెద్దయ్య, పోస్టుమాస్టర్లు చైతన్య మనోహర్, ఫక్కీరప్ప, ఎన్.సుధాకర్‌రావు, పోస్టుమెన్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య, గిరిబావు, నన్నెభ, గురుస్వామి, రాజ్‌కుమార్, బీ.క్యాంపు, ఎన్‌ఆర్‌పేట పోస్టుమెన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

● సమ్మెకు సీఐటీయూ మద్దతు..

కర్నూలు తపాలా కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న ఉద్యోగులకు సీఐటీయూ సంఘీభావం తెలిపింది. పోస్టల్ రంగంలో తీసుకువస్తున్న ప్రైవేటీకరణ, అవుట్‌సోర్సింగ్ విధానాన్ని నిలిపేయాలని యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు తెలిపారు.

తపాలా ఉద్యోగుల సమ్మె విరమణ

కర్నూలు(న్యూసిటీ): గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం సమ్మెను విరమించారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని ఈ నెల 16 నుంచి వారు నిరవధిక సమ్మె చేపట్టారు. డిమాండ్లలో ఒక్కదానిని అంగీకరించారని, మిగతా వాటిని కూడా త్వరలో పరిష్కరిస్తామని కేంద్రం నుంచి హామీ రావడంతో సమ్మె విరమించినట్లు యూనియన్ డివిజన్ కార్యదర్శి లక్ష్మీకాంత్ తెలిపారు.

కొత్తబస్టాండ్‌లో ఈడీ ఆకస్మిక తనిఖీ

కర్నూలు(రూరల్): ఆర్టీసీ కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామారావు బుధవారం సాయంత్రం ఆర్టీసీ కొత్తబస్టాండ్‌లో దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణం నెం. 11లో చిప్స్, స్నాక్స్, కూల్‌డ్రింక్స్ అమ్మకాల ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంఆర్‌పీ పట్టిక లేకపోవడంతో దుకాణ యజమానికి రూ. 5వేలు జరిమానా విధించారు. ఎంఆర్‌పీకే వస్తువులు అమ్మేలా చర్యలు తీసుకోవాలని ఈడీ రామారావు ఆర్‌ఎంకు సూచించారు. హైదరాబాద్‌కు వెళ్లే సర్వీసులు, బస్‌స్టాప్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈడీ వెంట కర్నూలు -1 డిపో మేనేజర్ అజ్మతుల్లా ఉన్నారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: అనబెల్, ఫిదా, ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, లై **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** నేనే రాజు నేనే మంత్రి, లై, ఆనందో బ్రహ్మ, **భరత్ కాంప్లెక్స్:** లై, నక్షత్రం, ప్రతీకారం **విక్టరీ:** డీజే

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు
సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?
బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!
టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..

ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.



ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?

నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను
జూలులో ఉన్నా కానీ జూన్‌లో లేను
గుడిలో ఉన్నా కానీ బడిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : నాలుగు
జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

గణనాథా నమోస్తుతే..!

● వాడవాడలా కొలువుదీరుతున్న విఘ్ననాయకుని ప్రతిమలు ● ఉత్సవ ఏర్పాట్లలో నిర్వాహకులు



కర్నూలు(కల్చరల్): మరో రెండు రోజుల్లో వినాయక చవితి. జిల్లా అంతటా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ఆరంభం కానున్నాయి. తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలు అలరించనున్నాయి. ఇందు కోసం జిల్లా వ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవ కమిటీలు సిద్ధమయ్యాయి. ఊరూరా, వాడవాడల్లో గణేశ్ మంటపాలు వెలుస్తున్నాయి. కాగా ఈసారి పర్యావరణ గణపతిపై అందరూ దృష్టి పెడుతున్నారు. మట్టి విగ్రహాల కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. ఏటా జిల్లాలో సుమారు 1500 పైగా మంటపాలు ఉత్సవ కమిటీల నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్క కర్నూలు నగరంలోనే పెద్దా చిన్న మంటపాలు కలిసి వెయ్యికి పైగా ఉంటాయి. నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, డోన్, నందికొట్కూరు, ఆత్మకూరు తదితర పట్టణాలను కలుపుకొంటే మరో 500 వరకు గణేశ్ ఉత్సవ మంటపాలు ఏర్పాటు అవుతున్నాయి.

వాహనాల్లో తరలుతున్న ఉత్సవ మూర్తులు..ఉత్సవ మంటపాలు సిద్ధం:

వివిధ ప్రాంతాల్లో తొమ్మిది రోజులపాటు పూజలు అందుకునేందుకు విగ్రహల తయారీ కేంద్రాల నుంచి వినాయక ప్రతిమలు తరలి వెళుతున్నాయి. కర్నూలు నగరంలో కొత్తబస్టాండు, కల్లూరు తదితర ప్రాంతాల్లో వినాయక ప్రతిమలు విక్రయిస్తున్నారు. ఇక్కడి నుంచి ట్రాక్టర్లు, మినీ లారీల్లో విగ్రహాలను మంటప కేంద్రాలకు తరలిస్తున్నారు. ఏటా ప్రతిష్ట చేసే వినాయక ఉత్సవ ప్రాంతాల్లో ఉత్సవ మండళ్ల నిర్వాహకులు తడికెలు, కర్రలతో మంటపాలు నిర్మించారు. వర్షానికి తడవకుండా లోపల, బయట ప్లాస్టిక్ పేపర్లతో కప్పి, మంటపాలకు విద్యుత్ దీపాలు, వివిధ రకాల అలంకరణలతో తీర్చిదిద్దుతున్నారు.

అందరి దృష్టి భారీ విగ్రహాలపైనే...

నవరాత్రి ఉత్సవ మంటపాల నిర్వాహకులు ఏటా భారీ విగ్రహాలను కొనేందుకు పోటీ పడుతున్నారు. అందుకు తగ్గట్టుగా మంటపాలను నిర్మిస్తున్నారు. ఒక్క మండపాల నిర్వహణ, ఏర్పాట్లకే సుమారు రూ.10వేల నుంచి రూ.20 వేలు ఖర్చు చేస్తున్నారు. మంటపాలకు అదనపు ఆకర్షణగా ఉండే స్టేజీ ఏర్పాటు, లైటింగ్, డెకొరేషన్‌లకు అదనంగా మరో రూ.20 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. హిందువులకు అత్యంత ఆరాధ్యవేడుక కావడంతో ఆయా వాడల్లో పోటీపోటీగా విగ్రహాల ప్రతిష్ట జోరుగా ఉంటున్నాయి. భక్తులు, చందాదారులు కూడా ఈ వేడుకలో ఉత్సాహంగా పాలుపంచుకుంటూ విరాళాలు అందిస్తున్నారు. మరికొందరు దాతలు విగ్రహాలతోపాటు, నిత్యం ప్రసాదాలు, నైవేద్యాలు పంపిణీ చేస్తున్నారు. మరికొన్ని మంటపాల వద్ద నిత్యం మధ్యాహ్నం వేళల్లో అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు.

● **ఏటా రూ.20 కోట్లు దాటుతున్న ఉత్సవ నిర్వహణ ఖర్చు....**

జిల్లాలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు సగటున సుమారు రూ. 20 కోట్లు పైనే ఖర్చు చేస్తున్నారు. ఒక్కో ఏడాది ఈ ఖర్చు మరో రూ.2 కోట్లు కూడా దాటుతోంది. ఒక్కో మంటపం వద్ద విగ్రహ ప్రతిష్ట నుంచి నిమజ్జనం వరకు సగటున ఉత్సవ మండళ్లు రూ. లక్ష నుంచి రూ. 2లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. భారీ విగ్రహాల ప్రతిష్టించే కమిటీల వద్ద ఈ ఖర్చు రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షలు దాటుతోంది. నిమజ్జనానికి భారీ వాహనాలు, వాటికి విద్యుత్ దీపాల అలంకరణలు, వివిధ రకాల వేషధారణలకు రూ.50 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. నిత్యం పూజలు, నైవేద్యాలు, ప్రసాదాల పంపిణీ, అన్నదానం వంటి కార్యక్రమాలకు రూ.లక్ష ఖర్చు అవుతోంది. ఇక చల్లుకునే రంగులు, గణేశ్ ఉత్సవ టోపీలు, కండువాలు, బనియన్లు, వంటి వారికి రూ.70వేలు వెచ్చిస్తున్నారు. విద్యుత్ దీపాలు, బ్రాస్‌బ్యాండ్ మేళాలు, మైక్ లు, డీజే వంటి సౌండ్ సిస్టమ్స్‌కు అదనంగా రూ.75వేల వరకు ఖర్చు అవుతోంది.



● **మట్టి విగ్రహాలకు పెరిగిన ఆదరణ...**

వివిధ స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు ఎకో గణేశుడి పూజలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయి. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు కూడా గణేశ్ ఉత్సవ నిర్వాహకులను ఆందోళన కలిగిస్తున్నాయి. ఉత్సవాలను ఎంత భారీగా, ఆర్భాటంగా చేసినా, నిమజ్జనోత్సవం రోజున నదుల్లో, కాలువల్లో, చెరువుల్లో నీళ్ల లేకపోతే పరిస్థితి ఏమిటని ఆలోచనలో పడ్డారు. కాగా ఈ ఏడాది సుంకేసుల జలాశయానికి తగినన్ని నీళ్ల లేక, కేసీ ఎండిపోయింది. ఏటా జలకళతో ఉండాల్సిన సుంకేసుల, కేసీ కెనాల్‌లు వట్టిపోవడంతో కర్నూలు నగరంలో ఉత్సవ నిర్వాహకులకు దిక్కు తోచని పరిస్థితి ఎదురవుతోంది.

ఎకో గణనాథుడు

నగరవాసుల పూజలందుకోనున్న మట్టి గణపతి రూ.10కే పుల్లారెడ్డి విద్యార్థుల విగ్రహాలు

కర్నూలు(కల్చరల్): వినాయక చవితి రోజున చెరువులోంచి తెచ్చిన పుట్ట మట్టితో తయారు చేసిన గణనాథుని విగ్రహాన్ని పూజించడం ఆచారం. మధ్యలో (ప్లాస్టరాఫ్ ప్యారిస్) నీటిలో అంత సులభంగా కరగని విగ్రహాలు వచ్చాయి. వీటిని నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమవుతుంది. పర్యావరణం దెబ్బ తింటోంది. అందుకని మట్టి గణపతినే పూజిద్దామనే ఆలోచన బయల్దేరింది. ఇటీవల ఎకో గణనాథులకు ఆదరణ పెరిగింది. వివిధ స్వచ్ఛంద, సేవా, విద్యా, ధార్మిక సంస్థలు పర్యావరణ గణపతిని ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నాయి. కొన్ని సంస్థలు వీటిని తయారు చేసి ఉచితంగా అందజేస్తున్నాయి. కొన్ని సంస్థలు రూ.10 తీసుకొని వీటిని విక్రయిస్తున్నాయి. కర్నూలు నగరంలోని కుమ్మరి వీధితోపాటు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో మట్టి విగ్రహాలు లభిస్తున్నాయి.

● మూడేళ్లుగా ఎకో గణపతి విగ్రహాల తయారీలో వివేకానంద స్టడీ సర్కిల్

నగర శివారులోని జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల్లో అంతర్భాగమైన వివేకానంద స్టడీ సర్కిల్ విద్యార్థులు మూడేళ్లుగా ఎకో గణపతిపై విస్తృత ప్రచారం చేస్తున్నారు. మట్టి విగ్రహాలు తయారు చేసి పంపిణీ చేస్తున్నారు. అలాగే వివిధ కళాశాలల విద్యార్థులు యాజమాన్యం అందించిన సహకారంతో వీటిని తయారు చేస్తున్నారు. మహానంది పరిసర ప్రాంతాల నుంచి వాహనాల ద్వారా కళాశాల యాజమాన్యం బంకమట్టిని తెప్పిస్తోంది. దీన్ని రాళ్లు లేకుండా జల్లించి, మెత్తటి మట్టికి నీళ్లు చేర్చి ముందే సిద్ధం చేసుకున్న అడుగు, అడుగున్న సైజుగల అచ్చుల ద్వారా విగ్రహాలు తయారు చేస్తున్నారు. ఒక్కో విద్యార్థి రోజుకు 30 చొప్పున విగ్రహాలు తయారు చేస్తున్నారు. గత వారం రోజులుగా వెయ్యి విగ్రహాల వరకు తయారు చేశారు.



బంక మట్టితో విగ్రహాలు తయారుచేస్తున్న విద్యార్థులు



తక్కువ ధరలకు మట్టి విగ్రహాలు...



గత రెండేళ్లుగా ఉచితంగానే ఎకో గణపతులను పంపిణీ చేశాం. కానీ గత ఏడాది కొందరు వీటిని నిర్లక్ష్యం చేసినట్లు తెలిసింది. అందుకే స్వల్ప ధరను నిర్ణయించి, ఒక్కో విగ్రహం రూ.10 విక్రయించాలని నిర్ణయించాం. గురువారం ఉదయం 11 గంటల నుంచి స్థానిక సి.క్యాంపు సెంటర్‌లో ఈ విగ్రహాలు విక్రయిస్తున్నారు.

- డాక్టర్ ఎం. నాగఫణిశాస్త్రి, కో ఆర్డినేటర్, వివేకానంద స్టడీ సర్కిల్

జల కాలుష్య నివారణలో భాగంగా భారత్ వికాస్ పరిషత్

దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు, చేతులు వంటివి ఏటా ఉచితంగా సమకూర్చుతున్న భారత్ వికాస్ పరిషత్ జలకాలుష్య నివారణ కార్యక్రమంలో భాగంగా వినాయక మట్టి విగ్రహాలను ఉచితంగా అందజేస్తోంది. గత పదేళ్లుగా ఉచిత విగ్రహాలతోపాటు సామాజిక సేవల్లో ముందుంటోన్న మరో సంస్థ శ్రీపతంజలి సాయినాథ్ యోగ శిక్షణ కేంద్రంతో కలిసి ఈ కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.



సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం..



మట్టి విగ్రహాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలి. అలాగే వివిధ స్వచ్ఛంద, సేవా సంస్థలు కూడా ముందుకు వచ్చి, ఎకో గణపతులను ప్రోత్సహించాలి. లేని పక్షంలో ప్రతి ఏటా జలకాలుష్యం పెరిగి పర్యావరణానికి చాలా హాని కలుగుతుంది. గురువారం ఉదయం 8 గంటలకు వెంకటరమణ కాలనీలోని శ్రీవేంకటేశ్వర కల్యాణ మంటపంలో, ఉదయం 10 గంటలకు విద్యానగర్‌లోని సత్యసుమ మార్కెట్ కార్యాలయంలో వెయ్యి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నాం.

- రేగూరు బాలకృష్ణ, కార్యదర్శి పతంజలి యోగ శిక్షణ కేంద్రం

మట్టి గణపతే శ్రేయస్కరం

● 1,500 విగ్రహాలు పంపిణీ చేస్తాం ● ఐదు రకాల మట్టి, నదీ జలాలతో తయారు
● ఆర్ఆర్‌జీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తిమన్నగౌడ్

ఆదోని(అగ్రికల్చర్): పర్యావరణ పరిరక్షణకు మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలే శ్రేయస్కరమని ఆర్ఆర్‌జీ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తిమన్నగౌడ్ అన్నారు. బుధవారం ఆయన రాజశ్రీ ఫంక్షన్ హాల్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఐదేళ్లుగా మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ఆదోని, ఆలూరులో 1,500 విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గురువారం సాయంత్రం 4 గంటల నుంచి వీరశైవ కల్యాణ మండపంలో పీఠాధిపతులైన కల్లుమఠం పీఠాధిపతి బోళబసవేశ్వరస్వామి, చౌకిమఠం పీఠాధిపతి కల్యాణస్వామి, కమ్మరచేడు మంగమ్మవ్వ చేతుల మీదుగా అందిస్తున్నామన్నారు. ఈ విగ్రహాలను బంకమట్టి, పాముపుట్ట మట్టి, నదిలోపల ఉన్న మట్టి, ఎర్రమట్టి, జిగట మట్టితో పాటు తుంగభద్ర, మలప్రభ, ఘటప్రభ, కృష్ణ, గంగ నదీ జలాలతో తయారు చేశారని తెలిపారు. వీటితో పాటు ఆవుపాలు, పెరుగు, నెయ్యి, తేనె, పసుపు, అడవి చెట్టు బంక, నీటిలో కరిగే రంగులు ఉపయోగించామన్నారు.

'పోస్టల్ శాఖలో ఖాళీలను భర్తీ చేయాలి'

ఆదోని: పోస్టల్ శాఖలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని పీ-4 బ్రాంచ్ సెక్రటరీ గంగాధర్, పీ-3 సెక్రటరీ విజయలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం పోస్టాఫీసు కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సర్వెంట్ స్టేటస్‌తో సహా కమలేష్‌చంద్ర జీడీఎస్ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్యాజువల్, కంటింజెంట్ వారి జీతాలను వెంటనే రివైజ్ చేసి ఎరియర్స్ చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మహమ్మద్, ఆర్‌సీ ఈరన్న, వలిబాషా, వేణుగోపాల్, రంగస్వామి పాల్గొన్నారు.

'విద్యాభివృద్ధే ధ్యేయం'



విద్యార్థులకు బ్యాగులు అందజేసిన దృశ్యం

హొళగుంద (ఆలూరు రూరల్): విద్యార్థుల విద్యాభివృద్ధే ధ్యేయంగా పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ముఖ్య ఉద్దేశమని ఆసంస్థ డివిజన్ సభ్యులు అరుణ్, జఫ్రుల్లా, హబీబ్, హఫీజ్ అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో 40 మంది విద్యార్థులకు ప్రిన్సిపాల్ సంతోషి చేతుల మీదుగా బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా విద్యార్థులకు సంస్థ ద్వారా దుస్తులు, ఫీజులు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రిన్సిపాల్ సంతోషి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు నందించాలని ఆమె కోరారు.

'సంక్షేమ పథకాల్లో కోత పెట్టడం తగదు'



ఇందిరానగర్ కాలనీలో మాట్లాడుతున్న జిల్లా సభ్యుడు రామాంజనేయులు

ఆదోని(అగ్రికల్చర్): పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను కోత పెట్టడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, ఈరన్న అన్నారు. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో ఇందిరానగర్, ఎంఎం కాలనీ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా జాతా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని చాలా కాలనీల్లో కనీస మౌలిక వసతులకు కూడా ప్రజలు నోచుకోవడం లేదన్నారు. మురుగునీరు ఇళ్ల మధ్యనే నిల్వ ఉంటున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఇందిరానగర్‌లో మంచినీరు కావాలని ప్రజలు అడిగితే కాలనీ చుట్టూ వైన్ షాపులు ఏర్పాటు చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మన్న, గోపాల్, కీరా, భీమన్న, చిన్నఈరన్న, అజీంఖాన్, రవి, వీరేష్, అంజి, అస్లామ్ పాల్గొన్నారు.

'ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలి'


బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్న ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ నాయకులు

ఆదోని(అగ్రికల్చర్): అసాంఘిక శక్తుల ఆగడాలను అరికట్టేందుకు ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలని ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, గిరిరాజులు అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయా ప్రైవేటు కళాశాలల కరస్పాండెంట్లను కలిసి గురువారం తలపెట్టిన బంద్‌కు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సంఘం నాయకులు తాము విద్యార్థులమని మరిచి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న కరస్పాండెంట్లపై దాడి చేయడం సరికాదన్నారు. తక్షణమే అరెస్టు చేయాలన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రైవేటు విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు బంద్‌కు సహకరించి విద్యార్థి సంఘం నాయకుల ఆగడాలను వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు సుబ్రహ్మణ్యం, చిక్కప్ప, హనుమంతరెడ్డి, సూర్యప్రకాష్, రామలింగయ్య, రఘురామ్, ముక్తుంవలి, హుసేన్, రఫిక్ పాల్గొన్నారు.

త్రిపుల్ తలాక్ తీర్పుపై సర్వత్రా హర్షం


నిజాముద్దీన్ కాలనీలో మిఠాయిలు పంచి పెడుతున్న మైనార్టీ మహిళలు

ఆదోని టౌన్: త్రిపుల్ తలాక్‌పై సుదీర్ఘ విచారణ అనంతరం సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పుపై పలువురు హర్షం వెల్లిబుచ్చారు. బీజేపీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు ఆధ్వర్యంలో మహిళా మోర్చా, మైనార్టీ మోర్చా సభ్యులు హుసేన్, వినీతాగుప్తా నిజాముద్దీన్ కాలనీలో జరిగిన సంబరాలలో పాల్గొన్నారు. మైనార్టీ మహిళలు మిఠాయిలు పంచిపెట్టి తమ ఆనందోత్సాహాలు వెల్లిబుచ్చారు. సమాజానికి హాని చేసే అంశాలను రూపుమాపేందుకు, ముస్లిం మహిళల హక్కులను పరిరక్షించేందుకు ఈ తీర్పు దోహదపడుతుందని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. త్రిపుల్ తలాక్ తీర్పుపై కొందరి అభిప్రాయాలు ఈ విధంగా ఉన్నాయి.

బీజేపీ ఆధ్వర్యంలో ముస్లిం మహిళల సంబరాలు

కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



సుప్రీం కోర్టు వెలువరించిన ఈ తీర్పును స్వాగతిస్తున్నాం. త్రిపుల్ తలాక్ వల్ల మహిళలు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. కోర్టు తీర్పుతో అపోహలు తొలిగిపోయి ముస్లిం మహిళలకు భద్రత ఏర్పడుతుంద ని భావిస్తున్నాం.

- అప్సర్‌బాషా, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

ఇది ముస్లిం మహిళల విజయం



ఇది ముస్లిం మహిళల విజయంగా భావిస్తున్నాం. ఉత్తర భారతదేశంలో త్రిపుల్ తలాక్ కారణంగా అనేక మంది ముస్లిం మహిళలు మానసిక వేదనకు గురైన సంఘటనలు ఉన్నమాట వాస్తవం. అలాంటి వారికి ఉన్నత న్యాయస్థానం ద్వారా ఒక మంచి పరిష్కారం లభించడం సంతోషంగా ఉంది.

- నూర్ అహమ్మద్, ఆమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి

ముస్లిం మహిళల హక్కులు కాపాడేలా ఉంది



త్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పు ముస్లిం మహిళల హక్కులను కాపాడేలా ఉందని భావిస్తున్నాం. అనేక ఇస్లాంమిక్ దేశాలలో త్రిపుల్ తలాక్ అమలు కాకపోవడం గమనించాలి. సుప్రీం కోర్టు తీర్పులో జయాపజయాలు చూడరాదు. ముస్లిం మహిళలకు న్యాయం జరిగేలా తీర్పు వెలువడడంపై అందరూ హర్షం వ్యక్తం చేయాలి.

- కునిగిరి నాగరాజు, బీజేపీ నగర అధ్యక్షుడు

ఘనంగా టంగుటూరి ప్రకాశం జయంతి




ఆదోని, ఆలూరులలో టంగుటూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, జూనియర్ సివిల్ జడ్జి ఎంవీకే ఆచారి

ఆదోని(అగ్రికల్చర్): నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతిని బుధవారం ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు రామయ్య పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్‌వారి తుపాకికి గుండెను చూపించిన తెలుగుతేజం, నిస్వార్థ ప్రజా సేవకుడిగా ఆంధ్రుల మనస్సులో నిలిచారని కొనియాడారు. చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన మొదటి, రెండు, మూడు బహుమతులు 9వ తరగతి విద్యార్థిని ఉషా, రాజు, తాహెరిన్ లకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోక్యానాయక్, పార్థసారథి, కలం ప్రహ్లాద, జాన్‌విక్టర్, కల్యాణి పాల్గొన్నారు.

ఆస్పరిలో..

ఆంధ్ర రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సలీంబాషా, ఈవోఆర్డీ వీరరాజు, సూపరింటెండెంట్ గీతావాణి, సీనియర్ అసిస్టెంట్ సువర్ణలత, జూనియర్ అసిస్టెంట్ దస్తగిరి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.


ఆస్పరిలో ప్రకాశం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధికారులు

ఆలూరులో..

టంగుటూరి ప్రకాశం పంతులు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి ఎంవీకే ఆచారి అన్నారు. బుధవారం స్థానిక కోర్టులో ప్రకాశం 146 జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏజీపీ ప్రవీన్, బార్ అసోసియేషన్ ప్రెసిడెం ట్ వాయుజీవోత్తమ రావు, మాజీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్, కార్యదర్శి వీరేష్, ఏపీపీ విఠల్‌రావు, న్యాయవాదులు సిద్ధప్ప, వీరేష్, కృష్ణకుమార్, మాధవకృష్ణ, రవి, యుగంధర్, విజయరాజు, నాయుడు, ప్రభాకర్ పాల్గొన్నారు.

తుంబళబీడులో..

టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా తుంబళబీడు గ్రామంలో సర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఈరన్న, ఉపాధ్యాయులు నాగరాజు, రంగనాథ్, ప్రమీల, విద్యా కమిటీ చైర్మన్ బలరామ్ పాల్గొన్నారు. అలాగే గ్రంథాలయంలో లైబ్రేరియన్ బాషా ఆధ్వర్యంలో ప్రకాశం జయంతిని నిర్వహించారు.

చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరిగేలా చూడండి: సీఐ

ఆలూరు: వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతం నిర్వహించేలా చూడాలని ఆలూరు సీఐ గౌస్ సూచించారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో చవితి వేడుకలపై ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హొళగుంద, హాలహర్వి ఎస్ఐలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, సమస్యాత్మక గ్రామాల్లో నిఘా ముమ్మరం చేయాలని, నిమజ్జనం వరకు అల్లర్లు జరగకుండా చూడాలని సూచించారు. నిర్వాహకులతో చర్చించి ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆయన సూచించారు.

ఏబీసీ కాల్వకు నీరు అందించాలి: ఎమ్మెల్యే


ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయరామ్

చిప్పగిరి: హంద్రీ నీవా కాల్వ నుంచి ఏబీసీ కాల్వకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ అన్నారు. బుధవారం హంద్రీ నీవా కాల్వ ఈఈ రాజశేఖర్, డీఈ జగన్మోహన్‌రెడ్డి, ఏబీసీ కాల్వ ఈఈ రామకృష్ణ, డీఈ వెంకటరమణ, ఏఈలు తిమ్మారెడ్డి, ప్రసాద్, ముంతాజ్‌బేగంలతో కలిసి హంద్రీనీవా కాల్వ తూము నుంచి ఏబీసీ కాల్వకు సాగునీరు అందించే తూమును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది కూడా తుంగభద్ర డ్యాం నుంచి పూర్తి స్థాయిలో నీళ్లు వస్తాయో లేదో అనే అనుమానాలు ఉన్నాయన్నారు. అందుకే గతంలో మాదిరిగా హంద్రీనీవా ద్వారా ఏబీసీ కాల్వకు మరోసారి నీరు అందిస్తే సాగునీరు చివరి ఆయకట్టు వరకు అందుతాయని అన్నారు. స్పందించిన హంద్రీ నీవా ఈఈ రాజశేఖర్, డీఈలు జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం డ్యాంలో 815 నుంచి 834 అడుగులు నీరు ఉన్నాయన్నారు. తప్పకుండా హంద్రీ నీవా తూము ద్వారా ఏబీసీ కాల్వకు నీరు అందిస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. అనంతరం నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి 20 వేల మెజార్టీతో విజయం సాధిస్తారని ఎమ్మెల్యే జయరామ్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు నారి, సుధ, పోతురాజు రాముడు, మాజీ ఎంపీటీసీ ఈరన్న, చిదానంద, శేకన్న, ఖాజీపురం నాగరాజు, పురుషోత్తం, ఎమ్మెల్యే పీఏలు శ్రీధర్‌రెడ్డి, దేవేంద్ర పాల్గొన్నారు.

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నవీన్‌కిశోర్


నవీన్‌కిశోర్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న హరీష్‌బాబు

ఆలూరు రూరల్: జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడిగా ఆలూరు బీజేపీ నాయ కుడు అరకట్ల నవీన్‌కిశోర్ ఎంపికయ్యారు. బుధవారం కర్నూలులోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు హరీష్‌బాబు చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్‌కిశోర్ విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే విధంగా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి త్వరలో కేంద్ర మంత్రులను కలవనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రవీంద్రరావు, ఆలూరు మండల కన్వీనర్ నాగప్ప, నాయకులు రాముగౌడ్, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

‘విద్యార్థులు చదువుల్లో రాణించాలి’


మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ శంకర్‌ప్రసాద్

ఆస్పరి: విద్యార్థులు చదువుల్లో ఉన్నతంగా రాణించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్‌ప్రసాద్ కోరారు. బుధవారం ఆస్పరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్‌డే సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రిన్సిపాల్‌ను సన్మానం చేశారు. ఉన్నత చదువులు బాగా చదివి కళాశాలకు గుర్తింపు తేవాలని కోరారు. విద్యార్థులు సక్రమంగా తరగతులకు హాజరై ఆయా సబ్జెక్టులలో మంచి పట్టు సాధించాలన్నారు. ప్రభుత్వం ఇటీవల నూతన కళాశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు దత్తు, మద్దిలేటి, బడేసాబ్, ఈరన్న, చలపతి, నర్సింహులు, సంతోషిలక్ష్మి, వెంకటలక్ష్మి, మహాలక్ష్మి, లత పాల్గొన్నారు.

‘పట్టణ ప్రజలకు నీటి కొరత రానివ్వం’


పట్టణ ప్రజలకు నీటి కొరతను రానివ్వం

ఆదోని టౌన్: పట్టణ ప్రజలకు తాగునీటి ఎద్దడిని రానివ్వకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పురపాలక శాఖ ఎంఈ విశ్వనాథ్ అన్నారు. బుధవారం బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ దగ్గర జరుగుతున్న పైపులైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లెల్సీ కాల్వకు నీరు వదలడంతో ట్యాంక్‌కు 36 మోటార్ల ద్వారా పంపింగ్ జరుగుతుందని అన్నారు. ప్రధాన పైపులైన్ పగిలిపోవడంతో ఇబ్బందులు రానివ్వకుండా పైపును మార్పు చేస్తున్నామని తెలిపారు. ఆయన వెంట డీఈ రమణ, ఏఈ మహేంద్ర, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మన్ రాముడు, చిన్నఈరన్న ఉన్నారు.

‘పాఠశాల కో ఆర్డినేటర్ నియామకాన్ని రద్దు చేయాలి’


కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఆదోని(అగ్రికల్చర్): కిల్చిన్‌పేట పురపాలక ప్రాథమికోన్నత పాఠశాల నుంచి యూఎల్‌బీ కో ఆర్డినేటర్‌గా ఉపాధ్యాయుల నియామకాన్ని రద్దు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షుడు సునీల్‌రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం పురపాలక కమిషనర్ రామలింగేశ్వర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోస్టుకు మిగులు ఉపాధ్యాయులను మాత్రమే నియమించాల్సి ఉందన్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా కో ఆర్డినేటర్‌ను నియమించారన్నారు. ఈ పాఠశాలలో 160 మంది విద్యార్థులకు ఆరుగురు ఉపాధ్యాయులు ఉన్నారని, మరో నలుగురు ఉపాధ్యాయులు అవసరమని తెలిపారు. ఇలాంటి ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల నుంచి కో ఆర్డినేటర్ నియామకాన్ని ఏ విధంగా తీసుకుంటారని ప్రశ్నించారు. నియామకాన్ని రద్దు చేయకపోతే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఫయాజుద్దీన్, జలాల్, మోహన్‌రావు, మల్లికార్జున, సిద్ధప్ప, రుద్రముని, రామకృష్ణుడు, నర్సింహయ్య పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ఆదోని లీగల్: సుప్రీం కోర్టు 2012 కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని జారీ చేసిన ఆదేశాలను ఖండిస్తూ దేశవ్యాప్తంగా న్యాయవాదులు విధులను బహిష్కరిస్తున్నట్లు జిల్లా బార్ అసోసియేషన్ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీసీ రంగన్న మాట్లాడుతూ జిల్లా బార్ అసోసియేషన్ కార్యవర్గం నుంచి అందిన సమాచారం మేరకు తాము విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. అలాగే గురువారం రోజు కూడా న్యాయవాదులు తమ విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాలు న్యాయవాదులకు మానసిక స్థితిని ఒత్తిడి తెచ్చే విధంగా ఉన్నాయన్నారు. సమావేశంలో కార్యవర్గ సభ్యులు విజయభాస్కర్‌రెడ్డి, హెచ్ ఎం శివకుమారస్వామి, హనుమేష్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు: ఎంపీడీవో


హుళేబీడులో తాగునీటి ట్యాంక్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయభాస్కర్

ఆలూరు రూరల్: తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో విజయభాస్కర్ అన్నారు. బుధవారం హుళేబీడు గ్రామంలో మంచినీటి ట్యాంక్, వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా నిరంతరం నీరు సరఫరా అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జిలాన్ పాల్గొన్నారు.

కుమార్‌గౌడ్ మృతి పట్ల సంతాపం

ఆస్పరి: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ మృతి పట్ల ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సంజప్ప, మండల అధ్యక్షుడు సంజన్న బుధవారం ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమార్‌గౌడ్ చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు మహానంది, పురంధర్, రంగన్న పాల్గొన్నారు.

సినిమా గైడ్

ఆదోని

సత్యం	: ఫిదా
శివం	: దర్శకుడు
రాజ్	: ఇదేం దయ్యం
రాజశ్రీ	: వాసుకి
ద్వారకా	: నక్షత్రం
ద్వారకాశ్రీ	: గౌతమనంద
మినీ ద్వారకా	: డీజే దువ్వాడ జగన్నాథం
సాయిబాబా	: నేనే రాజు నేనే మంత్రి
ప్రభాకర్	: బాహుబలి-2

ఆదోని రైతు బజార్‌లో కూరగాయల ధరలు (కిలో)

టమోటా రూ.40, వంకాయలు రూ.22, బెండకాయ రూ.22, పచ్చిమిరప రూ. 26, కాకరకాయ రూ.24, బీరకాయలు రూ.24, క్లాలిఫ్లవర్ రూ.28, క్యాబేజీ రూ.18, క్యారెట్ రూ.55, దొండకాయ రూ.24, ఆలుగడ్డలు రూ.16, ఉల్లిగడ్డలు రూ.24, చౌళేకాయలు రూ.20, దోసకాయ రూ.20, సోరకాయ రూ.10, బీట్‌రూట్ రూ.24, బీన్స్ రూ.44, చిక్కుడుకాయలు రూ.34, ముల్లంగి రూ.24, నేతబీరకాయ రూ.16, దొండ మిరపకాయ రూ.44, అనపకాయ రూ.40, అల్లం రూ.28, గన్నిగడ్డ రూ.24లు పలికాయి.

'పోస్టల్ శాఖలో ఖాళీలను భర్తీ చేయాలి'

ఆదోని: పోస్టల్ శాఖలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని పీ-4 బ్రాంచ్ సెక్రటరీ గంగాధర్, పీ-3 సెక్రటరీ విజయలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం పోస్టాఫీసు కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సర్వెంట్ స్టేటస్‌తో సహా కమలేష్‌చంద్ర జీడీఎస్ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్యాజువల్, కంటింజెంట్ వారి జీతాలను వెంటనే రివైజ్ చేసి ఎరియర్స్ చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మహమ్మద్, ఆర్‌సీ ఈరన్న, వలిబాషా, వేణుగోపాల్, రంగస్వామి పాల్గొన్నారు.

'విద్యాభివృద్ధే ధ్యేయం'



విద్యార్థులకు బ్యాగులు అందజేసిన దృశ్యం

హొళగుంద (ఆలూరు రూరల్): విద్యార్థుల విద్యాభివృద్ధే ధ్యేయంగా పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ముఖ్య ఉద్దేశమని ఆసంస్థ డివిజన్ సభ్యులు అరుణ్, జఫ్రుల్లా, హబీబ్, హఫీజ్ అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో 40 మంది విద్యార్థులకు ప్రిన్సిపాల్ సంతోషి చేతుల మీదుగా బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా విద్యార్థులకు సంస్థ ద్వారా దుస్తులు, ఫీజులు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రిన్సిపాల్ సంతోషి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని ఆమె కోరారు.

'సంక్షేమ పథకాల్లో కోత పెట్టడం తగదు'



ఇందిరానగర్ కాలనీలో మాట్లాడుతున్న జిల్లా సభ్యుడు రామాంజనేయులు

ఆదోని(అగ్రికల్చర్): పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను కోత పెట్టడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, ఈరన్న అన్నారు. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో ఇందిరానగర్, ఎంఎం కాలనీ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా జాతా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని చాలా కాలనీల్లో కనీస మౌలిక వసతులకు కూడా ప్రజలు నోచుకోవడం లేదన్నారు. మురుగునీరు ఇళ్ల మధ్యనే నిల్వ ఉంటున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఇందిరానగర్‌లో మంచినీరు కావాలని ప్రజలు అడిగితే కాలనీ చుట్టూ వైన్ షాపులు ఏర్పాటు చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మన్న, గోపాల్, కీరా, భీమన్న, చిన్నఈరన్న, అజీంఖాన్, రవి, వీరేష్, అంజి, అస్లామ్ పాల్గొన్నారు.

'ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలి'


బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్న ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ నాయకులు

ఆదోని(అగ్రికల్చర్): అసాంఘిక శక్తుల ఆగడాలను అరికట్టేందుకు ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలని ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, గిరిరాజులు అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయా ప్రైవేటు కళాశాలల కరస్పాండెంట్లను కలిసి గురువారం తలపెట్టిన బంద్‌కు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సంఘం నాయకులు తాము విద్యార్థులమని మరిచి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న కరస్పాండెంట్లపై దాడి చేయడం సరికాదన్నారు. తక్షణమే అరెస్టు చేయాలన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రైవేటు విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు బంద్‌కు సహకరించి విద్యార్థి సంఘం నాయకుల ఆగడాలను వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు సుబ్రహ్మణ్యం, చిక్కప్ప, హనుమంతరెడ్డి, సూర్యప్రకాష్, రామలింగయ్య, రఘురామ్, ముక్తుంవలి, హుసేన్, రఫిక్ పాల్గొన్నారు.

త్రిపుల్ తలాక్ తీర్పుపై సర్వత్రా హర్షం


నిజాముద్దీన్ కాలనీలో మిఠాయిలు పంచి పెడుతున్న మైనార్టీ మహిళలు

ఆదోని టౌన్: త్రిపుల్ తలాక్‌పై సుదీర్ఘ విచారణ అనంతరం సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పుపై పలువురు హర్షం వెల్లిబుచ్చారు. బీజేపీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు ఆధ్వర్యంలో మహిళా మోర్చా, మైనార్టీ మోర్చా సభ్యులు హుసేన్, వినీతాగుప్తా నిజాముద్దీన్ కాలనీలో జరిగిన సంబరాలలో పాల్గొన్నారు. మైనార్టీ మహిళలు మిఠాయిలు పంచిపెట్టి తమ ఆనందోత్సాహాలు వెల్లిబుచ్చారు. సమాజానికి హాని చేసే అంశాలను రూపుమాపేందుకు, ముస్లిం మహిళల హక్కులను పరిరక్షించేందుకు ఈ తీర్పు దోహదపడుతుందని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. త్రిపుల్ తలాక్ తీర్పుపై కొందరి అభిప్రాయాలు ఈ విధంగా ఉన్నాయి.

కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

సుప్రీం కోర్టు వెలువరించిన ఈ తీర్పును స్వాగతిస్తున్నాం. త్రిపుల్ తలాక్ వల్ల మహిళలు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. కోర్టు తీర్పుతో అపోహలు తొలిగిపోయి ముస్లిం మహిళలకు భద్రత ఏర్పడుతుంద ని భావిస్తున్నాం.



- అప్సర్‌బాషా, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

బీజేపీ ఆధ్వర్యంలో ముస్లిం మహిళల సంబరాలు

ఇది ముస్లిం మహిళల విజయం



ఇది ముస్లిం మహిళల విజయంగా భావిస్తున్నాం. ఉత్తర భారతదేశంలో త్రిపుల్ తలాక్ కారణంగా అనేక మంది ముస్లిం మహిళలు మానసిక వేదనకు గురైన సంఘటనలు ఉన్నమాట వాస్తవం. అలాంటి వారికి ఉన్నత న్యాయస్థానం ద్వారా ఒక మంచి పరిష్కారం లభించడం సంతోషంగా ఉంది.

- నూర్ అహమ్మద్, ఆమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి

ముస్లిం మహిళల హక్కులు కాపాడేలా ఉంది



త్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పు ముస్లిం మహిళల హక్కులను కాపాడేలా ఉందని భావిస్తున్నాం. అనేక ఇస్లాంమిక్ దేశాలలో త్రిపుల్ తలాక్ అమలు కాకపోవడం గమనించాలి. సుప్రీం కోర్టు తీర్పులో జయాపజయాలు చూడరాదు. ముస్లిం మహిళలకు న్యాయం జరిగేలా తీర్పు వెలువడడంపై అందరూ హర్షం వ్యక్తం చేయాలి.

- కునిగిరి నాగరాజు, బీజేపీ నగర అధ్యక్షుడు

ఘనంగా టంగుటూరి ప్రకాశం జయంతి




ఆదోని, ఆలూరులలో టంగుటూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, జూనియర్ సివిల్ జడ్జి ఎంవీకే ఆచారి

ఆదోని(అగ్రికల్చర్): నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతిని బుధవారం ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు రామయ్య పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్‌వారి తుపాకికి గుండెను చూపించిన తెలుగుతేజం, నిస్వార్థ ప్రజా సేవకుడిగా ఆంధ్రుల మనస్సులో నిలిచారని కొనియాడారు. చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన మొదటి, రెండు, మూడు బహుమతులు 9వ తరగతి విద్యార్థిని ఉషా, రాజు, తాహెరిన్‌లకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోక్యానాయక్, పార్థసారథి, కలం ప్రహ్లాద, జాన్‌విక్టర్, కల్యాణి పాల్గొన్నారు.

ఆస్పరిలో..

ఆంధ్ర రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సలీంబాషా, ఈవోఆర్డీ వీరరాజు, సూపరింటెండెంట్ గీతావాణి, సీనియర్ అసిస్టెంట్ సువర్ణలత, జూనియర్ అసిస్టెంట్ దస్తగిరి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.


ఆస్పరిలో ప్రకాశం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధికారులు

ఆలూరులో..

టంగుటూరి ప్రకాశం పంతులు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి ఎంవీకే ఆచారి అన్నారు. బుధవారం స్థానిక కోర్టులో ప్రకాశం 146 జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏజీపీ ప్రవీన్, బార్ అసోసియేషన్ ప్రెసిడెం ట్ వాయుజీవోత్తమరావు, మాజీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్, కార్యదర్శి వీరేష్, ఏపీపీ విఠల్‌రావు, న్యాయవాదులు సిద్ధప్ప, వీరేష్, కృష్ణకుమార్, మాధవకృష్ణ, రవి, యుగంధర్, విజయరాజు, నాయుడు, ప్రభాకర్ పాల్గొన్నారు.

తుంబళబీడులో..

టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా తుంబళబీడు గ్రామంలో సర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఎం ఈరన్న, ఉపాధ్యాయులు నాగరాజు, రంగనాథ్, ప్రమీల, విద్యా కమిటీ ఛైర్మన్ బలరామ్ పాల్గొన్నారు. అలాగే గ్రంథాలయంలో లైబ్రేరియన్ బాషా ఆధ్వర్యంలో ప్రకాశం జయంతిని నిర్వహించారు.

'అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి'

శ్రీశైలంప్రాజెక్టు: ప్రభుత్వ ఇరిగేషన్ శాఖకు చెందిన గృహాలు కబ్జా చేసి అద్దెలకు ఇచ్చుకున్న వారిపై, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వై.ఆశీర్వాదం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆశీర్వాదం మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖకు చెందిన లోయర్‌టైప్ గృహాలు చాలా వరకు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటిని సొంత డబ్బులతో బాగుచేయించుకుని వాటిలో నిరుపేదలు నివసిస్తుంటే ఇరిగేషన్ అధికారులు రూ.లక్షలలో బకాయిలు కట్టాలని నోటీసులు ఇస్తున్నారని ఈ నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లోయర్‌టైప్ గృహాలను నివాసితులకే ఎన్టీఆర్ గృహాల కింద ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మల్లికార్జున, శ్రీను, జెండాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్ వద్ద గుంతలమయమైన రోడ్డు

ఇవేమి రోడ్లు?

పట్టణ ప్రధానరోడ్లకు మరమ్మతులు చేయించాలి



సున్నిపెంట పట్టణంలోని ప్రధాన రోడ్లు గుంతలమయమై అధ్వానస్థితికి చేరుకున్నాయి. ఇరిగేషన్ శాఖ అధికారులు కనీసం మరమ్మతులు చేపట్టకపోవడం దారుణం. బస్టాండ్ ప్రాంతంలో కూడా రోడ్లు గుంతలు పడ్డాయి. ఈరూట్‌లో రోజు వందల సంఖ్యలో బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

- కళ్యాణ్, స్థానికుడు

● **పట్టణ ప్రధానరోడ్లు గుంతలమయం**

● **ఇబ్బందుల్లో వాహనదారులు** ● **పట్టించుకోని అధికారులు**



శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంట రోడ్లు గుంతలమయమై అధ్వానంగా మారాయి. ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుం దోనని ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. మరమ్మతులు చేపట్టాలని అనేక సార్లు అధికారులకు చెప్పినా పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. సున్నిపెంట పట్టణం మొత్తం జలవనరుల శాఖ ఆధ్వర్యంలో పరిపాలన సాగుతుంది. ఇరిగేషన్ ఆధ్వర్యంలో కాలనీకి సంబంధించి తాగునీరు, విద్యుత్ సరఫరా, వీధిలైట్లు, వైద్యశాల, ప్రధాన రోడ్లు, అంతర్గ రోడ్లు నిర్వహణ, కాలనీ మెంటెనెన్స్ తదితర ప్రజలకు అవసరమగు అవసరాలను ఇరిగేషన్ నిర్వహణలోనే జరుగుతున్నాయి. కృష్ణా పుష్కరాలను పురష్కరించుకోని 2004లో జలవనరులశాఖ లక్షల నిధులు వెచ్చించి కాలనీలోని బస్టాండ్-రింగ్‌పార్క్, బస్టాండ్-అంబేద్కర్ సెంటర్, వెష్ట్రన్‌కాలనీలోని పలు వీధులకు, అంబేద్కర్ సెంటర్ నుం చి ఫిల్టర్‌హౌస్ వరకు, ఇంకా కాలనీలోని పలు ప్రధాన వీధులలో తారు రోడ్లను వేశారు. అయితే గత కొన్ని నెలల నుంచి కాలనీలోని బస్టాండ్ వద్ద, అంబేద్కర్ సెంటర్‌కు పోయే దారిలో, రింగ్‌పార్క్ సెంటర్ వద్ద రోడ్లకు భారీ గుంతలు పడ్డాయి. దీంతో ఆర్టీసీ వాహనాలతో పాటు పలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతం కాలేజీకి, ఉన్నత పాఠశాలకు వెళ్లే దారి కావడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. పగటిపూట ఎట్లాగో నెట్టుకొస్తుంటే రాత్రులలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసిన ఈ గుంతల రోడ్లలో వర్షపు నీరుచేరి నిల్వఉంటూ ప్రజలకు ఇబ్బందులను గురిచేస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గుంతల రోడ్లతో అవస్థలు



సున్నిపెంట పట్టణంలో మరమ్మతులు చేపట్టాలి. గుంతలరోడ్లతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సున్నిపెంటకు తెలంగాణ నుంచి కూడా అధికంగా వాహనాలు వస్తుంటాయి. ప్రజాప్రతినిధులు స్పందించి నిధులు విడుదల చేయించి నూతన రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.

గన్నోజు సూరిబాబు, స్థానికుడు

నేడు ప్రైవేట్ పాఠశాలల బంద్

వెలుగోడు: జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాల నాయకుల దాడికి నిరసనగా రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న బంద్‌లో భాగంగా గురువారం ఆత్మకూరు తాలుకా పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు బంద్ చేస్తున్నట్లు తాలుకా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ పేర్కొన్నారు. నేడు జరిగే బంద్‌కు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహకరించాలని విన్నవించారు.

రెండు ట్రాక్టర్లకు జరిమానా

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంటలో ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా గ్రావెల్‌ను సరఫరా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నామని శ్రీశైలం రేంజ్ అటవీశాఖ అధికారి జయరాములు తెలిపారు. బుధవారం కాలనీలో అనుమతులు లేకుండా కొండను తవ్వి గ్రావెల్‌ను తరలిస్తున్న ట్రాక్టర్లపై దాడులు నిర్వహించి రెండు ట్రాక్టర్లను పట్టుకుని ఒక్కొక్క ట్రాక్టర్‌కు రూ.3వేలు కాంపౌండ్ విధించామని ఎఫ్ఆర్వో జయరాములు తెలిపారు. ఎవరైన అనుమతులు లేకుండా కొండను తవ్వడం, రాళ్లను కొట్టడం చేయకూడదని, అనుమతులు ఉంటేనే చేయాలని తెలిపారు.

లేకుంటే అటవీశాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మల్లన్నసేవలో కడప జిల్లా దివ్యదర్శనం భక్తులు



శ్రీశైలం: శ్రీశైలమహాపుణ్యక్షేత్రాన్ని కడప జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలానికి చెందిన దివ్యదర్శన భక్తులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సదరు భక్తులు భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. స్వామిఅమ్మవార్ల సేవార్థం వచ్చిన దివ్యదర్శన భక్తబృందానికి దేవస్థానం అధికారులు ప్రధాన గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనాలు ముగిశాక ఆలయప్రాంగణంలో వేదపండితులు సంప్రదాయబద్ధంగా వేదాశీర్వచనం వల్లించగా అధికారులు స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, విభూతి, కుంకుమ, కైలాసకంకణాలు అందజేసి సత్కరించారు.

ప్రభుత్వం దివ్యదర్శన పథకం కింద రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో కడప జిల్లాకు చెందిన 200మంది దివ్యదర్శన భక్తులు నాలుగు ప్రత్యేక బస్సుల్లో శ్రీశైలం చేరుకున్నారు.

'మ్యాథ్స్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం'

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ కింద మ్యాథ్స్ లెక్చరర్‌గా పనిచేసేందుకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పీవీ.హరిబాబు తెలిపారు. బుధవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎమ్మెస్సీ మ్యాథ్స్‌లో 55శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు అర్హులన్నారు. గెస్ట్ ఫ్యాకల్టీ కింద గంటకు రూ.150చొప్పున వేతనం ఇస్తామన్నారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్స్, రిటైర్డ్ లెక్చరర్స్‌కు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. సంబంధిత అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 25 చివరి తేదీ అని అన్నారు. మరిన్ని వివరాలకు 9491342664ను సంప్రదించాలన్నారు.

వనిత కార్డులతో రూ.2లక్షల ప్రమాద బీమా

పాములపాడు: వనిత కార్డులతో ప్రయాణికులకు రూ.2లక్షల ప్రమాదబీమా పొందవచ్చునని ఆత్మకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యాంసుందర్ అన్నారు. బుధవారం పాములపాడు, రుద్రవరం, బన్నూరు గ్రామాల్లో వనిత కార్డుల మంజూరు కేంద్రాలను ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. ప్రతి ప్రయాణికుడు వనిత కార్డు పొందాలని సూచించారు. వనిత కార్డుల పక్షోత్సవాల్లో భాగంగా ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణంలో 10శాతం రాయితీ పొందవచ్చునని తెలిపారు.

గ్రామపంచాయతీల్లో ఆడిట్ నిర్వహణ

ఆత్మకూరురూరల్: మండల పరిధిలోని వడ్లరామాపురం, ఇందిరేశ్వరం గ్రామపంచాయతీలకు సంబంధించి జిల్లా పరిషత్ ఆడిట్ అధికారులు జిలానీ, రహిమాన్‌లు బుధవారం ఆడిట్ నిర్వహించారు. గ్రామ పంచాయతీ నిధులు, ఆయా గ్రామాల్లో ఖర్చు చేసిన వివరాలను పరిశీలించారు. 14వ ఆర్థిక సంఘం నుంచి మంజూరైన నిధులతో పాటు, గ్రామాల్లో వసూళ్లు చేసి వివరాలను రికార్డుల్లో పరిశీలించారు. అలాగే ఆయా గ్రామాలకు సమకూరే నిధులను ఎటువంటి అవసరాల నిమిత్తం ఖర్చు చేశారన్న వివరాలపై ఆరా తీశారు. గ్రామాలకు మంజూరయ్యే నిధులను ప్రధానంగా పారిశుధ్యం, వీధిదీపాలు, డ్రైనేజీ, రహదారులకే వినియోగించుకోవాలని పంచాయతీ కార్యదర్శులు బాలునాయక్, రాజశేఖర్‌లకు సూచించారు.

896వ రోజుకు చేరిన వేంపెంట దీక్షలు

పాములపాడు: వేంపెంట గ్రామం మధ్యలో నిప్పులవాగుపై నిర్మిస్తున్న విద్యుత్ ఉత్పాదన కేంద్ర నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని కోరుతూ గ్రామస్థులు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు 896వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం గ్రామానికి చెందిన సామ్రాజ్యమ్మ, చిన్నక్క, లక్షమ్మ, అన్నమ్మ, పుష్పలత, లక్షమ్మ, పెద్దరూతమ్మ, ఆర్.సుశీలమ్మ, దర్గాసుశీలమ్మ దీక్షల్లో పాల్గొన్నారు. పవర్ ప్లాంట్ నిర్మాణ అనుమతులను రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగిస్తామ ని వెల్లడించారు.

చెంచుల జీవితాలు దుర్భరం

- అభివృద్ధికి ఆమడదూరంలో చెంచులు
- పట్టించుకోని ఐటీడీఏ అధికారులు

గృహాలు నిర్మించాలి



ఎర్రకుంట గూడెంలో ఐటీడీఏ అధికారులు నివాస గృహాలు నిర్మించాలి. వ్యవసాయం కోసం ఎద్దులు, వ్యవసాయ పరికరాలు ఇవ్వాలి. అలాగే గూడెంలో శుద్ధజలాలు, సీసీ రహదారులతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాలి.

రాయగువ్వన్న, ఎర్రకుంట

ఉపాధి పనులు కల్పించాలి



ఐటీడీఏ అధికారులు ఉపాధి పనులు కల్పించాలి. పనులు లేకపోవడంతో పస్తులతో వుంటున్నాము. మేకలు, బర్రెల పెంపకం కోసం బ్యాంకుల్లో రుణాలు ఇప్పించాలి. వీటితో జీవనోపాధులను పెంపొందించుకుంటాము.

- నిమ్మలనాగమ్మ, ఎర్రకుంట



అభివృద్ధికి నోచుకోని ఎర్రకుంట చెంచుగూడెం



పాలెం చెరువు రహదారి దుస్థితి ఇలా



పాలెం చెరువులో శిథిలావస్థకు చేరుకున్న గిరిజనుల గృహం

కొత్తపల్లి: అడవితల్లిని నమ్ముకుని జీవిస్తున్న చుంచుల జీవనం అస్తవ్యస్తంగా మారింది. చెంచుల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ అవి వారి ధరి చేర కపో వడంతో చెంచుల జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. కొత్తపల్లి మం డలంలోని పాలెం చెరువు, ఎర్రకుంట ప్రాంతాల్లో ఐటీడీఏ అధికారులు నివాస ప్రాంతాలు ఏర్పాటు చేశారు. ఈ రెండు గూడేల్లో 85 కుటుంబాలు ఉండగా, 295 మంది జనాభా నివసిస్తున్నారు. అయితే పాలెం చెరువు గూడెంలో గతంలో నిర్మించిన నివాస గృహాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. అలాగే ఎర్రకుంట గిరిజన గూడేంలోని చెంచులకు గృహాలు లేవు. ఇక్కడ ఒకే ఒక చేతిపంపు ఉన్నప్పటికీ నీరు కలుషితంగా ఉండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే గూడెంలో ఉన్న తాగునీటి పథకం కూడా నిరుపయోగంగా మారింది. వీరు నివసించే పూరి గుడిసెలు కూడా శిథిలమైపోగా గుడిసెలో కూడా బండపరుపు కూడా లేకపోవడంతో కటిక నేలపైనే నిద్రించాల్సి వస్తోంది. గూడేం చుట్టూ ఉన్న ముళ్లపొదల మధ్యనే వీరి జీవితాలు తెల్లారుతున్నాయి. అంతేకాకుండా పాలెం చెరువు గూడెంలో లక్షలాది రూపాయలు వెచ్చించి గిరిజన ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు రావడం లేదు. ఎర్రకుంట గూడెంలో విద్యుత్ స్తంభాలు లేకునప్పటికీ చెట్లకే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా.. ఐటీడీఏ అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని చెంచులు కోరుతున్నారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం'



వెలుగోడులో మాట్లాడుతున్న రాజశేఖర్

కొత్తపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని సీపీఎం జిల్లా నాయకులు నారాయణ, డివిజన్ కార్యదర్శి ఏసురత్నం అన్నారు. బుధవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో జీపుజాతాను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాయలసీమకు సిద్ధేశ్వరం అలుగును వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక ఆ హామీలను తుంగలోకి తొక్కి ఇష్టారాజ్యంగా పరిపాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజాసమస్యలపై 28న మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామేశ్వరరావు, స్వాములు, వెంకటేశ్వర్లు, సంజీవరాయుడు, గోపాల్ ఉన్నా రు.

వెలుగోడు: వెలుగోడు మండలంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం నాయకులు రాజశేఖర్, యాదాటి నాగేంద్రుడు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం వెలుగోడు మండలంలో నెలకొన్న ఆయా సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో 23వ తేదీ నుంచి 28వ తేదీ వరకు చేపట్టి ప్రచార జాతా కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడా రు. వెలుగోడు రిజర్వాయర్‌లో మే నెలలో 5టీఎంసీల నీటినిల్వలు ఉంచాలని, కౌలు రైతులకు సొంత పూచికత్తుపై బ్యాంకు రుణాలు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని అన్నారు.

శ్రీశైలం వెనకతట్టు జలాల నుంచి ముచ్చుమర్రి ఎత్తిపోతల ద్వారా కేసీకి నీరందించి అలగనూరు రిజర్వాయర్‌కు నీటి సరఫరా చేయాలని అన్నారు. వెలుగోడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, వేంపెంట ర స్తాలో 2500 మంది పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాల పట్టాల కు స్థలాలు చూపించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకలు ఉన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ

ఆత్మకూరు: పట్టణంలోని కిసాన్ అగ్రిమాల్ ఎరువుల దుకాణంలో మండల వ్యవసాయాధికారి హేమలత బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణంలోని ఆయా ఎరువుల నిల్వను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ప్రత్యేకించి దుకాణంలో విక్రయిస్తున్న ఎరువుల నమూనాలను సేకరించి ప్రయోగశాలకు రెఫర్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎరువుల విక్రయాల్లో నకిలీలకు తావ్వులేకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు. ఆయా ఎరువుల అమ్మకాల్లో క్షేత్రస్థాయిలో ఏరకమైన మెలకువలు పాటిస్తున్నారన్న అంశంపై ఎరువు నమూనాలను సేకరించి వాటిలో సమపాలలో పోషకాలు ఉన్నాయో లేదో అని నిర్ధారిస్తున్నట్లు తెలిపారు. ప్రయోగశాలల నుంచి వచ్చే రిపోర్టుల ఆధారంగా ఎరువుల విక్రయాలపై అనుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

'పత్తిలో రసంపీల్చే పురుగులతో జాగ్రత్తగా ఉండాలి'



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో హేమలత

ఆత్మకూరు: పత్తిసాగులో రసంపీల్చే పురుగులతో రైతులు జాగ్రత్తగా ఉండాలని మండల వ్యవసాయాధికారి హేమలత పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామంలో సాగుచేసిన పత్తిపంటను ఆమె పరిశీలించి రైతులకు పలు సూచనలు అందించారు. పత్తిసాగులో తెల్లదోమ, పచ్చదోమల వల్ల పంటనష్టం వాటిల్లే ప్రమాదం వుందని అన్నారు. పచ్చదోమ నివారణ కోసం ఒక లీటర్ నీటిలో మోనోక్రోటోపాస్ 2మిలీ, థయోమిధాక్సమ్ 2గ్రాముల, ఎసిఫేట్ 1.5గ్రాములను కలిపి పిచికారి చేయాలని అన్నారు. అలాగే తెల్లదోమ నివారణకు పసుపుపచ్చని జిగురు అట్టలతో ఉధృతిని అంచనా వేసి మొదటి దశలో ఒక లీటర్ నీటిలో 5మిలీ వేపనూనె, తర్వాత దశలో 2మీలీ ట్రైజోపాస్ లేక అసిటమ్‌ప్రైడ్ 0.4 గ్రాములు లేక థైమెట్రోక్సామ్ 0.2గ్రాములు కలిపి పిచికారి చేయాలని అన్నారు. చిన్నకాయలు రాలిపోవడాన్ని తగ్గించేందుకు లీటర్ నీటిలో బోరాన్ 1.5గ్రాములు కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు రోజుల పాటు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో రాజమ్మ ఉన్నారు.

'రహదారి ప్రమాదాలను నివారించండి'

పాములపాడు: మండల కేంద్రమైన పాములపాడులో కర్నూలు - గుంటూరు ప్రధాన రహదారిపై వేగనిరోధకాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని ప్రజాసంఘాల నాయకులు షర్ఫుద్దిన్ అలి, స్వాములు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సూపరిన్‌డెంట్ దశరథరామయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ.. పాములపాడులోని కేజీ రోడ్డుపై, చెల్లిమిల్ల రోడ్డు, మిట్టకందాల రోడ్డుపై వేగనిరోధకాలను ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలోని 26 గ్రామాల నుంచి విద్యార్థులు, వృద్దులు, ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తుంటారని వివరించారు.

రహదారులను దాటే సమయంలో ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. వేగనిరోధకాలను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని చెప్పారు.

నేడు ఉచితంగా మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ

వెలుగోడు: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో ని బృందావన్ హైస్కూల్‌లో గురువారం ఉచితంగా మట్టి గణేష్‌లను పంపిణీ చేయనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఫయాజ్ అలిఖాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకులను ప్రదానం చేసి కాలుష్య నివారణకు తమవంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల తరపున మట్టి విగ్రహాలను పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

నేడు ప్రైవేటు పాఠశాలల బంద్

కోవెలకుంట్ల: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం కోవెలకుంట్లలో ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ప్రైవేటు పాఠశాలల మండల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డిపై దాడికి నిరసనగా బంద్ పాటిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థి సంఘాల దౌర్జన్యం అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో సెక్రటరీ సప్తగిరి నాగేశ్వర రెడ్డి, చిదానంద పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గురుస్వామి పాల్గొన్నారు.

కరుణించని వరుణుడు

● కమ్ముకుంటున్న కరువు ఛాయలు ● ఆవిరైన ఖరీఫ్ ఆశలు ● భారీగా తగ్గిన వరిసాగు


ఎండిపోయిన మినుము పంట


పాలేరువాగులో నిలిచిన నీటి ప్రవాహం

సంజామల: సంజామల మండలంలో వర్షం జాడ లేదు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. పచ్చని పొలాలతో కళకళలాడే పుడమి తల్లి బోసిపోయింది. ఖరీఫ్ పంటలపై రైతులు పెట్టుకున్న ఆశలు ఆవిరైయ్యాయి. సాగునీరు, వర్షం లేక పంట మొక్కలు ఎండుతున్నాయి.

మండల వ్యాప్తంగా ఖరీఫ్‌లో 4,031 హెక్టార్లలో పంటలు సాగు కావాల్సి ఉండగా 964 హెక్టార్లలో మాత్రమే సాగు చేశారు. 468 హెక్టార్లలో మినుము, 252 హెక్టార్లలో పత్తి, 96 హెక్టార్లలో మొక్కజొన్న, 32 హెక్టార్లలో కంది, 18 హెక్టార్లలో వేరుశనగ, 35 హెక్టార్లలో ఉల్లి సాగైంది. జూన్‌లో ఆశించిన వర్షాలు కురవడంతో రైతులు ఈ పంటలను సాగుచేశారు. జూలై, ఆగస్టు మాసాల్లో కనీస వర్షపాతం కూడా లేకపోవడంతో పంటలు ఎండిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నమోదు కాని సగటు వర్షపాతం

మండలంలో సగటు వర్షపాతం నమోదు కాలేదు. జూన్‌లో 116 మిల్లీమీటర్లు వర్షం కురవాల్సి ఉండగా 112 మిల్లీమీటర్లు కురిసింది. జూలైలో 137 మిల్లీమీటర్లకు కేవలం 8.6 మిల్లీమీటర్లు, ఆగస్టులో 136 మిల్లీమీటర్లకు గాను ఇప్పటి వరకు 34.6 మిల్లీమీటర్ల కురిసింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రబీ పంటలు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.

ప్రశ్నార్థకంగా సాగునీరు

వ్యవసాయ భూములకు సాగునీరందించే ఆయకట్టు అయిన పాలేరువాగు ఒట్టిపోయింది. 10 గ్రామాల ప్రజలు, రైతులకు సాగు, తాగునీరందిచే ఈ వాగు ప్రవహించకపోవడంతో సాగునీటి కష్టాలు మొదలయ్యాయి. వాగు పరివాహకంలో దాదాపు 3వేల హెక్టార్లలో సాగయ్యే వరి పంట సాగుకు నోచుకోలేదు. ఆగస్టు నాటికి ప్రవహించే ఎస్సార్బీసీలకు శ్రీశైలం రిజర్వాయరులో తగినంత నీరు లేకపోవడంతో నీరు విడుదల చేయలేదు. దీంతో బనగానపల్లె, కోవెలకుంట్ల సబ్ డివిజన్లలో వరిసాగు భారీగా తగ్గింది.

కరువు మండలంగా ప్రకటించండి



సంజామలను కరువు మండలంగా ప్రకటించాలి. ఖరీఫ్ పూర్తయి రబీ వస్తున్నా వర్షాలు కురవక కరవు పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఆదుకోకుంటే ఆత్మహత్యలు తప్పవు.

- సుబ్బారెడ్డి, సంజామల రైతు

వరినాట్లు వేయలేకపోయాం



వాగు పరివాహకంలో 5 ఎకరాల భూమి ఉంది.ఏటా ఈ పాటికి వరినాట్లు వేసేవాళ్లం. ఈ సంవత్సరం పాలేరు వాగు ప్రవహించక నాట్లు వేయలేకపోయాం.

- కుళ్లాయి, సంజామల రైతు

వరినారు ఎండిపోయింది



10 ఎకరాల్లో వరి పంటను సాగు చేసేందుకు నారు వేశాను. దానికి సాగునీరు అందక ఎండిపోయింది. పాలేరువాగులో ప్రవాహం నిలిచిపోయి ఇబ్బందులు పడుతు న్నాం. ఈ సారి వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది.

- దస్తగిరి, ఎగ్గోని రైతు

తపాలా ఉద్యోగుల సమ్మె విరమణ


మిఠాయిలు తినిపించుకుంటున్న తపాలా ఉద్యోగులు

బేతంచెర్ల: కేంద్రం తమ డిమాండ్లకు అంగీకరించడంతో సమ్మె విరమించినట్లు గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తెలిపారు. పే కమీషన్ ఆధారంగా జీతాలు ఇచ్చేందుకు కేంద్రం ఒప్పుకుందని చెప్పారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని కేంద్రం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మదనకృష్ణారెడ్డి, విజయ్‌కుమార్, రంగమ్మ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

'పందులు కనిపిస్తే కాల్చేస్తాం'

కోవెలకుంట్ల: పట్టణంలో పందులు సంచరిస్తే కాల్చి వేస్తామని ఈవో నూర్జావలి బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పందుల వల్ల మెదడు వాపు వస్తున్నందున పట్టణానికి దూరంగా వాటిని పెంచుకోవాలని సూచించారు.

పది విద్యార్థినికి

మెరిట్ స్కాలర్‌షిప్


సుమలతకు స్కాలర్‌షిప్ చెక్కు అందజేస్తున్న హెచ్‌ఎం సావిత్రి

బేతంచెర్ల: పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల పదివిద్యార్థిని సుమలతకు శ్రీరామ ఫైనాన్స్ కంపెనీ వారు మెరిట్ స్కాలర్‌షిప్ అందచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి మాట్లాడుతూ సుమలతను మిగతా విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి మధుమోహన్ రెడ్డి, సభ్యులు మాణిక్యంశెట్టి, పుల్లయ్యశెట్టి, సత్యనారాయణ పాల్గొన్నారు.

బేతంచెర్లలో వైద్య శిబిరం


శిబిరంలో మందులు తీసుకుంటున్న రోగులు

బేతంచెర్ల: కర్నూలు మైక్యూర్ హాస్పిటల్ సౌజన్యంతో స్థానిక లయన్స్‌క్లబ్ కార్యాలయంలో బుధవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఎస్ఐ తిరుపాలు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. కొంతమందికి ఎక్స్‌రే తీయించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్, ఎముకల సాంద్రత పరీక్షలను ఉచితంగా చేశారు. శిబిరంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉపేంద్ర, వలిబాషా, టెక్నీషియన్లు ఇర్ఫాన్, రవి, సతీష్ పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్ర పోస్టర్లు విడుదల


పోస్టర్లను విడుదల చేస్తున్న అనిల్‌కుమార్, ఏజెంట్లు

కొలిమిగుండ్ల: అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర పోస్టర్‌ను బుధవారం కొలిమిగుండ్లలో విడుదల చేశారు. అగ్రిగోల్డ్ కస్టమర్, ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్, కార్యదర్శి నాగ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాధితులు, ఏజెంట్ల సమావేశం బుధవారం స్థానిక లలితా సుందరేశ్వర స్వామి ఆలయంలో జరిగింది. మండలంలో సెప్టెంబర్ 11వ తేదీన సాయిబాబ ఆలయం వద్ద నుంచి అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్రను ప్రారంభిస్తామన్నారు.

ధార్మిక పరీక్షల్లో నెహ్రూ విద్యార్థిని ప్రతిభ


రుచితారెడ్డికి సర్టిఫికెట్ అందజేస్తున్న హరినాథ్ రెడ్డి

బనగానపల్లె: హిందూ ధర్మప్రచార పరిషత్, తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించిన సనాతన ధార్మిక పరీక్షల్లో తమ విద్యార్థిని రుచితా రెడ్డి ప్రతిభ చాటిందని స్కూల్ కరస్పాండెంట్ హరినాథ్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ నెల 21వ తేదీన కర్నూలు టీటీడీ కళ్యాణ మండపంలో రుచితారెడ్డి హిందూ ధర్మ ప్రచార పరిషత్తు కార్యదర్శి రామకృష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకుందని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కమల్ తేజారెడ్డి, డైరెక్టర్ రవితేజారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్కూటర్ ఢీ కొని బాలికకు గాయాలు


గాయపడిన బాలిక

బనగానపల్లె: పట్టణంలోని కొండపేటలోని భానముక్కల అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన షాహీన్ అనే చిన్నారి అంగన్‌వాడీ కేంద్రానికి వస్తుండగా టీవీఎస్ ఎక్సేల్ వాహనం ఢీ కొనడంతో చిన్నారికి గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన చిన్నారిని బనగానపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించగా డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి కాలు విరిగినట్లు నిర్ధారించారు. గాయపడిన బాలికను కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు వైద్యులు తెలిపారు.

'కార్మికులకు న్యాయం చేస్తాం'

కోవెలకుంట్ల: ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తించేందుకు కృషి చేస్తామని నూతన జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డిపల్లె ఓబయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ నిర్మాణ రంగంలో ఉన్న వారు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. భవన, రోడ్డు కార్మికులు, కార్పెంటర్లు, కొలిమి పనిచేసే వారు, ఉపాధి కార్మికులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

టంగుటూరికి ఘన నివాళి


ప్రకాశం పంతులుకు నివాళి అర్పిస్తున్న ఆదర్శ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు

కోవెలకుంట్ల: టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీనివాస యాదవ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో వ్యక్తిత్వ ప్రేరకుడు పోకల సుబ్బారెడ్డి మాట్లాడారు. తెలుగు ప్రజలు కీర్తిని సుసంపన్నం చేసిన వారిలో ప్రకాశం పంతులు ప్రముఖుడని చెప్పారు. ప్రతి ఒక్కరు ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓబులేసు, దస్తగిరి, ప్రభాకర్, విజయలక్ష్మిపాల్గొన్నారు.

బనగానపల్లెలో..

బనగానపల్లె: పట్టణంలోని సాయిసిద్ధార్థ జూనియర్ కళాశాలలో టంగుటూరి జయంతిని కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆంధ్రకేసరిగా ప్రకాశం పంతులు కీర్తిని గడించారన్నారు.

కార్యక్రమంలో కరస్పాండెంట్ మునిరామిరెడ్డి, డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

తీరనున్న కష్టాలు

త్వరలో మధ్యాహ్న భోజన పథకానికి గ్యాస్ కనెక్షన్లు

బనగానపల్లె: ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని మధ్యాహ్న భోజన పథకాన్ని 2003 లో ప్రారంభించింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. భోజనం వడ్డించే బాధ్యతను పొదుపు లక్ష్మి గ్రూపులకు అప్పగించారు. ప్రతి పాఠశాలకు వంట గదులు నిర్మించారే కాని గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయలేదు. దీంతో ఆరుబయటే వంట వండుతున్నారు.

ఆరుబయటే భోజనం తయారు

ప్రభుత్వం నిర్మించిన వంట గది సరిపోకపోవడంతో మండలంలోని 50 ప్రాథమిక, 10 ప్రాథమికోన్నత, 12 ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఆరుబయటనే వండుతున్నారు. ఆరుబయట వండుతుండడంతో వంట నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో వర్షానికి, గాలికి, వేసవిలో వేడిమికి వంట ఏజెన్సీ నిర్వాహకులు వంట వండాలంటే ఇబ్బందులు పడుతున్నారు. కట్టెలతో వంట చేయడం, దుమ్ము, ధూళి వచ్చి వంట పాత్రలపై పడుతుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వంట గ్యాస్ కనెక్షన్ల మంజూరు

ప్రభుత్వం ప్రతి వంట నిర్వాహక ఏజెన్సీకి ఒక్కో గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసింది. దీంతో మండలంలోని అన్ని వంట ఏజెన్సీలు గ్యాస్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకున్నాయి. త్వరలో కనెక్షన్లు మంజూరు చేయనున్నారు.


ఆరు బయటే వంట చేస్తున్న ఏజెన్సీ నిర్వాహకురాళ్లు

గ్యాస్ మంజూరుతో తీరనున్న కష్టాలు



గ్యాస్ మంజూరుతో కట్టెల పొయ్యి మీద కష్టాలు తీరనున్నాయి. ప్రభుత్వం గ్యాస్ మంజూరు చేయడం హర్షణీయం.

- జరీనా, వంట నిర్వాహకురాలు

58 మంది దరఖాస్తులు చేసుకున్నారు

వంట గ్యాస్ కనెక్షన్ల కోసం ఇప్పటి వరకు 58 మంది దరఖాస్తు చేసుకున్నారు. మిగిలిన ఏజెన్సీలు కూడా దరఖాస్తులు చేసుకుంటున్నాయి. త్వరలో గ్యాస్ కనెక్షన్లు మంజూ రు చేస్తాం.

- ఎంఈవో స్వరూప

సీఆర్పీకి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం చెక్కును ఎంఐఎస్ కోఆర్డినేటర్‌కు అందచేస్తున్న ఎస్టీయూ అధ్యక్షుడు శ్రీనివాసులు

కొలిమిగుండ్ల: ఎమ్మిగనూరు సీఆర్పీ రాజానందబాబుకు రూ.35,050 ఆర్థిక సాయం అందచేసినట్లు కొలిమిగుండ్ల మండల ఎస్టీయూ అధ్యక్షుడు శ్రీనివాసులు బుధవారం తెలిపారు. రాజానందబాబు అనారోగ్యంతో బాధపడుతుండడం, ఆయన వైద్యసేవల కోసం విరాళాలు సేకరించామన్నారు. బనగానపల్లె కంకర గుర్రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ టీవీఎస్ మూర్తి, కె రామచంద్రా రెడ్డి, రామకృష్ణ, మురళి, నాగేంద్రరావు రూ.20,050, కళాశాల విద్యార్థులందరూ కలిసి రూ.15వేలు మొత్తం రూ.35,050 ఆర్థిక సహాయం చేశారన్నారు. ఈ మొత్తాన్ని చెక్ రూపంలో ఎంఈవో శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో మొదటి విడతగా సీఆర్పీ రాజానంద బాబుకు అందచేయడానికి కొలిమిగుండ్ల ఎంఐఎస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర రాజుకు అప్పగించామని శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీ రాజేష్, ప్రసాద్, గురుమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జ్యోతిష్య పండితుడికి లెజండ్ ఆఫ్ ఇండియా అవార్డు

బనగానపల్లె: బనగానపల్లె పట్టణానికి చెందిన పరాశ ఆలయం జ్యోతిష్య పండితుడు కె వెంకటరాముడుకు గుంటూరు వినియోగదారుల సంఘం లెజండ్ ఆఫ్ ఇండియా అవార్డు ఇచ్చారు. అలాగే సామాజిక సేవలకు గుర్తింపుగా వెంకటరాముడుకు జ్ఞాపిక, సువర్ణ హస్తకంకణం, ప్రశంసాపత్రంతో సత్కరించారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

బనగానపల్లె: పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో వాసవీ క్లబ్ అధ్యక్షురాలు సుప్రజ మట్టి వినాయక విగ్రహాలను మహిళలకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ సెక్రటరీ శశికళ, ట్రెజరర్ వసంత, సభ్యులు లక్ష్మీ, విజయ, రాణి, పద్మావతి, సుశీలమ్మ, లక్ష్మీ,ఉష, శిరీషా, లత పాల్గొన్నారు.

'విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి '

అవుకు: మండలంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల నిర్వాహకులు తమ అనుమతి తీసుకోవాలని పోలీసులు తెలిపారు. 25వ తేదీన జరిగే వినాయక చవితి వేడుకలలో ఘర్షణకు పాల్పడకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. విగ్రహాల వద్ద ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్ర మే సౌండ్ బాక్స్‌లు వినియోగించుకోవాలన్నారు. రికార్డింగ్ డ్యాన్సులు నిషిద్ధమన్నారు. విగ్రహాల వద్ద అల్లర్లు జరిగితే కమిటీ సభ్యు లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. 27వ తేదీ నిమజ్జనం జరుగుతుందన్నారు.

రెండు కాలనీల ప్రజలకు ఇబ్బందులు


ఎస్సీ కాలనీలో నీరు నిల్వ ఉన్న దృశ్యం

బేతంచెర్ల: మండల పరిధిలోని యంబా యిలో ఎస్సీ కాలనీలు మాలపేట, మాదిగపేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన కాలువ ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు రాజు, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, వెంకటరాముడు, తిరుపాలు ఆరోపిస్తున్నారు. గతంలో ఉన్న కాలువ మీద నూతనంగా రూ.15 లక్షలతో కాలువ, రోడ్డు నిర్మాణం చేపట్టడంతో తమ కాలనీల్లో అంగన్‌వాడీ కేంద్రం వద్ద మురికినీరు నిల్వ ఉంటుందని, దీంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ కాలనీలకు చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతోనే తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆ కాలనీల ప్రజలు తెలిపారు. ఈ విషయాన్ని ఎంపీడీవో, బేతంచెర్ల ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, తమ ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఇరు కాలనీల వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చంద్రన్న బీమా పేదలకు ధీమా

డోన్(రూరల్): చంద్రన్న బీమా పథకం పేదలకు ధీమా అని వెంకటాపురం స ర్పంచ్ లక్ష్మీనారాయణ అన్నారు. గ్రామానికి చెందిన చిన్నరంగడు గుండెపోటుతో మృతిచెందారు. ఈ మేరకు చంద్రన్న బీమా పథకం కింద మృతుడి భార్య లక్ష్మీదేవికి బుధవారం తక్షణ సాయం కింద రూ.5వేలు అందజేశారు. వెలుగు సీసీ కోటేశ్వరమ్మ, చంద్రన్న బీమా కో-ఆర్డినేటర్ లక్ష్మీదేవి, బుక్‌కీపర్ మధు పాల్గొన్నారు.

డోన్ సినిమాలు

రాజా : జయ జానకినాయక
శ్రీరామ : నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర: ఆనందోబ్రహ్మ
శ్రీనివాస : ఫిదా

'మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠిద్దాం'



మట్టి వినాయకులను తయారు చేస్తున్న విద్యార్థులు

డోన్(రూరల్): మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిం చి పర్యావరణ పరిరక్షణకు పాటుపడదామని నలంద హైస్కూల్ కరస్పాండెంట్ హరిశంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని నలంద హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు.

నారాయణ స్కూల్‌లో:

పట్టణంలోని నారాయణ స్కూల్‌లో వినాయక చవితి ముందస్తు ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ఏజీఎం రామక్రిష్ణ, పాఠశాల సిబ్బంది నాగరాజు, రాధమ్మ, సౌజన్య పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రకేసరి ప్రకాశం జయంతి

ప్యాపిలి: ప్యాపిలి సరస్వతి శిశుమందిర్‌లో బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ చిన్నవయసులో నుంచే స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు విజయభాస్కర్‌రెడ్డి, ఆచార్యులు జయంతిలక్ష్మి, శ్రీను, స్వాతి, పార్వతి, రామాంజనేయులు, హుస్సేన్‌వలి, శైలజా పాల్గొన్నారు.

'పోలీసు అనుమతి తప్పనిసరి'

వెల్దుర్తి: వెల్దుర్తి పట్టణంతోపాటు మండలంలోని గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే వారు తప్పకుండా పోలీసు అనుమతి పొందాలని ఏఎస్ఐ ఇంద్రుడు అన్నారు. బుధవారం పట్టణంలోని పోలీసుస్టేషన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. పోలీసులు సూచించిన ప్రాంతాల్లోనే వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా విగ్రహాల వద్ద పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదన్నారు.

ప్యాపిలిలో గణేష్ వేడుకలు నిషేధం

ప్యాపిలి: ప్యాపిలిలో వినాయక చవితి వేడుకలను నిషేధించినట్లు ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు. బుధవారం ఆయన పోలీసుస్టేషన్‌లో విలేఖరులతో మాట్లాడారు. 2003వ సంవత్సరంలో వినాయక విగ్రహ నిమజ్జనం సందర్భంగా దళితులు, దళితేతరుల మధ్య జరిగిన సంఘటన కారణంగా ఎస్పీ గోపినాథ్‌జెట్టి ఆదేశాల మేరకు నిషేధించినట్లు తెలిపారు. అయితే ప్రజలు ఇళ్లలో చి న్న వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పండుగ జరుపుకోవచ్చన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

'పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు'

ప్యాపిలి: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు పశుసంవర్ధక శాఖ ఏడీ నారాయణస్వామి తెలిపారు. బుధవారం స్థానిక పశువైద్యశాలలో ఆయన వి లేఖరులతో మాట్లాడారు. 26నుంచి నెలరోజులపాటు ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. వైరస్ వల్ల సోకే ఈ వ్యాధి వల్ల పశువుల నాలుకలపై, కాళ్ల గిట్టల మధ్య పుండ్లు వస్తాయన్నారు. దీని వల్ల పశువులు మేత తినలేక ఇబ్బందులకు గురవుతాయన్నారు. కాబట్టి రైతులు తమ పశువులకు తప్పకుండా టీకాలు వేయించుకోవాలని సూచించారు.



నిర్మూలించేదెప్పుడు?

- డోన్‌లో పందుల స్వైరవిహారం
- ప్రకటనలకే పరిమితమైన మున్సిపల్ అధికారులు
- ప్రబలుతున్న అంటువ్యాధులు

డోన్: పట్టణంలో పందులు లేకుండా చేస్తాం. వాటి నిర్మూలనకు సత్వర చర్యలు తీసుకుంటాం. రెండు నెలల క్రితం మున్సిపల్ అధికారులు చెప్పిన మాటలివి. కానీ ఆ మాటలు కార్యరూపం దాల్చడం లేదు. ప్రకటనలకే పరిమితం కావడంతో.. పట్టణంలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. పందుల నిర్మూలన ప్రకటనలకే పరిమితైమంది. దీంతో పట్టణంలోని ఆయా కాలనీలు అంటువ్యాధుల బారిన పడుతున్నాయి. మండలంలో ఎక్కడ చూసినా పందులే దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా కొత్తపేట, తారకరామనగర్, ఇందిరానగర్, పాతపేట, సుందర్‌సింగ్‌కాలనీ, అయ్యప్పస్వామి గుడి ప్రాంతంలో పందుల బెడద ఎక్కువగా ఉంది. ప్రధాన రహదారి ఫ్లైఓవర్ వెంట పందులు తిష్టవేశాయి. బాలికల ఉన్నత పాఠశాల, యస్‌కెపి ఉన్నత పాఠశాల, పాతబస్టాండు చర్చి ప్రాంతాల్లోనూ పందులు స్వైరవిహారం చేస్తున్నాయి.

ప్రబలుతున్న అంటువ్యాధులు:

పట్టణంలో పందుల స్వైరవిహారంతో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. పలు కాలనీల్లో పందుల బెడద ఎక్కువ కావడంతో అంటువ్యాధులు విజృంభిస్తున్నాయి. ఆయా కాలనీల నుంచి వెలువడుతున్న దుర్వాసనతో ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారన్న విమర్శలున్నాయి.

పందుల నిర్మూలన ఎప్పుడు?:

పట్టణంలో పందుల నిర్మూలన ఎప్పుడన్నది సర్వత్రా చర్చగా మారింది. పట్టణంలో పందులు లేకుండా చూడాలని మున్సిపల్ శాఖ మంత్రి ఆదేశాలు ఇచ్చారు. అయితే డోన్‌లో మాత్రం మున్సిపల్ అధికారులు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. పందుల నిర్మూలన తూ.తూ.మంత్రంగా ఉంటోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పట్టణంలో పందుల నిర్మూలన ఎప్పుడనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పట్టణంలో పందులను పూర్తిగా నిర్మూలించేందుకు సదరు అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా టంగుటూరి ప్రకాశం జయంతి

డోన్(రూరల్): డోన్ పట్టణంలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతి వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని జ్యోతిస్టూడియో ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర వినియోగదారుల సంక్షేమ సంస్థ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రకాశం పంతులు జాతీయ ఉద్యమంలో సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా పోరాడారన్నారు. అంగ్లేయులకు ఎదురొడ్డి ఉద్యమాలను నిర్వహించారన్నారు. అలాగే ఆంధ్రకేసరిగా పేరొంది, ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు కర్నూలు రాజధానితో మొదటి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతిమిత్రమండలి సభ్యులు శ్రీను, ఎ.ఇ.నాగరాజు, రఫి, సోమన్నగౌడ్, ఉమేష్, శ్రీధర్, ఎర్రిస్వామి, విజయ్, మహేంద్ర, రంగారెడ్డి పాల్గొన్నారు.



ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

'బంద్‌కు సహకరించండి'

డోన్(రూరల్): డోన్ ప్రాంతంలో గురువారం ప్రైవేటు విద్యాసంస్థల బంద్ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని ప్రైవేటు స్కూల్స్ యాజమాన్య సంఘం కార్యదర్శి చంద్రశేఖర్, శ్రీసుధ విద్యాసంస్థల డైరెక్టర్ వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం శ్రీసుధ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. జీవనోపాధి కోసం ప్రైవేటు పాఠశాలలను ఏర్పాటు చేసుకొని నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ కష్టనష్టాలను భరిస్తున్న ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యంపై భౌతికదాడులు చేయడం ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో జరిగే సంఘటనలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలకు సహకరిస్తామని, కానీ భౌతిక దాడులకు దిగితే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రైవేటు స్కూల్స్ యాజమాన్య సంఘం ఉపాధ్యక్షుడు అక్బర్‌పాషా, కోశాధికారి వెంకటరామయ్య, సహాయ కార్యదర్శి హరిశంకర్, గీతాంజలి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ భరత్ పాల్గొన్నారు.



బంద్‌కు పిలుపునిస్తున్న ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం సభ్యులు

'మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ'



అవగాహన కల్పిస్తున్న కళాజాతా

డోన్(రూరల్): మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ బుధవారం డోన్ పట్టణంలో కళాజాతా బృందం ప్రజలకు అవగాహన కల్పించింది. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నారాయణ కళాజాత బృందం సభ్యులు పాటలు, ఆటలు, నాటకాల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమవుతుందన్నారు. ఈ బృందంలో రాంబాబు, వేణుబాబు, కురిమయ్య, హరిబాబు పాల్గొన్నారు.

సారా విక్రేత అరెస్టు

ప్యాపిలి: మండలంలోని నల్లబల్లి గ్రామంలో సారా విక్రయిస్తున్న నెట్టికంటయ్య అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ప్యాపిలి ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు. గ్రామంలో నాటుసారా అమ్మకాలు జరుగుతున్నాయన్న సమాచారం రావడంతో తమ సిబ్బందితో దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో సారా విక్రయిస్తున్న నెట్టికంటయ్యను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 10లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేతనాల చెల్లింపు తప్పనిసరి

డోన్(రూరల్): ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలు ఎటువంటి ఆందోళనలు చెందవద్దని, చేసిన పనికి తప్పకుండా వేతనం చెల్లించడం జరుగుతుందని డోన్ ఎంపీడీవో క్యాథరిన్ అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీకి ఉపాధి హామీ పథకం కింద పని కల్పించాలన్నారు. కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందని ఆందోళన చెందవద్దన్నారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం ఏపీవో మద్దిశ్వరమ్మ, టెక్నికల్ అసిస్టెంట్లు రాజశేఖర్, మహేష్, శైలజ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
కర్నూలు సిటీ
కర్నూలు ● గురువారం 24 ఆగస్టు 2017

హ్యాండ్‌బాల్ బాలికల విజేత నంద్యాల ఎస్‌డీఆర్

కర్నూలు(స్పోర్ట్స్): జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన బాలికల హ్యాండ్‌బాల్‌లో ప్రథమ స్థానం నంద్యాల ఎస్‌డీఆర్ పాఠశాల ద్వితీయ స్థానం మాంటిస్సోరి పాఠశాల ఏ.క్యాంప్ తృతీయ స్థానం డీన్ కేజీబీవీ పాఠశాల జట్టు నిలిచాయి. విజేతలకు ఈనెల 29న బహుమతులందజేస్తారు.

మన ఆరోగ్యం మన చేతుల్లో

● శుభ్రతతోనే దోమల నివారణ ● జేవీవీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మారెడ్డి

కర్నూలు(కార్పొరేషన్): మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని జన విజ్ఞాన వేదిక (జేవీవీ) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం నగర పాలక సంస్థ సమావేశ భవనంలో 'దోమల నివారణ, వాటి వల్ల సంభవించే వ్యాధులు' అన్న అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ హరినాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యమవుతుందన్నారు. మురుగు కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా నీరు కిందికి ప్రవహించేలా చూసుకోవాలన్నారు. దోమలతో పాటు లార్వా నిర్మూలించేందుకు మురుగు కాల్వలు, మురుగునీటి కుంటల్లో వేస్ట్ ఆయిల్, ఆయిల్‌మట్టి వేయాలని సూచించారు. ఇళ్లలోని నిల్వ నీటిలో మూతలు ఏర్పాటు చేసుకోవాలని డాక్టర్ బ్రహ్మారెడ్డి సూచించారు. ఇళ్లలో కిటికీలకు మెష్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మురికి వాడల్లో నివసించే ప్రజలు తప్పనిసరిగా దోమతెరలు వాడాలన్నారు. వాటిని కొనడానికి ఆర్థిక స్థోమత లేనివారు పాత చీరలతో దోమతెరలు తయారు చేసుకోవాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బ్రహ్మారెడ్డి

మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఆరుబయట మలవిసర్జన చేయరాదన్నారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించు కోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషన్ రమణారెడ్డి, డిప్యూటీ కమిషనర్ పాండురంగ, ఆరోగ్య అధికారి వీరశేఖర్, సీనియర్ ఎంటలమాలజిస్ట్ ఖాజామొహిద్దీన్, పొదుపు సంఘాల మహిళలు, పట్టణ సమాఖ్యల మహిళలు పాల్గొన్నారు.

గో సంరక్షణ చట్టాలు కఠినంగా అమలు చేయాలి

శివసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

కర్నూలు(న్యూసిటీ): రాష్ట్ర వ్యాప్తంగా గోసంరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలని శివసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కే. రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నగరంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ గో సంరక్షణ శాలలో గోమాత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో 'గో సంరక్షణ చట్టాలను తెలుసుకుందాం... గోవులను రక్షించుకుందాం' అనే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతి రోజు దేశవ్యాప్తంగా గోవులు నిత్యం వేల సంఖ్యలో వధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోవులను సంరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సి.శ్రీకాంత్, పురుషోత్తం, పవన్ కుమార్, అనిల్, విశ్వనాథ్ నాయుడు, గోవిందరాజులు, పవన్, ఆనంద్, కిరణ్‌సింగ్, నాగరాజు, నరేష్, మనోహర్ పాల్గొన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న శివసేన నాయకులు

సీ.క్యాంప్ రైతు బజార్

బుధవారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	30
వంకాయ	30-34
బెండ	12
పచ్చిమిర్చి	16-20
కాకర	16
బీర	12
క్యాలీఫ్లవర్	30
క్యారెట్	60
క్యాబేజీ	24
బీన్స్	56
దొండ	10
ఆలు	20
ఉల్లి	16-20
చౌలేకాయలు	16
సొరకాయ	10
బుడంకాయ	14
దోసకాయ	12
చిక్కుడు	34
బీట్‌రూట్	36
ముల్లంగి	18
సీమవంకాయ	30
మునగ(1)	3
నిమ్మ(1)	2.00
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

'ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి'

కర్నూలు(హాస్పిటల్): మహిళలు, చిన్నారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లోక్ అదాలత్ జడ్జి సోమశేఖర్ తెలిపారు. ఈ మేరకు పీమేల్ ట్రైనింగ్ సెంటర్‌లో బుధవారం నేస్తం పాజిటివ్ నెట్‌వర్క్, విహాన్ కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ కార్యక్రమం కింద హెచ్ఐవీ, ఎయిడ్స్ బాధిత పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా అడిషినల్ డీఎంఅండ్‌హెచ్‌వో దేవసాగర్, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ పీడీ జుబేదాబేగం పాల్గొన్నారు. చిన్నపిల్లలకు, మహిళలకు ఉండే చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. పిల్లలు, పేదవారు, మహిళలకు ఉచిత న్యాయ సహాయం చేస్తామని జడ్జి చెప్పారు. పీడీ జుబేదాబేగం మాట్లాడుతూ ఈఆర్‌టీ మందులు, పౌష్టికాహారం తీసుకోవటం వల్ల హెచ్ఐవీ, ఎయిడ్స్ బాధితుల జీవితకాలం పెంచవచ్చని అడిషినల్ డీఎం అండ్ హెచ్‌వో విద్యాసాగర్ చెప్పారు.



మాట్లాడుతున్న జిల్లా జడ్జి సోమశేఖర్

ఈ కార్యక్రమంలో నేస్తం నెట్‌వర్క్ అధ్యక్షురాలు సుధారాణి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి అలీహైదర్ పాల్గొన్నారు.

'పెండింగ్ ఫీజులు, వేతనాలు విడుదల చేయాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్): రాయలసీమ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు సంబంధించిన ఫీజులు, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాయలసీమ విశ్వవిద్యాలయం ప్రధాన ముఖద్వారం వరకు ర్యాలీగా వచ్చి విద్యార్థులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.మహేంద్ర, సుబ్బరాయుడు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజులు, ఉపకార వేతనాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేసేంతవరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, ఆంజనేయులు, సహాయ కార్యదర్శి విష్ణువర్ధన్, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.



ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

ప్రభుత్వ ఆసుపత్రి పెయింగ్ బ్లాక్ తనిఖీ

కర్నూలు(హాస్పిటల్): సర్వజన వైద్యశాల పెయింగ్ బ్లాక్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నిర్వహణ తీరు సక్రమంగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పెయింగ్‌బ్లాక్‌ను రోగులకు ఉపయోగపడేలా నిర్వహించడం గురించి ప్రణాళిక ఉన్నదని, దాన్ని పాటించాలని అన్నారు. ఆయన వెంట సీఎస్ఆర్ఎంవో డాక్టర్ శ్రీరాములు, డిప్యూటీ సూపరింటెండెంట్ నరసింహులు, ఎన్టీఆర్ వైద్య సేవ కో-ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, మేనేజర్ భానుకుమార్ పాల్గొన్నారు.

'సుప్రీం కోర్టు తీర్పు చరిత్రలో నిలిచిపోతుంది'

కర్నూలు(రూరల్): తలాక్ పై సుప్రీం కోర్టు ఇచ్చిన సంచలనాత్మక తీర్పు చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందని రాయలసీమ మహిళా సంఘ్ అధ్యక్షురాలు జె.శకుంతల అన్నారు. బుధవారం నగరంలోని పంప్ హౌస్ కొట్టాల ముస్లిం మహిళలతో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుతో ముస్లిం మహిళలకు నిజమైన స్వాతంత్య్రం వచ్చినట్లయిందన్నారు. రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించినా వాటిని అమలుపర్చడంలో రాజకీయ పార్టీలు జాప్యం చేస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో రాయలసీమ మహిళా సంఘ్ మహిళా న్యాయవాదులు మాధవీ, రాజ్యలక్ష్మి, సువర్ణకుమారి పాల్గొన్నారు.


స్వీట్లు పంచుతున్న మహిళా సంఘ్ నాయకులు

మార్కెట్లోకి కొత్త రిఫ్రిజిరేటర్

కర్నూలు(న్యూసిటీ): సరికొత్త మోడల్ రిఫ్రిజిరేటర్ ప్రెష్‌ఫుల్ మార్కెట్లోకి విడుదల చేశారు. బుధవారం స్థానిక బైరెడ్డి కాంప్లెక్స్‌లోని డీబీ ఎలక్ట్రానిక్స్ షోరూంలో కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ రవితేజ, షోరూం పార్టనర్ దిలీప్‌రెడ్డి రిఫ్రిజిరేటర్‌ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అందరికి అందుబాటులో ఉండేలా ఇది తయారైందని అన్నారు. ఏకధాటిగా 12 గంటల పాటు కూరగాయలు, పదార్థాలు తాజాగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సేల్స్ ఆఫీసర్ సుధాకర్, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	101	30	248	171
బెంగళూరు	31	30	195	175
చెన్నై	0	50	61	29
విజయవాడ	0	0	240	151

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

మల్లన్నసేవలో దివ్యదర్శనం భక్తులు

శ్రీశైలం: శ్రీశైలమహాపుణ్యక్షేత్రాన్ని కడప జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలానికి చెందిన దివ్యదర్శన భక్తులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సదరు భక్తులు భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. స్వామిఅమ్మవార్ల సేవార్థం వచ్చిన దివ్యదర్శన భక్తబృందానికి దేవస్థానం అధికారులు ప్రధాన గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనాలు ముగిశాక ఆలయప్రాంగణంలో వేదపండితులు సంప్రదాయబద్ధంగా వేదాశీర్వచనం వల్లించగా అధికారులు స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, విభూతి, కుంకుమ, కైలాసకంకణాలు అందజేసి సత్కరించారు.

'యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి'

కర్నూలు(కార్పొరేషన్): యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పథకాలపై దృష్టి సారించాలని యువ పారిశ్రామిక వేత్త టీజీ భరత్ అన్నారు. బుధవారం నగరంలోని నందికొట్కూరు రోడ్డులో నిరుద్యోగ యువకులు ఏర్పాటు చేసుకున్న ధాబాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ యువకులు స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకొని మరి కొందరికి ఉపాధి కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధాబా నిర్వాహకుడు సింగారం అర్జున్, వేముల మంజు, తిరుపాల్, ఇమ్రాన్, ప్రభాస్ ఫ్యాన్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.


ధాబాను ప్రారంభిస్తున్న మంత్రి టీజీ భరత్

27న ఓపెన్ చెస్ టోర్నమెంట్

కర్నూలు(రూరల్): కర్నూలు జిల్లా చదరంగం సంఘం ఆధ్వర్యంలో ప్రైజ్‌మనీ ఓపెన్ చెస్ టోర్నమెంట్ ఈ నెల 27న నిర్వహించనున్నట్లు ఆ సంఘం చైర్మన్ సత్యనారాయణరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు నగరంలోని కిడ్స్‌వరల్డ్ చెస్ అకాడమీలో ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతున్నట్లు చెప్పారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు రూ.1000, రూ. 600, రూ. 500 బహుమతి అందజేస్తామన్నారు. మొత్తం 15 స్థానాలకు ప్రైజ్‌మనీ ఇవ్వనున్నట్లు చెప్పారు. వివరాలకు 9951800650కు సంప్రదించాలన్నారు.

చత్రిభాగ్ సమస్యల లోగిలి

● ఇరుకు సందులతో ఇక్కట్లు ● కంపుకొడుతున్న కాలువలు
● ఇళ్లలోకి వస్తున్న పంది కొక్కులు ● మంచినీరు కలుషితం ● రోగాల బారిన ప్రజలు

కర్నూలు(కార్పొరేషన్): పాత నగరంలోని 34వ వార్డు చత్రిభాగ్‌లో సమస్యలు తాండవిస్తున్నాయి. రహదారులు మూసుకుపోయి ఇరుకు సందులయ్యాయి. ఇరుకు సందుల్లో ఇళ్ల ఎదుట వున్న మురుగు కాలువలు కంపు కొడుతున్నాయి. కాలనీలో దశాబ్దాల కింద నిర్మించిన డ్రైనేజీ కాలువలు శిథిలావస్థలో ఉన్నాయి. ఇళ్లలోని మరుగుదొడ్ల పైపులను నేరుగా కాలువల్లోకి కలుపడంతో కంపు కొడుతున్నాయి.

పడకేసిన పారిశుధ్యం

కాలనీలో పారిశుధ్యం పడకేసింది. ఇంటింటి చెత్తసేకరణ వార్డు పరిధిలో అమలు కావడం లేదు. మురుగు కాలువలు నెలల తరబడి శుభ్రం చెయ్యడం లేదు. చెత్తకుండీలు లేకపోవడంతో రోడ్లపైన దుర్వాసన వస్తోంది. వీటన్నిటి వల్ల రాత్రిపూట పంది కొక్కులు ఇళ్లలోకి వస్తున్నాయి. మంచినీటి పైపులను మురుగు కాలువల్లో నిర్మించడంతో లీకేజీ కారణంగా నీరు కలుషితమవుతోంది. పైగా ఇవి 50 సంవత్సరాల క్రితం నిర్మించిన పైపులు. 2009 నాటి వరదలతో శిథిలమైపోయాయి. కొళాయి నీటి సరఫరా నిలిచిపోగానే కాలువల్లోని మురుగునీరు పైపుల్లో చేరుతోంది. దీంతో మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధుల బారిన పడుతున్నారు.

పట్టించుకోని ప్రజాప్రతినిధులు

ఈ సమస్యలను ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో తప్ప తమ కాలనీవైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. పన్ను వసూలు చేసుకోవడంలో ఉన్న సమస్యల పరిష్కారంలో లేదని అంటున్నారు.



ఇరుకు సందులుగా మారిన వీధులు

కాలువలు శుభ్రం చెయ్యడం లేదు

వారాల తరబడి మురుగుకాలువలు శుభ్రం చెయ్యడం లేదు. ఇంటింట చెత్త సేకరించడం లేదు. చెత్తకుండీలు ఏర్పాటు చేయలేదు. వీటితో అంటువ్యాధులు వస్తున్నాయి. అధికారులు స్పందించి వెంటనే పారిశుధ్య పనులు చేపట్టాలి.

\- కుషీద్ బీ (కాలనీవాసి)





పందికొక్కులు ఇళ్లలోకి వస్తున్నాయి:

కాలనీలో అపరిశుభ్రత వల్ల పంది కొక్కులు తిరుగతున్నాయి. రాత్రిపూట ఇళ్లలోకి వస్తున్నాయి. ఇంట్లో నిద్రపోనీయకుండా చేస్తున్నాయి. డ్రైనేజీ సౌకర్యం కల్పించమని అధికారులను అనేకసార్లు విన్నవించాం. అయినా వాళ్లు పట్టించుకోలేదు.

\- ముంతాజ్ బేగం (కాలనీవాసి)

కలుషిత నీరు సరఫరా

కుళాయిల్లోకి కలుషిత నీరు వస్తోంది. పైపుల లీకేజీ అవుతున్నాయి. అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు. వీధి లైట్లు వెలగడం లేదు. దోమల వల్ల అంటువ్యాధులు వస్తున్నాయి. ఫాగింగ్ చేయ్యడం లేదు.

\- రఫిక్ (కాలనీవాసి)





మురుగు నీటితో ప్రబలుతున్న అంటువ్యాధులు

మురుగు కాలువలు దుర్గంధభరితంగా వున్నాయి. దీంతో రాత్రి పూట దోమలు పెరిగిపోయాయి. అంటువ్యాధులతో అల్లాడుతున్నాం. వీధి లైట్లు వెలగడం లేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

\- అస్లాంబాషా (కాలనీవాసి)

క్రీడా విజేతలు వీరే..



బాస్కెట్‌బాల్ విజేతలతో డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి

కర్నూలు(స్పోర్ట్స్): జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో బుధవారం నిర్వహించిన వివిధ క్రీడాంశాల్లో అంతర్ పాఠశాలల బాలబాలికల విజేతల ఫలితాలను డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి ప్రకటించారు.

బాస్కెట్ బాల్ విజేత - రిడ్జ్ పాఠశాల

అంతర్ పాఠశాలల బాలుర బాస్కెట్‌బాల్‌లో ప్రథమస్థానం రిడ్జ్ పాఠశాల ద్వితీయ స్థానం అధీనా పాఠశాల తృతీయ స్థానం మాంటిస్సోరి పాఠశాల ఏ.క్యాంప్ జట్లు విజేతగా నిలిచాయి.

హాకీ క్రీడలో

ప్రథమస్థానం కేశవరెడ్డి పాఠశాల నెరవాడ, ద్వితీయ స్థానం మున్సిపల్ మెయిన్ హెచ్ఎస్, కర్నూలు, తృతీయ స్థానం జడ్పీహెచ్‌ఎస్ తెర్నెకల్ జట్లు వరుస స్థానాలు సాధించాయి.

బాస్కెట్‌బాల్ విభాగంలో..

బాలికల విభాగంలో ప్రథమ స్థానం సెయింట్ జోసఫ్ పాఠశాల ఎన్‌ఆర్‌పేట, ద్వితీయ స్థానం, ఎస్‌డీఆర్ పాఠ శాల నంద్యాల జట్లు నిలిచాయి.

ఖో-ఖో బాలికల విజేత

జడ్పీహెచ్‌ఎస్ బలపనూరు బాలికల జట్టు ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం కేజీబీవీ ఓర్వకల్లు జట్టు ద్వితీయ, మాంటిస్సోరి పాఠశాల ఏ.క్యాంప్ జట్లు తృతీయస్థానంలో నిలిచాయి.

వాలీబాల్ క్రీడల్లో..

ప్రథమ స్థానం జడ్పీహెచ్‌ఎస్ పడిదెంపాడు, ద్వితీయ స్థానం రవీంద్ర వెంకాయపల్లె, తృతీయ స్థానం జడ్పీహెచ్‌ఎస్ శరీన్ నగర్ జట్లు నిలిచాయి.

స్విమ్మింగ్ విజేతలు వరుసగా..

అండర్ 15 విభాగంలో బాలుర 50 మీటర్ల ఫ్రీస్టైయిల్‌లో ప్రథమ స్థానం ఆర్.హేమంత్ కుమార్, ద్వితీయ స్థానం ఏ.వీణా అనిరుధ్, తృతీయస్థానం వీ.గౌతం సాధించారు.

50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్: ఆర్.హేమంత్ కుమార్, ఏ.వీణా అనిరుధ్ , గౌతం వీరంతా మాంటిస్సోరి పాఠశాల స్విమ్మర్లు వరుస స్థానాలు సాధించారు.

50 మీటర్ల బట్టర్ ఫ్లయ్ అంశంలో: హేమంత్ కుమార్, వీణాఅనిరుధ్, గౌతం వరుస స్థానాలు సాధించారు.

50 మీట్ల బెస్ట్ స్ట్రోక్‌లో: హేమంత్, గౌతం, విఘ్నేశ్వరరెడ్డి వరుసస్థానాలు సాధించారు.

200 మీటర్ల మిడ్లె రివేల్: హేమంత్ కుమార్, గౌతం, విఘ్నేశ్వరరెడ్డి

బాలికల విభాగంలో..

50 మీటర్ల ఫ్రీస్టైయిల్‌లో: యోగిత, అఖిల, లోహిత వరుస స్థానాలు సాధించారు.

50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో: యోగిత, అఖిల, లోహిత

50 మీటర్ల బట్టర్ ఫ్లైలో: యోగిత, అఖిల, లోహిత వరుస స్థానాలు సాధించారు.

ఘనంగా ప్రకాశం పంతులు జయంతి

కర్నూలు(న్యూసిటీ): ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి వేడుకలను నగరంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక తెలుగుతల్లి విగ్రహం వద్ద కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షుడు, పోస్టల్ శాఖ కర్నూలు డివిజన్ సూపరింటెండెంట్ కేవీ.సుబ్బారావు, ఉపాధ్యక్షుడు సండేల్ చంద్రశేఖర్ అధ్యక్షతన ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం పంతులు మార్గదర్శకత్వాన్ని నాయకులు, ప్రజలు స్వీకరించాలని అన్నారు. బ్రాహ్మణ సంఘం సమన్వయకర్త పలుకూరు రాఘవయ్య, కోశాధికారి రాధాకృష్ణ, కళ్ళే వేణుగోపాల్‌శర్మ, తపాలా శాఖ ఎస్పీలు నాగానాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశం పంతులుకు నివాళి అర్పిస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్ సుబ్బారావు, కల్కూర చంద్రశేఖర్

లయన్స్‌క్లబ్ అడుగుజాడల్లో

కర్నూలు(న్యూసిటీ): స్వాతంత్ర్యోద్యమంలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిన ఆంధ్రకేసరిని అడుగుజాడగా తీసుకోవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ అన్నారు. టంగుటూరి 146 జయంతి వేడుకల సందర్భంగా నైస్ కంప్యూటర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కర్నూలును రాజధానిగా చేయడంలో ప్రముఖ పాత్రపోషించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నైస్‌స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు నాగలక్ష్మి పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో

కర్నూలు(సీ.క్యాంప్): జాతీయోద్యమంలో సైమన్ కమీషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీ గుండుకు ఎదురుగా నిలిచిన వీరుడు టంగుటూరి ప్రకాశం పంతులని బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు అన్నారు. బుధవారం స్థానిక బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం పంతులు జయంతికి రాష్ట్ర పండుగగా జరపాలని జీవోఎంఎస్ 113 ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమరసింహారెడ్డి, పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ సుబ్బారావు, టీడీపీ నాయకులు తిమ్మారెడ్డి, సముద్రాల శ్రీదేవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా ఆంధ్రకేసరి

కర్నూలు(రాజ్‌విహార్): స్వాతంత్ర్య పోరాటంలో సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా ఆంధ్రకేసరి ప్రకాశం పోరాడారని డీసీసీ అధ్యక్షుడు పి.లక్ష్మీరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో కేసరి 145 జయంతి సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకేపోగు వెంకటస్వామి, సర్దార్ బుచ్చిబాబు, అశోకరత్నం శ్రీనివాసరెడ్డి, షబ్బీర్, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.



డీసీసీ కార్యాలయంలో ప్రకాశం పంతులుకు నివాళి అర్పిస్తున్న నాయకులు









కేశవరెడ్డి పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న టీజీ భరత్, మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న సాయికృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు, విగ్రహాలు పంపిణీ చేస్తున్న శ్రీనివాస ఏజెన్సీస్

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

కర్నూలు(కార్పొరేషన్): వినాయక చవితి పండుగ సందర్భంగా వర్షం కోసం ప్రతి ఒక్కరూ వినాయకుడిని పూజించాలని టీజీబీ యూత్ అధ్యక్షుడు టీజీ భరత్ కోరారు. బుధవారం టీజీబీ యూత్ ఆధ్వర్యంలో నగరంలోని సంకల్‌బాగ్, ప్రకాశ్‌నగర్, చిన్నమ్మవారిశాల తదితర ప్రాంతాల్లో మట్టి వినాయక విగ్రహాలను ఆయన ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఊహ తెలిసినప్పటి నుంచి నగరంలో ఇలాంటి వార్షభావ పరిస్థితులు, మంచినీటి సమస్య చూడలేదన్నారు. ఈ ఏడాది నగరంలో 2 వేల మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జూటూరు గోపాలయ్య, తిరుపాలు బాబు, రవీంద్ర రత్నప్రసాద్, మంజుల పాల్గొన్నారు.

రవీంద్ర మహిళా కళాశాల ఆధ్వర్యంలో...

కర్నూలు(ఎడ్యుకేషన్): రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమల తయారీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్ మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. వైస్ చైర్మన్ వంశీధర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని ఆదర్శంగా నిలవాలన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే సతీష్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ శ్రీదేవి పాల్గొన్నారు.

కేశవరెడ్డి విద్యాసంస్థలో..

కేశవరెడ్డి విద్యాసంస్థల్లోని అన్ని ప్రాంగణాల్లో బుధవారం విద్యార్థులు మనదేశ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా వినాయకచవితి వేడుకలను ఘనం గా నిర్వహించారు. వినాయక చవితి పండుగ విశిష్టత ను, జన్మవృత్తాంతం గురించి విద్యార్థులకు ఉపాధ్యాయు లు వివరించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.భరత్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డీన్ మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని సూచించారు. అంతకుముందు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

నారాయణ పాఠశాలల్లో..

పాతనగరంలోని నారాయణ పాఠశాలలో బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసి పూజించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డీన్ కిషోర్ కుమార్‌రెడ్డి, డీన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఇన్‌చార్జి మాధవీ, ఏవో కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

సెయింట్ లూడ్స్ పాఠశాలలో..

మాధవీ నగర్‌లోని సెయింట్ లూడ్స్ పాఠశాలలో బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వినాయక విగ్రహాలను మట్టితో తయారు చేసి పూజించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జోజమ్మ మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేరీ షర్మిలా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





రవీంద్ర మహిళా కళాశాలలో, నారాయణ పాఠశాలలో వినాయక చవితి వేడుకలు

నేడు వివేకానంద స్టడీ సర్కిల్‌లో..

జి.పుల్లారెడ్డి కళాశాలలోని వివేకానంద స్టడీ సర్కిల్ విద్యార్థులు వినాయకఘాట్ వద్ద మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను విక్రయిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాసులురెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు మట్టి విగ్రహాల విక్రయాలు ప్రారంభం అవుతాయన్నారు. ఒక్కో విగ్రహం ధర రూ. 10 నుంచి రూ. 20 వరకు ఉంటుందని కళాశాల చైర్మన్ పి.సుబ్బారెడ్డి, సంచాలకులు డాక్టర్ పి. జయరామిరెడ్డి తెలిపారు.

సాయికృష్ణ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో..

కర్నూలు(న్యూసిటీ): మట్టి వినాయకులతోనే కాలుష్య నివారణ సాధ్యమని సాయికృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రోసిరెడ్డి తెలిపారు. బుధవారం కళాశాల ఆవరణలో మహాలక్ష్మినగర్ కాలనీ వాసులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అకడమిక్ అడ్మిన్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీనివాస ఏజెన్సీస్, గోదావరి పాలిమర్స్ ఆధ్వర్యంలో..

కర్నూలు(రూరల్): పాతబస్టాండ్ వద్ద శ్రీవాసవి ఏజెన్సీస్, గోదావరి పాలిమర్స్ ఆధ్వర్యంలో బుధవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిషనరీ మర్చంట్స్ గౌరవాధ్యక్షుడు భాస్కర్ బాబు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా నగర ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో శేషఫణి, రత్నప్రసాద్, ధీరేంద్రనాథ్, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్): విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కేవీ సుబ్బారెడ్డి కళాశాల చైర్మన్ కే.అశోక్‌వర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం దూపాడులోని కేవీ సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కే.అశోక్‌వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ విలువైన సమయాన్ని చదువుపై దృష్టి పెడితే నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా క్రమశిక్షణ సమయపాలన భాషాభివృద్ధిని అలవర్చుకోవాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న పథకాలను, సౌకర్యాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు డాక్టర్ హరీష్‌కృష్ణ, కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్ఎండీ గౌస్, డాక్టర్ హెచ్.అంజనప్ప, డాక్టర్ వి.సుబ్బారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ టీ.శేషాద్రి కిరణ్, దౌలత్ అహ్మద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ అశోక్‌వర్ధన్‌రెడ్డి

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా హనుమంతరెడ్డి

కల్లూరు: భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా అక్కిమి హనుమంతరెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు హరీష్‌బాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా హనుమంతరెడ్డిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో ఈయన ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. కాటసాని రాంభూపాల్ రెడ్డికి ముఖ్య అనుచరుడుగా ఉంటూ బీజేపీలో క్రియాశీలంగా పనిచేస్తున్నారు. హనుమంతరెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిరాజవర్మ, బీవీ సుబ్బారెడ్డి, రమేష్, కాశీ, భరత్, దుర్గ, నాని పాల్గొన్నారు.



హనుమంతరెడ్డికి ఎన్నిక పత్రం ఇస్తున్న హరీష్‌బాబు



బహుమతులు ఇస్తున్న లింగేశ్వరరెడ్డి

నారాయణలో ఘనంగా ఫ్రెషర్స్‌డే

కర్నూలు(ఎడ్యుకేషన్): నన్నూరు సమీపంలోని నారాయణ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ పి.లింగేశ్వరరెడ్డి హాజరై ప్రసంగించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఆయన బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ పి.సూర్య కుమారి, ప్రిన్సిపాల్స్ సాంబ శివరెడ్డి, హవిలా, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు

సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు సన్మానం

కర్నూలు(స్పోర్ట్స్): ఇటీవల నెల్లూరులో జరిగిన జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతలుగా నిలిచిన కర్నూలు క్రీడాకారులకు డీఎస్ఏ స్టేడియంలో సన్మానం, అభినందన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం అధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, హాజరయి విజేతలను అభినందించారు. జిల్లా క్రీడాకారులు ఏడుగురు బంగారు పతకాలు, 2 కాంస్య పతకాలు సాధించడం విశేషమని అతిథులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం కార్యదర్శి గంగాధర్, కోచ్ విజయ్, సీనియర్ క్రీడాకారులు జావేద్, రవి, డేవిడ్, డీఎస్ఏ సిబ్బంది శేషఫణి పాల్గొన్నారు.

వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోండి: ఎస్ఐ

ఓర్వకల్లు: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్ర వారం జరిగే వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ చంద్రబాబునా యుడు కోరారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు పోలీ సుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలు శాంతియుతంగా పండుగను జరుపుకో వాలన్నారు.

అధ్వానంగా యాపర్లపాడు రహదారి

• ఇబ్బందుల్లో ప్రజలు
• పట్టించుకోని అధికారులు


గుంతలమయమైన యాపర్లపాడు రహదారి

కల్లూరు: మండలంలోని యాపర్లపాడు రహదారి అధ్వానంగా తయారైంది. దీంతో ఈ రహదారిపై ప్రయాణించడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కర్నూలు- బెం గళూరు జాతీయ రహదారి ఉల్లిందకొండ నుంచి యాపర్లపాడు గ్రామంలోకి దాదాపు 4 కి.మీలు రోడ్డు 30 సంవత్సరాల క్రితం వే శారు. ఈ రహదారి కొండ ప్రాంతం కావడం మలుపులతో గుంతలమయంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొం టు న్నారు. రోడ్డు వేయాలని గ్రామస్థులు అధికా రులకు విన్నవించినా ఫలితంలేదని గ్రామ స్థులు వాపోతున్నారు. గత జన్మ భూమి కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్-2 ఆధ్వర్యంలో అధికారులు వెళ్లగా రోడ్డు వేయనిదే గ్రా మంలో సమావేశం జరగనివ్వ మని ఎద్దుల బండ్లు రోడ్డుకి అడ్డం పెట్టి నిరసన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తారురోడ్డు వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రోడ్డును బాగు చేయండి



రోడ్డు గుంతలమయంగా మారడంతో ఇబ్బంది పడు తున్నాం. వర్షం వస్తే గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు వేయాలి.
- మహేశ్వరరెడ్డి, సర్పంచ్

108 అంబులెన్స్ ఊళ్లోకి రాదు



రోడ్డు అధ్వానంగా ఉండడంతో 108 అంబులెన్స్ గ్రామం లోకి రావడం లేదు. ఉల్లిందకొండ వరకు మేము వెళితే అక్కడి నుంచి అంబులెన్స్‌లో నగరానికి చేరుకోవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలి.
- రంగన్న, మాజీ సర్పంచ్

సీపీఎం ఆధ్వర్యంలో జీపు జాతా ప్రారంభం


జీపుజాతాలో ప్రసంగిస్తున్న సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి

కల్లూరు: జిల్లాలో రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్క రించాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం మండల కార్య దర్శి కె.వెంకటరాముడు అధ్యక్షతన ఉల్లింద కొండలో చేపట్టే జీపుజాతా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల పాలనలో కార్పొరేట్లకు అచ్చేదిన్-రైతు లకు చచ్చేదిన్ అని ఆరోపించారు. గడిచిన మూడేళ్లలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాల ధరలు పెరిగాయని, పండిన పంట లకు గిట్టుబాటు ధర లేక రైతుల ఆత్మహ త్యలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో చంద్ర బాబు ఇచ్చిన ఎన్నికల హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆరోపించారు. రైతు సంఘం డివిజన్ కార్యదర్శి సోమన్న, వెంకటరాముడు మాట్లాడుతూ మండలంలోని చిన్నటేకూరు, తడకనపల్లె, ఉల్లిందకొండ చెరువులను హంద్రీ నీవా నీటితో నింపాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా కాలువకు తొగర్చేడు వద్ద తూము ఏర్పాటు చేసి కల్లూరులోని 20 గ్రామాలకు తాగు, సాగు నీరందించాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ, హరిబాబు, మధు, రంగస్వామి, అయ్యన్న, లింగన్న, మారెన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సత్రం రామకృష్ణుడు


ఉపాధి ఇళ్లపై సమీక్ష నిర్వహిస్తున్న కౌన్సిల్ సభ్యుడు సత్రం రామకృష్ణుడు

గూడూరు: ఉపాధి హామీ పథకం కింద ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని ఆంధ్రప్ర దేశ్ ఎంజీఎన్ఆర్ఈజీఏ కౌన్సిల్ సభ్యుడు సత్రం రామకృష్ణుడు అన్నారు. బుధవారం గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధి ప నుల పనితీరుపై సమీక్ష నిర్వహిస్తున్నామ న్నారు. అందులో భాగంగా గూడూరు మం డలంలో పనుల నిర్వహణపై సమీక్ష నిర్వ హించామన్నారు. అయితే కేవలం 200 మంది మాత్రమే పనులు చేస్తున్నట్లు అధి కారులు చెబుతున్నారని, ఆ సంఖ్యను గణనీ యంగా పెంచాలని అధికారులకు సూచించా మన్నారు. ఈ సమావేశంలో ఏపీవో విజయ రాణి, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మేటీలు పాల్గొన్నారు.

కట్టమంచి పాఠశాల గుర్తింపు

రద్దు చేయాలి: ఏఐఎస్ఎఫ్


ఉరితాళ్లు మెడకు తగిలించుకొని నిరసన తెలుపుతున్న విద్యార్థినులు

కోడుమూరు: ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల మరణాలు ప్రభుత్వానికి పట్టవా అంటూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినులు ఉరితాళ్లు మెడకు తగిలించుకొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. స్థానిక బాలిక హైస్కూల్ విద్యార్థి నులు బుధవారం పాఠశాల నుంచి పాతబ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనం తరం నడిరోడ్డుపై విద్యార్థినులు ఉరితాళ్ల మెడకు తగిలించుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తాలుకా కార్యదర్శి మధు మాట్లాడుతూ కట్టమంచి స్కూలులో ప్రతిభాయి మరణంపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కట్ట మంచి పాఠశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయ కులు విజయ్, సూరి, సంజీవ్, రంగస్వామి, రవితేజ, పాపరాయుడు పాల్గొన్నారు.

'వనిత ఫ్యామిలీ కార్డును సద్వినియోగం చేసుకోండి'

ఓర్వకల్లు: వనిత ఫ్యామిలీ కార్డులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు వన్ డిపో మేనేజర్ అజ్మతుల్లా కోరారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రయాణికుల కోసం ఆర్టీసీలో రాయితీ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. తెల్లరేషన్‌కార్డు కలిగిన వారందరికీ వనిత ఫ్యామిలీ కార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలంలోని శకునాల, బ్రాహ్మణపల్లె, తి ప్పాయపల్లె, ఓర్వకల్లు, కన్నమడకల, పూడి చర్ల, లొద్దిపల్లె, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు గ్రామాల్లో తమ సిబ్బంది వనిత ఫ్యామిలీ కార్డులపై అవగాహన కల్పిస్తూ కార్డులు అక్కడికక్కడే అందజేస్తారని, దీంతో పల్లెవె లుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా 10 శాతం రాయితీతో ప్రయాణించవచ్చని తెలిపారు.

'అక్రమ కొళాయి కనెక్షన్లు రద్దు చేస్తాం'

సి.బెళగల్: అక్రమ కొళాయి కనెక్షన్లను రద్దు చేస్తామని ఈవోఆర్డీ సుమిత్రమ్మ అన్నారు. మండలంలోని బురాన్‌దొడ్డి, కం బందహాళ్, కొండాపురం, సి.బెళగల్ గ్రామాల్లో అనుమతి లేకుండా వేసుకున్న కొళాయి కనె క్షన్లను తొలగిస్తామని ఈవోఆర్డీ హెచ్చరిం చారు.

'పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించాలి'

సి.బెళగల్: పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించాలని ఎంపీడీవో సిద్ధలింగ మూర్తి అన్నారు. బుధవారం మండలంలోని సి.బెళగల్, ఎనగండ్ల గ్రామాల్లో పండ్ల తోట లను ఎంపీడీవో పరిశీలించారు. రైతులు పండ్లతోటల పెంపకానికి ఎకరా నుంచి 5 ఎకరాల వరకు ప్రభుత్వం సబ్సిడీ 50 శాతం అందజేస్తుందన్నారు.

'పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి'


పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్

గూడూరు: ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉం చుకోవాలని కమిషనర్ నయూమ్ అహమ్మద్ సూచిం చారు. బుధవారం గూడూరు నగర పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులను పరిశీ లించారు. అనంతరం చెత్త కుండీల దగ్గర వేసిన వ్యర్థ దార్థాలను ట్రాక్టర్ల ద్వారా తొలగించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌పీరా, వెంకటే శ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

సి.బెళగల్: చెరువు భూములను ఆక్ర మించుకొని సాగు చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మత్స్యకా రులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం ప్రెసిడెంట్ వెంకట్రా ముడు మాట్లాడుతూ సి.బెళగల్ చెరువు 12 50 ఎకరాలు ఉందన్నారు. గత 10 సంవత్స రాల నుంచి చెరువు భూముల్లో బురాన్‌దొడ్డి, కృష్ణదొడ్డి, గొల్లలదొడ్డి, సి.బెళగల్ గ్రామాలకు చెందిన వారు పంటలను వేసుకొని సాగుచే సుకుంటున్నారన్నారు. గతంలో ఈవిషయా న్ని పలుమార్లు తహసీల్దార్ దృష్టికి తీసుకె ళ్లినా పట్టించుకోవడంలేదని వాపోయారు. ఈసందర్భంగా తహసీల్దార్ అన్వర్‌హుసేన్ మాట్లాడుతూ చెరువు భూములను సాగు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మత్స్యకారులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగన్న, రాముడు, వెంక టేశ్వర్లు పాల్గొన్నారు.

1న మండల సర్వసభ్య సమావేశం

ఓర్వకల్లు: ఓర్వకల్లు ఎంపీడీవో కార్యా లయంలో సెప్టెంబరు 1న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు బుధవారం ఎంపీడీవో మాధవీలత తెలిపారు. ఈసమావే శానికి ఎంపీపీ వెంకటరమణమ్మ అధ్యక్షత వహిస్తారన్నారు. ముఖ్య అతిథులుగా పా ణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత, జడ్పీచైర్మన్ రాజ శేఖర్ హాజరవుతున్నట్లు తెలిపారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటి పురోగతిపై సమీక్ష ఉంటుందని, ఆయా శా ఖల అధికారులు ప్రగతి నివేదికలతో సమా వేశానికి హాజరు కావాలని అన్నారు. ఈస మావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పం చాయతీ కార్యదర్శులు హాజరుకావాలన్నారు.

నేడు ప్రైవేటు విద్యాసంస్థలు బంద్

కౌతాళం: ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నట్లు ఆదోని డివిజన్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నాయకుడు దూద్‌బాష తెలిపారు. బుధవారం మాట్లాడుతూ ఇటీవలనే జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాల నాయకులు దాడులు చేయడం విచారకరమన్నారు. పలుమార్లు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు ఇబ్బందులకు గురికావడంతో పాటు ఆస్థినష్టం జరుగుతుందని, దీని వల్ల పాఠశాల యజమాన్యం కమిటీ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. బంద్‌లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కల్లుకుంట్లలో తాగునీటికి కటకట

పెద్దకడబూరు: మండలంలోని కల్లుకుంట గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొంది. నాలుగు రోజులకోసారి నీరు సరఫరా చేస్తున్నారు. అయితా అది కూడా కలుషిత నీరు సరఫరా అవుతోందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికై రూ.లక్షల్లో నిధులు మంజూరు చేస్తున్నా సర్పంచ్, అధికారులు పూర్తి స్థాయిలో నిధులను తాగునీటి సరఫరాకు వినియోగించటం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.

- **డ్రైనేజీలో పడిపోయిన పైప్‌లైన్**
- **తాగునీటి సరఫరా బంద్**
- **సర్పంచ్ పట్టించుకోవటం లేదని ఆరోపణ**

డ్రైనేజీలో పైప్‌లైన్లు..

బీసీ, మైనార్టీ కాలనీల్లో ఏర్పాటు చేసిన తాగునీటి పైప్‌లైన్లు డ్రైనేజీలో ఉండటంతో నీరు కలుషితమవుతోందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి పైపులైన్లు సక్రమంగా అమర్చక పోవడంతో అవివిరిగి డ్రైనేజీలో పడ్డాయి. దీంతో కాలనీకి నీటి సరఫరా అంతరాయం ఏర్పడిందని కాలనీ వాసులు వాపోతున్నారు. తాగునీటి కొరకు పొలాల్లో ఉన్న బోర్లు, బావులు, వంకలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్, అధికారులకు విన్నవించినా పట్టించుకోవటం లేదని వారు ఆరోపిస్తున్నారు.


డ్రైనేజీ కాలువలో పైపు లైన్


మైనార్టీ కాలనీలో తాగునీటి కోసం గుమికూడిన జనం

తాగునీరు కలుషితమైనా పట్టించుకోరు

డ్రైనేజీల్లో ఏర్పాటు చేసిన తాగునీటి పైపు లైన్ లీకై కలుషితమవుతున్న సర్పంచ్, అధికారులు పట్టించుకోరు. డ్రైనేజీల్లోని పైపు లైన్లను తొలగించి వేరే ప్రదేశంలో ఏర్పాటు చేయాలి. **- నూర్ భాష**

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కరిం చక పోతే సర్పంచ్, అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం.**- సద్దాం, ఆవాజ్ కమిటీ సభ్యుడు, కల్లుకుంట**

'వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి'

మంత్రాలయం: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో మధుసూధన్‌రెడ్డి కోరారు. బుధవారం సూగూరు గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించి జియో ట్యాగింగ్ చేశారు. మరుగుదొడ్లను నిర్మించుకున్న అనంతరం వినియోగించుకోవాలన్నారు. మండలంలో పది గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించడం జరిగిందని, పారిశుధ్య పనులను చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈవోపీఆర్డీ మల్లికార్జున, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాఘవేంద్రప్ప, కార్యదర్శి శ్రీరాము ఉన్నారు.

తిమ్మాపురంలో తాగునీటి వృథా


తిమ్మాపురంలో వృథా అవుతున్న తాగునీరు

కౌతాళం: మండలంలోని తిమ్మాపురంలో తాగునీరు వృథాగా పోతోంది. ఇటీవలే అధికారులు ఉరుకుంద, కోసిగి ప్రధాన రహదారిలో బోర్‌వెల్ ఏర్పాటు చేశారు. అయితే పైప్‌లైన్ సరిగా వేయకపోవటంతో నీరు లీక్ అవుతోంది. విద్యుత్ సరఫరా ఉన్నంత సేపు వృధాగా పోతోందని పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

'గ్రామ సేవకులను నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి'

కౌతాళం: రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న గ్రామ సేవకులను ప్రభుత్వం నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం ఆదోని డివిజన్ ఉపాధ్యక్షుడు ప్రహ్లాద డిమాండ్ చేశారు. బుధవారం కౌతాళంలో మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం గ్రామ సేవకులకు రూ.10,700 వేతనంగా ఇస్తోందని, మన రాష్ట్రంలో రూ. 6,400 మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు కనీస వేతనంగా రూ. 15వేలు చెల్లిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి నేరవేర్చలేదన్నారు. ఈనెల 24 నుంచి నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో గ్రామ సేవకులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

'ఈరన్న ఆదాయం రూ.43.31లక్షలు'


హుండీని లెక్కిస్తున్న దృశ్యం

కౌతాళం: ఉరుకుందలో ఈరన్న ఆలయ హుండీ లెక్కింపు బుధవారం పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించారు. నగదు రూపంలో రూ. 43,31,338 వెండి 7కిలోలు, బంగారం 17గ్రాములను కానుకలుగా సమర్పించారు. పాలక మండలి చైర్మన్ చెన్నబసప్ప, ఈవో మల్లికార్జున ప్రసాద్, ఎస్‌ఐ సుబ్రమణ్యంరెడ్డి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

'దుద్ది, మూగలదొడ్డి రిజర్వాయర్ల ద్వారా సాగునీరందించాలి'

కోసిగి: మండలంలోని దుద్ది, మూగలదొడ్డి రిజర్వాయర్ల ద్వారా పొలాలకు సాగునీరందించాలని సీపీఎం నాయకుడు రాముడు, రైతు సంఘం నాయకుడు నీలకంఠప్ప, మల్లికార్జున డిమాండ్ చేశారు. బుధవారం కోసిగిలో విలేఖరులతో మాట్లాడుతూ తుంగభద్ర నదిలో ఉన్న నీటిని రిజర్వాయర్లలోకి నింపి రైతుల పొలాలకు సాగునీరందించాలని కోరారు. జలవనరుల అధికారులు వారం రోజుల్లోగా నీటిని పంపింగ్ చేయాలన్నారు. అలాగే కోసిగిని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

'మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని కాపాడుదాం'

మంత్రాలయం: వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని స్థానిక వైష్ణవి పాఠశాల హెచ్‌ఎం మల్లికార్జున తెలిపారు. బుధవారం మట్టితో విగ్రహాలను తయారు చేసి కొంతమందికి అందజేశారు. ప్రస్తుతం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో పర్యావరణం, నీరు కలుషితమవుతుందన్నారు. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించుకోవాలని కోరారు. విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ప్రతిభను చాటుకున్నారు.


మట్టి విగ్రహాలతో విద్యార్థులు

'టంగుటూరి ఆశయాలను సాధిద్దాం'


కౌతాళంలో ప్రకాశంకు నివాళులర్పిస్తున్న దృశ్యం

కౌతాళం: ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయాల సాధన కోసం కృషి చేయాలని ప్రతిభ హైస్కూల్ కరస్పాడెంట్ దూద్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక పాఠశాలలో టంగటూరి 145వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. హెచ్‌ఎం జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రాలయంలో..

మండలంలోని పాఠశాలలో ప్రకాశం పంతుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ల అర్పించారు. అదేవిధంగా రాంపురం గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యా యులు, విద్యార్థులు చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేకంగా నివాళలర్పించారు. అనంతరం ప్రకాశం పంతులు రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. హెచ్‌ఎం భాస్కర్ బాబు, అఫినాబి, నల్లన్న, నజీర్, మస్తాన్ పాల్గొన్నారు.

మంత్రాలయంలో సినీ రచయిత వేమారెడ్డి

మంత్రాలయం: రాఘవేంద్రస్వామి దర్శనార్థం సినీ రచయిత వేమారెడ్డి బుధవారం మంత్రాలయానికి వచ్చారు. గ్రామ దేవత మంచాలమ్మ దేవిని, రాఘవేంద్ర స్వామి మూల బృందావనంను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ మెగాస్టార్ నటిస్తున్న 151వ చిత్రం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రానికి రచన సహాయకుడిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రాఘవేంద్రరెడ్డి, సోమిరెడ్డి పాల్గొన్నారు.


స్వామి దర్శనార్థం వచ్చిన వేమారెడ్డి

మంత్రాలయంలో భాగవత పారాయణం

మంత్రాలయం: మంత్రాలయంలోని హెచ్‌ఆర్‌బీ కల్యాణ మండపంలో మహారాష్ట్రలోని పుణెలో ఉన్న ధర్మ మఠం పీఠాధిపతి స్వామి గోవిందా దేవగిరిలచే భాగవత పారాయణం కార్యక్రమం నిర్వహించారు. మఠం పీఠాధిపతి సుభుదేవద్రతీర్థులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేద పండితులచే భాగవత పారాయణ ప్రవచన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

'గులాబీ పురుగు నివారణకు చర్యలు'

కోసిగి రూరల్: మండలంలోని సజ్జలగుడ్డం, జంపాపురం గ్రామాల్లో గులాబీ పురుగు నివారణ కోసం ఏవో గోపాల్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. రైతులు పత్తి పొలాల్లో గులాబీ పురుగు సోకకుండా లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎంపీఈవో రఫి, రాజశేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఏవో గోపాల్

'డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు'

కోసిగి: నిరుపేదలకు పంపిణీ చేయాల్సిన నిత్యావసర సరుకుల విషయంలో డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని డీటీ రజనీకాంత్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం కార్యాలయంలో డీలర్లతో సమావేమయ్యారు. తూకాల్లో అక్రమాలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని, ప్రజలకు ప్రభుత్వం అందించే బియ్యాన్ని తక్కువ వేస్తున్నట్లు తెలిస్తే షాపులను సీజ్‌చేస్తామన్నారు. 1వ తేది నుంచి 18వ తేదీ వరకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. ఆధార్‌సీడింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

'ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడదాం'

పెద్దకడుబూరు: ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై పోరాడదామని సీపీఎం జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం పెద్దకడుబూరులో సీపీఎం ఆద్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పీఎం నరేంద్ర మోదీ వందరోజుల్లో నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని, రైతులకు రుణమాపీ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి మాఫీ చేయలేదన్నారు. దీంతో రైతుల ఆత్మహాత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అందోళన వ్యక్తం చేశారు. విదేశాల్లో మూలుగుతున్న రూ. 30లక్షల కోట్ల నల్ల ధనాన్ని వెలికితీసి ప్రతి ఒక్కరి ఖాతాల్లో జమచేస్తామని హామీ ఇచ్చి నేటికి చేయలేదన్నారు. కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం, అందరికీ పక్కా గృహాలు, డ్వాక్రా, రైతు రుణమాఫీ చేస్తామని నేటికి అమలు చేయలేదన్నారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి లింగన్న, మండల కార్యదర్శి తిక్కన్న, పరమేష్, అనుమంతు, వెంకటేష్, నూకన్న పాల్గొన్నారు.

'గ్రంథాలయంలో హుండీ ఏర్పాటు'

పగిడ్యాల: పగిడ్యాలలోని గ్రంథాలయ కార్యాలయంలో హుండీ ఏర్పాటు చేస్తున్నట్లు గ్రంథాలయాధికారి హనుమంతరెడ్డి తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రంథాలయాల్లో హుండీ ఏర్పాటు చేసి నిధులు సేకరించి గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లోని ఎన్ఆర్ఐలు, ఉద్యోగులు, వ్యాపారులతో కలిసి నిధులు సేకరించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. గ్రంథాలయాలు ప్రజలకు విజ్ఞానభాండాగారాలుగా ఉండడంతో ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేయాలని కోరారు.

'చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి'


ఎస్ఐ బాలనరసింహులు

పగిడ్యాల: వినాయక చవితి వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ముచ్చుమర్రి ఎస్ఐ బాలనరసింహులు పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ గ్రామాల్లో వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు విగ్రహాల వద్ద ఇబ్బందులు ఎదురు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విగ్రహాల వద్ద పెద్ద పెద్ద శబ్దాలతో పాటలు పెట్టరాదని, గొడవల జోలికి వెళ్లకుండా చూసుకోవాలన్నారు.

యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాల ఆక్రమణ

చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు


జూపాడుబంగ్లాలో ప్రభుత్వ స్థలంలో చేపట్టిన నిర్మాణాలు

జూపాడుబంగ్లా: ఖాళీ స్థలం కనపడితే చాలు ఆక్రమణ దారులు వాలిపోతున్నారు. ప్రభుత్వ స్థలాలను యథేచ్ఛగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. జూపాడుబంగ్లాలో రెవెన్యూ కార్యాలయం వెనుక ఎస్సీ బాలికల హాస్టల్ సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమణ దారులు యథేచ్ఛగా ఆక్రమించేస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి పాదులు తీసి నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. జూపాడుబంగ్లాలో ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో 10ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంది. ఈ భూమిని ఇంటి స్థలం లేని నిరుపేదలకు పట్టాలు ఇస్తామని రెవెన్యూ అధికారులు చెప్పడంతో నాలుగు నెలల క్రితం వెయ్యి మందికి పైగా ఇంటి స్థలాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. పట్టాల పంపిణీపై రాజకీయ జోక్యం పెరిగిపోవడంతో పంపిణీ నిలిచిపోయింది. ఈ భూమిలో రోజుకో వ్యక్తి స్థలాన్ని ఆక్రమించుకొని రాత్రికిరాత్రి పునాదులు నిర్మిస్తున్నారు. నెల గడవక ముందే ఇళ్లు నిర్మించి రాజకీయనాయకుల అండదండలతో ఇంటిపట్టాలను పొందుతున్నారు. ఇదే అదునుగా తీసుకున్న అక్రమార్కులు ఇళ్ల స్థలాలను ఆక్రమించి నిర్మాణాలను చేపడుతున్నారు. గతేడాది ఓ వ్యక్తి క్రీడా స్థలానికి కేటాయించిన రూ.3కోట్లు విలువ చేసే మూడు ఎకరాల భూమిని ఆక్రమించుకుని కంచె ఏర్పాటు చేశారు. ఈ విషయం పత్రికల్లో రావడంతో రెవెన్యూ అధికారులు కంచెను తొలగించి క్రీడా స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్థలాలను ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపట్టి ఆ తర్వాత పట్టాలు పొందుతుండడంతో రెవెన్యూ అధికారుల తీరుపై ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్నా ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చూసి ఇంటి స్థలం లేని పేదలకు పట్టాలు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నంద్యాల ఉప ఎన్నిక ఫలితంపై చర్చ

జోరుగా బెట్టింగులు

నందికొట్కూరు రూరల్: నంద్యాల ఉప ఎన్నిక ఫలితంపై చర్చలు మొదలయ్యాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడా నలుగురు, ఐదుగురు వ్యక్తులు కలిస్తే చాలు ఇదే చర్చ సాగుతోంది. ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. సాధారణ పోలింగ్ శాతం కంటే అధిక ఓటింగ్ శాతం జరిగితే వైసీపీ అభ్యర్థి విజయం సాధిస్తారని ప్రధానంగా చర్చించుకుంటున్నారు. పోలింగ్ శాతం తగ్గినా, పెరిగినా టీడీపీ అధికారంలో ఉండడంతో భూమా ఖచ్చితంగా గెలుపొందుతాడని చర్చించుకుంటున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు సామాన్య ప్రజలు కూడ గెలుపుపై అంచనాలు వేస్తున్నారు. 10 నుంచి 15వేల మెజార్టీతో వైసీపీ అభ్యర్థి గెలుపొందుతాడని, 15 నుంచి 20వేల మెజార్టీతో టీడీపీ అభ్యర్థి గెలుపొందుతాడనే అంచనాలు వేస్తున్నారు. పోలింగ్ శాతం పెరగడంతో అభ్యర్థుల గెలుపుఓటములపైనే చర్చిస్తూ జోరుగా బెట్టింగులు కాస్తున్నారు.

వీధుల్లో లోపించిన పారిశుధ్యం

రోగాలబారిన ప్రజలు
పట్టించుకోని అధికారులు


రోడ్డు పక్కన పేరుకపోయిన చెత్తచెదారం

నందికొట్కూరు రూరల్: పట్టణంలోని వీధుల్లో పారిశుధ్యం లోపించింది. కొద్దిపాటి వర్షానికే డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో వీధులు బురదమయంగా మారుతున్నాయి. దీంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. రోడ్లపై చెత్తచెదారం పేరుకుపోవడంతో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. విస్తరణతో కేజీ రోడ్డులోని ప్రధాన డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడం వల్ల వర్షపునీరు పోవడానికి వీలులేకుండా పోయింది. వర్షాలు పడడంతో ఇళ్ల మధ్యన పిచ్చి మొక్కలు మొలిచి పందులు, కుక్కలకు ఆవాసాలుగా మారాయి. శివారు కాలనీల ప్రజలు దోమల బాధతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. కేజీ రోడ్డు ప్రధాన కాలువ పనులు కూడ నత్తనడకన సాగుతున్నాయి. కాలువల్లో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని శుభ్రం చేయకపోయినప్పటికీ మున్సిపల్ సిబ్బంది రోడ్ల వెంట సున్నం మాత్రం చల్లుతున్నారు. అలాగే పందుల తరలింపుపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పందులు గుంపులుగుంపులుగా రోడ్ల వెంట తిరుగుతుండడంతో నడవడానికి మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

జీఎల్ఎస్ఆర్ ట్యాంకుకు మరమ్మతు


మరమ్మతు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

నందికొట్కూరు రూరల్: పట్టణంలోని మారుతీనగర్‌లో నిరుపయోగంగా ఉన్న జీఎల్ఎస్ఆర్ ట్యాంకును మున్సిపల్ సిబ్బంది మరమ్మతు చేశారు. పట్టణంలో తాగునీటి ఎద్దడి తీవ్రం కావడంతో ప్రజలకు నీటిని అందించేందుకు జీఎల్ఎస్ఆర్ ట్యాంకులను మరమ్మతు చేస్తున్నారు. జీఎల్ఎస్ఆర్ ట్యాంకులకు సమీపంలోని బోర్ల నుంచి నీటిని సరఫరా చేసి ప్రజలకు అందించేందుకు సిద్ధం చేస్తున్నారు. పట్టణంలో నీటి సమస్య తీవ్రం కావడంతో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. జీఎల్ఎస్ఆర్ ట్యాంకుల ద్వారా తాగునీటిని అందించడం వలన కొంత వరకు సమస్య పరిష్కారమవుతుందని సిబ్బంది తెలిపారు.

'350 ఎన్టీఆర్ గృహాలకు ప్రతిపాదనలు'

నందికొట్కూరు రూరల్: మండలంలో 350 ఎన్టీఆర్ గృహాల మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు హౌసింగ్ ఏఈ స్టీఫెన్‌సన్ తెలిపారు. గతేడాది మండలానికి 202ఇళ్లు మంజూరయ్యాయని, ఇప్పటి వరకు 169 ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. 20ఇళ్లు లబ్ధిదారులు పూర్తి చేశారని, మిగిలిన 149ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. లబ్ధిదారులకు ఆన్‌లైన్‌లో బిల్లులను చెల్లిస్తున్నట్లు తెలిపారు. పీఎంవై పథకం కింద 36ఇళ్లు మంజూరు కాగా అందులో 24గృహాలను లబ్ధిదారులు నిర్మించుకుంటున్నారని, ఇప్పటి వరకు 4ఇళ్లు పూర్తి కాగా 17గృహాలు వివిధ దశల్లో పనులు సాగుతున్నాయని ఏఈ తెలిపారు.

'నేడు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ'

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు పట్టణంలో వినాయక చవితి పండుగ సందర్భంగా గురువారం ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకుడు చలపతిరావు తెలిపారు. ఆవుల సంఘం, దాతల సహకారంతో వెయ్యి మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశామని తెలిపారు. ఈ విగ్రహాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

'సీసీ రోడ్డు నిర్మించాలి'


పాలమర్రిలో సీసీ రోడ్డుకు నోచుకోని ఎస్సీ కాలనీ

పగిడ్యాల: పగిడ్యాల మజరా గ్రామమైన పాలమర్రిలోని దళిత కాలనీలో సీసీ రోడ్డు నిర్మించాలని కాలనీ వాసులు అధికారులకు మొర పెట్టుకుంటున్నారు. గ్రామంలోని పలు కాలనీల్లో సీసీరోడ్లు నిర్మిస్తున్నప్పటికీ తమ కాలనీలో రోడ్డు వేయడం లేదన్నారు. దీంతో కాలనీలో ఉన్న రోడ్డు కంకర తేలి రాకపోకలు కొనసాగించేందుకు ఇబ్బందిగా మారింది. వర్షం పడితే కాలనీలో నీరు నిల్వ ఉండడంతో పిల్లలు, వృద్ధులు నడిచి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎన్నికల సమయంలో పాలకులు అవి చేస్తాం.. ఇవి చేస్తామని హామీలు ఇస్తారు తప్ప వాటిని పరిష్కరించేందుకు మాత్రం ఆసక్తి చూపడం లేదని ఆరోపిస్తున్నారు. కాలనీలో రోడ్డు శిథిలం కావడంతో అధికారులు, పాలకులు సీసీరోడ్డు నిర్మాణాలు చేపట్టాలని కోరుతున్నారు.

పంటల సాగు పరిశీలన

ఆస్పరి: ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగుచేసిన ఆయా పంటలను ఎస్వో సతీష్‌బాబు, ఏఎస్వో వెంకటేష్ బుధవారం పరిశీలించారు. డీకోటకొండ గ్రామ పొలాల్లో రైతులు వేసిన పంటలను పరిశీలించారు.

సినిమా గైడ్
నందికొట్కూరు

శాంతి	: ఆనందోబ్రహ్మ
శివశంకర్	: నేనే రాజు.. నేనే మంత్రి
అప్సర	: ఫిదా
శ్రీరామ	: జయ జానకి నాయకా
శ్రీకృష్ణ	: లై

నేడు ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నంద్యాల(కల్చరల్): పర్యావరణ పరిరక్షణ కోసం ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నంద్యాలలో ఆత్మకూరు బస్టాండ్‌లో ని గణపతి ఆలయం వద్ద గురువారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోతాయి. రసాయనాలతో కూడిన విగ్రహాలు వాడటం వలన అవి నీటిలో కరగక రేడియేషన్ రూపంలో నీరు, నేల కాలుష్యం అయి విష పదార్థాలు విడుదలై అనారోగ్య పరిస్థితులను ఎదుర్కొనే అవకాశం ఉంది.

నీటి బొట్టు.. పంటకు పట్టు

- బిందు సేద్యంతో అధిక దిగుబడులు
- నాటు సారా వండే చోట సిరుల పంటలు
- అభివృద్ధి పథంలో తండా వాసులు



ఏపుగా పెరిగిన చిక్కుడు మొక్కలు

గడివేముల: ఎర్రమల్ల కొండల్లో భూగర్భ జలాలు తక్కువ. దీంతో అక్కడి ప్రజలకు నీరు కరువు. పంటలకు సంవృద్ధిగా నీరు దొరకవు. దీంతో ప్రతి ఏటా నష్టాల పాలయ్యే వారు. విధిలేక నాటుసారా తయారీ వైపు మొగ్గారు. ఒక క్రమంలో ఆధునిక వ్యవసాయంపై అవగాహన ఏర్పడింది. నీరు తక్కువగా ఉన్నా బొట్టు, బొట్టును ఒడిసిపట్టుకొని పంటలు సాగు చేయడం అలవాటైంది. ఇప్పుడు సారారా వండే ప్రాంతాల్లో సిరులు పండిస్తున్నారు. గడివేముల మండలంలోని ఎల్‌కే తండా, వైకే తండా గ్రామాలు ఎర్రమల కొండల్లో ఉన్నాయి. దీంతో ఈ ప్రాంత పొలాల్లో రాతి పొరలు ఎక్కువగా ఉంటాయి. ఎంతో భగీరథ ప్రయత్నాలు చేస్తేనే భూమి లోపలి నీరు పైకి వస్తుంది. ఈ నీటి లభ్యత కూడా తక్కువ పరిమాణంలో ఉంటుంది. రైతులు కాలువల ద్వారా నీరు పారించి పంటలు పండించడం వల్ల మొక్కలకు నీరు సంవృద్ధిగా సరిపోక చనిపోయేవి. దీంతో రైతులు తీవ్రంగా నష్ట పోయేవారు. వర్షాభావం వల్ల భూగర్భ జలాలు ఎండిపోయి వీరి పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగంలో వచ్చిన ఆధునిక పద్ధతులు వీరి భవిష్యత్‌ను మార్చేశాయి. డ్రిప్ పరికరాలపై ప్రభుత్వం వీరికి అవగాహన కల్పించడంతో నీటి బొట్టును ఒడిసి పట్టుకొని సిరుల పంటలు పండిస్తున్నారు.




పొలంలో ఏర్పాటు చేసిన డ్రిప్ మిషన్

బిందు సేద్యంతో అధిక దిగుబడులు:

ఎల్‌కే తండాలో 340 మంది రైతులు 1100 ఎకరాలు విస్తీర్ణంలో పొలం ఉంది. ఈ ప్రాంతంలోని బోరులలో రెండించుల నీరు కూడా ఉండేది కాదు. దీంతో సుమారు 500 ఎకరాలలో మాత్రమే కంది, పత్తి, జొన్న పంటలు వేసేవారు. ఈ పంటలకు కాలువల ద్వారా నీరు పెట్టడం వల్ల నీరు సక్రమంగా సరఫరా కాక పంటలు ఎండిపోయేవి. దీంతో రైతులు ఎకరానికి 20 వేల నుంచి రూ.35 వేల వరకు నష్టపోయేవారు. ఈ పరిస్థితుల్లో రైతులకు ప్రభుత్వం బిందు సేద్యంపై అవగాహన కల్పించింది. ఎల్‌కే తండా గ్రామంలోని సుమారు 90 మంది రైతులు బిందు సేద్యం ద్వారా పంటలు పండిస్తున్నారు. ఈ సేద్యంలో డ్రిప్ పరికరాల వల్ల నీటి బిందువులను మొక్కలకు నేరుగా పంపుతారు. దీని వల్ల నీరు ఆదా అవుతుంది. రెండు ఎకరాలకు సరిపోయే నీటితో నాలుగు ఎకరాలకు పంట పండించవచ్చు. దీని వల్ల ఎల్‌కే తండా గ్రామంలో 300 ఎకరాలలో అదనంగా చిక్కుడు, మిర్చి, మొక్కజొన్న, టమోటా పంటలను సాగు చేస్తున్నారు. పంటలకు వేయాల్సిన ద్రవరూప, పొడి మందులను ఈ డ్రిప్ పైపుల ద్వారా మొక్కలకు నేరుగా వేయవచ్చు. దీంతో ఎరువుల వృథా కావు. పెట్టుబడి తగ్గుతుంది. ఎరువులు, నీరు నేరుగా మొక్కలకు చేరడంతో మొక్కలు ఏపుగా పెరిగి అధిక దిగుబడులను ఇస్తున్నాయి. వీటిని రైతులు నంద్యాల, కర్నూలు, సత్రం దగ్గర వ్యాపారులకు అమ్ముకొని ఎకరాకు రూ.40 వేల నుంచి రూ.50 వేల ఆదాయాన్ని పొందుతున్నారు.



నీరు ఆదా అవుతుంది



గతంలో 4 ఎకరాలు పొలం సాగు చేశాను. పంటకు కాలువల ద్వారా నీరు పారించడం వల్ల పంట కీలక దశల్లో ఉన్నప్పుడు నీరు చాలక ఇబ్బంది పడ్డాను. ప్రస్తుతం డ్రిప్ మిషన్‌ను వాడుతున్నాను. దీంతో రెండు ఎకరాలకు అవసరమయ్యే నీటిని నాలుగు ఎకరాలకు సరిపోతుంది. దీని వల్ల నీరు ఆదా అవుతుంది.

-నామ నాయక్, రైతు

అధిక దిగుబడి వస్తుంది



డ్రిప్ మిషన్ వల్ల నేరుగా మొక్కకు నీరు అందించవచ్చు. దీని వల్ల మొక్కకు సరిపడా నీరు అందుతుంది. ద్రవరూప మందులను, పొడి మందులను నేరుగా మొక్కలకు అందించవచ్చు. దీంతో మొక్కలు ఆరోగ్యంగా పెరిగి అధిక దిగుబడులు వస్తున్నాయి.

-సుంకన్న నాయక్



నంద్యాలలో ఓటు వేసేందుకు బారులుతీరిన ప్రజలు



ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధుడు



ఓటు వేసేందుకు క్యూ కట్టిన ప్రజలు



వీధుల్లో పోలీసుల పహారా



ఓటు వేసేందుకు వస్తున్న మహిళలు



'రైతులందరికీ పరిహారం అందేలా చూస్తాం'

తుగ్గలి: ప్రభుత్వం అందిస్తున్న 2014, 2015, 2016 సంవత్సరాలకు సంబంధించిన పరిహారం రైతులందరికీ అందేలా చూస్తామని వ్యవసాయాధికారి కృష్ణకిశోర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ పరిహారం జాబితాలో తప్పులు ఉంటే దరఖాస్తు చేసుకొని సరిచేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే పరిహారం అందని రైతులు కూడా దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి తెలిపారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పత్తికొండటౌన్: పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జమీర్‌పాషా తెలిపారు. బుధవారం తన చాంబర్‌లో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ కళాశాలలో ఏఈటీ, జీఎఫ్‌సీ, ఎంపీహెచ్‌డబ్ల్యు(ఎఫ్), ఫిజిక్స్, కెమిస్ట్రీ ఒక్కొక్క పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు. పీజీలో 50 శాతం మార్కులు సాధించిన వారు, సంబంధిత సబ్జెక్టులలో అర్హత కలిగిన వారు ఈనెల 26వ తేదీన మధ్యాహ్నం 3గంటలలోపు కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. సెలెక్ట్ అయిన గెస్ట్ లెక్చరర్స్‌కు గంటకు రూ.150 చొప్పున వేతనం అందుతుందని తెలిపారు. ప్రభుత్వ రిటైర్డ్ అధ్యాపకులకు మొదటి ప్రాధాన్యం ఉంటుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామన్న



సమావేశంలో మాట్లాడుతున్న రామన్న

పత్తికొండటౌన్: కట్టమంచిరామలింగారెడ్డి పాఠశాలలో మృతి చెందిన విద్యార్థిని ప్రీతిబాయి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామన్న డిమాండ్ చేశారు. సీఐటీయూ కార్యాలయంలో బుధవారం డీవైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్యకు యాజమాన్యమే కారణమని ఆరోపించారు. విద్యార్థిని కుటుంబానికి రూ.20 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రీతిబాయి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు సాగిస్తూనే ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో డీవైఎఫ్ఐ నాయకులు రాజశేఖర్, ప్రభాకర్, నరేంద్ర, రంగస్వామి, సిద్ధలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటాలు

- ఏబీవీపీ జిల్లా కార్యదర్శి మహేంద్ర



మాట్లాడుతున్న ఏబీవీపీ జిల్లా కార్యదర్శి మహేంద్ర

పత్తి కొండ టౌన్: విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు సాగిద్దామని, ఆదిశగా విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏబీవీపీ జిల్లా కార్యదర్శి మహేంద్ర పిలుపునిచ్చారు. ఇంటిగ్రేడెడ్ వసతి గృహంలో ఏబీవీపీ సమావేశం బుధవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను పరిరక్షించుకునేందుకు పోరాటాలే శరణ్యమన్నారు. చైనా వస్తువులను ప్రతి ఒక్కరు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సోమన్న, రామకృష్ణ, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక: ఏబీవీపీ నగర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా రామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా అల్తాఫ్, రంగస్వామిలతో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సారూ పట్టించుకోండి


పగిలిపోయిన పైపు లైన్‌ను చూపుతున్న విద్యార్థులు

తుగ్గలి: పాఠశాలలో తాగునీరు అందిస్తున్న పైపులైన్ పగిలిపోవడంతో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, మరమ్మతులు చేసి దాహం తీర్చాలని విద్యార్థులు కోరుతున్నారు. బుధవారం మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు పాఠశాలకు తాగునీరు అందించే పైపులైన్ పగిలిపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని, దీంతో పాఠశాలలో గుక్కెడు నీరు కూడా దొరకకపోవడంతో గ్రామంలో ఉన్న బోరు వద్దకు పరుగులు తీయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పైపులైన్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.

నిమజ్జనానికి నీటి గండం

- పూర్తిగా ఎండిపోయిన మద్దమ్మకుంట
- ప్రత్యామ్నాయ చర్యలు కష్టమే
- వర్షంపైనే ఆశలు


ఎండిపోయిన మద్దమ్మ కుంట

మద్దికెర: వినాయక చవితి ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయి. అయితే చెరువుల్లో, కాలువల్లో నీరు లేకపోవడంతో నిమజ్జనం ఎలా చేయాలని నిర్వాహకులు తర్జనభర్జన పడుతున్నారు. ఏడాది వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటలు, కాలువల్లో చుక్కనీరు లేదు. వానలు కురవాలని దేవుళ్లకు పూజలు చేసినా వరుణదేవుడు కరుణించలేదు. మండలంలో మొత్తం 11 గ్రామాలు ఉన్నాయి. ప్రతి ఏడాది వినాయక చవితిని పురస్కరించుకొని మండలంలో మొత్తం 130కి పైగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. మద్దికెరలో మద్దమ్మకుంట, పెరవలిలో చెరువులో, మిగతా గ్రామాల వారు హంద్రీ నీవా కాలువలో నిమజ్జనం చేసేవారు. అయితే ఈ ఏడాది వర్షాలు కురవకపోవడంతో కుంటలు ఎండిపోయాయి. దీంతో నిమజ్జనం ప్రశ్నార్థకంగా మారింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేయాలని చూస్తున్నప్పటికీ వీలు కావడం లేదు. దేవుడిపై భారం వేసి వినాయక విగ్రహాలను మండపాల్లో నెలకొల్పుతున్నారు. హంద్రీనీవా కాలువనైన వస్తే కాస్త ఊరట కలుగుతుందని నిర్వాహకులు అంటున్నారు.

నిమజ్జనం ఎక్కడ చేయాలో తెలియడం లేదు



ప్రతి ఏడాది వినాయక విగ్రహాలను నెలకొల్పి నిమజ్జనం చేసే వాళ్లం. అయితే వర్షాలు కురవక చెరువుల్లో నీరు నిలువ లేకపోవడంతో ఎక్కడ నిమజ్జనం చేయాలో దిక్కుతోచడం లేదు.

- చంద్రశేఖర్‌గౌడ్

ప్రత్యామ్నాయం చూస్తున్నాం



వర్షాభావ పరిస్థితుల వల్ల చెరువులు, కుంటలు నిండలేదు. దీంతో ఏ ఏడాది గణేశ్ నిమజ్జనం కష్టంగా మారింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి ప్రయత్నిస్తున్నాం.

- సుధాకర్, సర్పంచ్

'ఎన్నికల హామీలు నెరవేర్చాలి'

దేవనకొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ మండల కార్యదర్శి నర్సారావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ అధికారంలో వస్తే నిరుద్యోగభృతి, ఇంటికో ఉద్యోగం తదితర హామీలను టీడీపీ ఇచ్చిందని, అయితే నెరవేర్చలేదని ఆరోపించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి నెలకొందని, పరిష్కారంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ నాయకులు శేఖర్, జనార్దన్, రాజశేఖర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

'నష్ట పరిహారం ఇవ్వాలి'

మద్దికెర: వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయాయని, ఎకరాకు రూ.20వేలు చొప్పున నష్ట పరిహారం అందించాలని సీపీఐ మండల కార్యదర్శి హనుమప్ప, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు నాగరాజు కోరారు. బుధవారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని, పంటల బీమాను అమలు చేయాలని కోరారు. రాయితీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సీపీఐ నాయకులు వీరాంజనేయులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

'కూలి డబ్బులు చెల్లించాలి'

మద్దికెర: ఉపాధి కూలీలకు వెంటనే కూలి డబ్బులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంఠయ్య, సుధాకర్ కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ కూలి డబ్బులు ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బసప్ప తదితరులు పాల్గొన్నారు.

'కాయ తొలుచు పురుగును నివారించవచ్చు'


పత్తి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ నారాయణనాయక్

మద్దికెర: పత్తి పంటలో ఆశించే గులాబీ కాయతొలుచు పురుగులను నివారించవచ్చునని పత్తికొండ ఏడీఏ నారాయణ నాయక్ తెలిపారు. బసినేపల్లి గ్రామంలో పత్తి పంటను బుధవారం ఆయన పరిశీలించారు. పత్తిసాగులో గులాబీ కాయ తొలుచు పురుగు నివారణకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పత్తిపంటలో మేఘాలు కమ్ముకున్నందువల్ల అధిక శాతం గులాబీరంగు పురుగులు పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఒక లీటరు నీటికి 5మి.లీ. చొప్పున వేపనూనెను కలుపుకొని పిచికారి చేయాలని, అలాగే 1లీటరు నీటికి 2.5మి.లీ. క్లోరోఫాస్ మందులను కలిపి వారంలో రెండు పర్యాయాలు పిచికారి చేయాలని సూచించారు.పత్తిపంటలో లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పురుగుల సంతతి నివారించవచ్చన్నారు. వ్యవసాయ శాఖాధికారుల సలహాలు, సూచనలు తీసుకుంటే మంచి దిగుబడి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారి కిరణ్ కుమార్, రైతులు తిమ్మప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి'



సరస్వతి చిత్ర పటానికి పూజలు

పత్తికొండటౌన్: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విజయసాయి డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ రమణారెడ్డి ఆకాంక్షించారు. కళాశాలలో బుధారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతిదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఆటపాటలతో ఫ్రెషర్స్‌డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రమణారెడ్డి మాట్లాడుతూ విద్య భవితకు తొలి మెట్టు అని అన్నారు. కార్యక్రమంలో రైల్వే ఉద్యోగి సుబ్బయ్య, ఉపాధ్యాయుడు రామచంద్రుడు, కళాశాల అధ్యాపకులు చంద్ర, శ్రీనివాసులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

'రైతులందరికీ పరిహారం అందేలా చూస్తాం'

తుగ్గలి: ప్రభుత్వం అందిస్తున్న 2014, 2015, 2016 సంవత్సరాలకు సంబంధించిన పరిహారం రైతులందరికీ అందేలా చూస్తామని వ్యవసాయాధికారి కృష్ణకిశోర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ పరిహారం జాబితాలో తప్పులు ఉంటే దరఖాస్తు చేసుకొని సరిచేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే పరిహారం అందని రైతులు కూడా దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి తెలిపారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పత్తికొండటౌన్: పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జమీర్‌పాషా తెలిపారు. బుధవారం తన చాంబర్‌లో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ కళాశాలలో ఏఈటీ, జీఎఫ్‌సీ, ఎంపీహెచ్‌డబ్ల్యు(ఎఫ్), ఫిజిక్స్, కెమిస్ట్రీ ఒక్కొక్క పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు. పీజీలో 50 శాతం మార్కులు సాధించిన వారు, సంబంధిత సబ్జెక్టులలో అర్హత కలిగిన వారు ఈనెల 26వ తేదీన మధ్యాహ్నం 3గంటలలోపు కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. సెలెక్ట్ అయిన గెస్ట్ లెక్చరర్స్‌కు గంటకు రూ.150 చొప్పున వేతనం అందుతుందని తెలిపారు. ప్రభుత్వ రిటైర్డ్ అధ్యాపకులకు మొదటి ప్రాధాన్యం ఉంటుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

● డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామన్న


సమావేశంలో మాట్లాడుతున్న రామన్న

పత్తికొండటౌన్: కట్టమంచిరామలింగారెడ్డి పాఠశాలలో మృతి చెందిన విద్యార్థిని ప్రీతిబాయి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామన్న డిమాండ్ చేశారు. సీఐటీయూ కార్యాలయంలో బుధవారం డీవైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్యకు యాజమాన్యమే కారణమని ఆరోపించారు. విద్యార్థిని కుటుంబానికి రూ.20 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రీతిబాయి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు సాగిస్తూనే ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో డీవైఎఫ్ఐ నాయకులు రాజశేఖర్, ప్రభాకర్, నరేంద్ర, రంగస్వామి, సిద్ధలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటాలు

● ఏబీవీపీ జిల్లా కార్యదర్శి మహేంద్ర



మాట్లాడుతున్న ఏబీవీపీ జిల్లా కార్యదర్శి మహేంద్ర

పత్తికొండ టౌన్: విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు సాగిద్దామని, ఆదిశగా విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏబీవీపీ జిల్లా కార్యదర్శి మహేంద్ర పిలుపునిచ్చారు. ఇంటిగ్రేటెడ్ వసతి గృహంలో ఏబీవీపీ సమావేశం బుధవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను పరిరక్షించుకునేందుకు పోరాటాలే శరణ్యమన్నారు. చైనా వస్తువులను ప్రతి ఒక్కరు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సోమన్న, రామకృష్ణ, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక:
ఏబీవీపీ నగర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా రామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా అల్తాఫ్, రంగస్వామిలతో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సారూ పట్టించుకోండి


పగిలిపోయిన పైపు లైన్‌ను చూపుతున్న విద్యార్థులు

తుగ్గలి: పాఠశాలలో తాగునీరు అందిస్తున్న పైపులైన్ పగిలిపోవడంతో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, మరమ్మతులు చేసి దాహం తీర్చాలని విద్యార్థులు కోరుతున్నారు. బుధవారం మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు పాఠశాలకు తాగునీరు అందించే పైపులైన్ పగిలిపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని, దీంతో పాఠశాలలో గుక్కెడు నీరు కూడా దొరకకపోవడంతో గ్రామంలో ఉన్న బోరు వద్దకు పరుగులు తీయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పైపులైన్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.

నిమజ్జనానికి నీటి గండం

● పూర్తిగా ఎండిపోయిన మద్దమ్మకుంట ● ప్రత్యామ్నాయ చర్యలు కష్టమే ● వర్షంపైనే ఆశలు


ఎండిపోయిన మద్దమ్మ కుంట

మద్దికెర: వినాయక చవితి ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయి. అయితే చెరువుల్లో, కాలువల్లో నీరు లేకపోవడంతో నిమజ్జనం ఎలా చేయాలని నిర్వాహకులు తర్జనభర్జన పడుతున్నారు. ఏడాది వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటలు, కాలువల్లో చుక్కనీరు లేదు. వానలు కురవాలని దేవుళ్లకు పూజలు చేసినా వరుణదేవుడు కరుణించలేదు. మండలంలో మొత్తం 11 గ్రామాలు ఉన్నాయి. ప్రతి ఏడాది వినాయక చవితిని పురస్కరించుకొని మండలంలో మొత్తం 130కి పైగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. మద్దికెరలో మద్దమ్మకుంట, పెరవలిలో చెరువులో, మిగతా గ్రామాల వారు హంద్రీ నీవా కాలువలో నిమజ్జనం చేసేవారు. అయితే ఈ ఏడాది వర్షాలు కురవకపోవడంతో కుంటలు ఎండిపోయాయి. దీంతో నిమజ్జనం ప్రశ్నార్థకంగా మారింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేయాలని చూస్తున్నప్పటికీ వీలు కావడం లేదు. దేవుడిపై భారం వేసి వినాయక విగ్రహాలను మండపాల్లో నెలకొల్పుతున్నారు. హంద్రీనీవా కాలువనైన వస్తే కాస్త ఊరట కలుగుతుందని నిర్వాహకులు అంటున్నారు.

నిమజ్జనం ఎక్కడ చేయాలో తెలియడం లేదు



ప్రతి ఏడాది వినాయక విగ్రహాలను నెలకొల్పి నిమజ్జనం చేసే వాళ్లం. అయితే వర్షాలు కురవక చెరువుల్లో నీరు నిలువ లేకపోవడంతో ఎక్కడ నిమజ్జనం చేయాలో దిక్కుతోచడం లేదు.

– చంద్రశేఖర్‌గౌడ్

ప్రత్యామ్నాయం చూస్తున్నాం



వర్షాభావ పరిస్థితుల వల్ల చెరువులు, కుంటలు నిండలేదు. దీంతో ఏ ఏడాది గణేశ్ నిమజ్జనం కష్టంగా మారింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి ప్రయత్నిస్తున్నాం.

– సుధాకర్, సర్పంచ్

'ఎన్నికల హామీలు నెరవేర్చాలి'

దేవనకొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ మండల కార్యదర్శి నర్సారావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ అధికారంలోకి వస్తే నిరుద్యోగభృతి, ఇంటికో ఉద్యోగం తదితర హామీలను టీడీపీ ఇచ్చిందని, అయితే నెరవేర్చలేదని ఆరోపించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి నెలకొందని, పరిష్కారంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ నాయకులు శేఖర్, జనార్దన్, రాజశేఖర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

'నష్ట పరిహారం ఇవ్వాలి'

మద్దికెర: వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయాయని, ఎకరాకు రూ.20వేలు చొప్పున నష్ట పరిహారం అందించాలని సీపీఐ మండల కార్యదర్శి హనుమప్ప, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు నాగరాజు కోరారు. బుధవారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని, పంటల బీమాను అమలు చేయాలని కోరారు. రాయితీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సీపీఐ నాయకులు వీరాంజనేయులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

'కూలి డబ్బులు చెల్లించాలి'

మద్దికెర: ఉపాధి కూలీలకు వెంటనే కూలి డబ్బులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంఠయ్య, సుధాకర్ కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ కూలి డబ్బులు ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బసప్ప తదితరులు పాల్గొన్నారు.

'కాయ తొలుచు పురుగును నివారించవచ్చు'


పత్తి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ నారాయణనాయక్

మద్దికెర: పత్తి పంటలో ఆశించే గులాబీ కాయతొలుచు పురుగులను నివారించవచ్చునని పత్తికొండ ఏడీఏ నారాయణ నాయక్ తెలిపారు. బసినేపల్లి గ్రామంలో పత్తి పంటను బుధవారం ఆయన పరిశీలించారు. పత్తిసాగులో గులాబీ కాయ తొలుచు పురుగు నివారణకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పత్తిపంటలో మేఘాలు కమ్ముకున్నందువల్ల అధిక శాతం గులాబీరంగు పురుగులు పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఒక లీటరు నీటికి 5మి.లీ. చొప్పున వేపనూనెను కలుపుకొని పిచికారి చేయాలని, అలాగే 1లీటరు నీటికి 2.5మి.లీ. క్లోరోఫాస్ మందులను కలిపి వారంలో రెండు పర్యాయాలు పిచికారి చేయాలని సూచించారు.పత్తిపంటలో లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పురుగుల సంతతి నివారించవచ్చన్నారు. వ్యవసాయ శాఖాధికారుల సలహాలు, సూచనలు తీసుకుంటే మంచి దిగుబడి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారి కిరణ్ కుమార్, రైతులు తిమ్మప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి'



సరస్వతి చిత్ర పటానికి పూజలు

పత్తికొండటౌన్: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విజయసాయి డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ రమణారెడ్డి ఆకాంక్షించారు. కళాశాలలో బుధారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతిదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఆటపాటలతో ఫ్రెషర్స్‌డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రమణారెడ్డి మాట్లాడుతూ విద్య భవితకు తొలి మెట్టు అని అన్నారు. కార్యక్రమంలో రైల్వే ఉద్యోగి సుబ్బయ్య, ఉపాధ్యాయుడు రామచంద్రుడు, కళాశాల అధ్యాపకులు చంద్ర, శ్రీనివాసులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
ఎమ్మిగనూరు
కర్నూలు ● గురువారం 24 ఆగస్టు 2017
ఎమ్మిగనూరు । నందవరం । గోనెగండ్ల

'వివాహాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి'

ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు పురపాలక సంఘ పరిధిలో జరిగిన వివాహాలను ప్రజలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కంపల్సరీ మ్యారేజ్ రిజిస్ట్రేషన్ యాక్టు -2002ను అనుసరించి ప్రతి వివాహం నమోదు కావాలన్నారు. వివాహం జరిగిన 90 రోజుల వ్యవధిలో మున్సిపల్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యాలయంలోని పౌరసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకొని వివాహ ధ్రువీకరణ పత్రాలను పొందాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారంలోపు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని ఆయన తెలిపారు.

రహదారి ఇలా.. నడిచేదెలా..?

- పెద్దనేలటూరు - పులకుర్తి రహదారికి మోక్షమెన్నడో..
- దారి పొడవునా ముళ్లకంపలు
- రూ. 10కోట్లతో బీవీ ప్రతిపాదనలు

గోనెగండ్ల మండలంలోని పెద్దనేలటూరు-పులకుర్తి గ్రామాల మధ్య ఉన్న రహదారి ముళ్ల పొదలతో నిండి ఉంది. పెద్దనేలటూరు ఎమ్మిగనూరు పరిధిలో, పులకుర్తి కోడుమూరు నియోజకవర్గ పరిధిలో ఉన్నాయి. దీంతో రహదారి నిర్మాణం కలగా మిగిలింది. ఈ మధ్యే ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ ప్రతిపాదనలు పంపారు. నిధులు విడుదల కావలసి ఉంది.

గోనెగండ్ల: మండలంలోని పెద్దనేలటూరు - పులకుర్తి గ్రామాల ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. దీంతో అయా గ్రామాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. పెద్దనేలటూరు, పులకుర్తి గ్రామాల మధ్య రైతులు పంటలను గ్రామాలకు చేర్చుకోడానికి ఇదే ప్రధాన రహదారి. ఈ రెండు గ్రామాల మధ్య నాలుగు కిలోమీటర్ల దూరం ఉంది. రైతులు తమ పొలాలకు వెళ్లాలన్నా, పంట ఉత్పత్తులను ఇంటికి తెచ్చుకోవాలన్నా ఈ దారిలోనే రాకపోకలు సాగించాలి.

వాహనాల రాకపోకలకు ఇబ్బందులు

రహదారి అంతా ముళ్లపొదలతో నిండిఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. చివరకు ద్విచక్ర వాహనాలు వెళ్లాలన్నా కూడా అసౌకర్యంగా ఉంది. అలాగే పెద్దనేలటూరు నుంచి పులకుర్తి మీదుగా గూడూరు, కర్నూలుకు వెళ్లేందుకు గ్రామస్థులు ఈ రహదారి ద్వారానే వెళ్లాలి. అయితే చినుకు పడితే చాలు బురదమయంగా మారి ప్రజలకు అసౌకర్యంగా ఉంది. పెద్దనేలటూరు-పులకుర్తి మధ్య ఉన్న రహదారి ముళ్లకంపలతో నిండి ఉండి ప్రమాదాలకు నిలయంగా మారింది.


ముళ్లపొదలతో నిండిన పెద్దనేలటూరు-పులకుర్తి రహదారి

రూ.10కోట్లతో ఎమ్మెల్యే బీవీ ప్రతిపాదనలు

చిన్నమర్రివీడు నుంచే పెద్దనేలటూరు-పులకుర్తి, గూడూరుకు బీటీ రోడ్డు నిర్మాణానికి ఇటీవల ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి రూ. 10కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. త్వరలోనే నిధులు విడుదలవుతాయని ఎమ్మెల్యే ప్రకటించారు. పనులు ప్రారంభమైతే గ్రామాల రైతులు, ప్రజల రాకపోకల ఇక సమస్య తీరినట్లే.

వేర్వేరు నియోజకవర్గాల్లో రెండు గ్రామాలు

రెండు గ్రామాలు పక్కపక్కనే ఉన్నప్పటికీ పెద్దనేలటూరు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోకి రాగా, పులకుర్తి కోడుమూరు నియోజకవర్గంలోకి వస్తుంది. ఈంతో దాన్ని ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదన్న ఆరోపణలున్నాయి. రహదారిని బాగుచేయాలంటే ఎమ్మిగనూరు, కోడుమూరు నియో జకవర్గాల ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలి. దీంతో రహదారి నిర్మాణం జరగటం లేదని సమాచారం.


చిత్తడిగా మారిన రహదారి

రైతులకు ఇక్కట్లు



స్థానిక రైతుల పొలాలు ఎక్కువగా పులకుర్తి గ్రామ పరిసరాల్లో ఉన్నాయి. అయితే రహదారి మొత్తం ముళ్ల కంపలతో ఉండటంతో వారికి ఇబ్బందులు తప్పటం లేదు. వర్షం వస్తే ఇక అంతే సంగతి అధికారులు స్పందించాలి

- వీరన్న, సర్పంచ్, పెద్దనేలటూరు

ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి



పెద్దనేలటూరు-పులకుర్తి గ్రామాల మధ్య ఉన్న రహదారి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి. స్థానిక ఎమ్మెల్యే నిధులను విడుదల చేసేందుకు చొరవ చూపి చర్యలు తీసుకోవాలి.

- అజయ్‌కుమార్, పెద్దనేలటూరు

'చెత్తకు యూజర్ చార్జీలు చెల్లించాలి'

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని కల్యాణ మండపాలు, హోటళ్లు, దుకాణాల నుంచి పోగయ్యే చెత్తను సేకరించేందుకు చార్జీలు వసూలు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. కల్యాణ మండపం, హోటళ్లకు సంబంధించిన నిర్వాహకులు నెలకు రూ. 1000 దుకాణ యజమానులు రూ.500 చెల్లించాలన్నారు. అందరూ మున్సిపల్ ఆదాయానికి అందరూ సహకరించాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి కృషి: దేశాయి


దేశాయి మాధవరావు

నందవరం: స్థానిక ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని టీడీపీ జిల్లా కార్యదర్శి దేశాయి మాధవరావు పేర్కొన్నారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ దశాబ్దాల నాటి పురాతన ఆలయాన్ని నూతనంగా మార్చేందుకు దేశాయి కుటుంబ సభ్యులు రూ. 10లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. వచ్చే దసరా పండుగకు నూతన ఆలయం నిర్మిస్తామని తెలిపారు.

'మెనూ ప్రకారం భోజనం పెట్టాలి'


భోజనాన్ని రుచిచూస్తున్న ఎంఈవో వినోద్‌కుమార్

గోనెగండ్ల: ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని లేకుంటే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈవో వినోద్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం హెచ్‌కైరవాడి ఎంపీయూపీ పాఠశాలలో భోజనాన్ని రుచిచూచసి, రికార్డులను తనిఖీచేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

'ఎన్టీఆర్ విద్యోన్నతి కౌన్సెలింగ్ తేదీ ప్రకటించాలి'


మాట్లాడుతున్న ఎన్ఎస్‌యూఐ తాలుకా ప్రధాన కార్యదర్శి

ఎమ్మిగనూరు టౌన్: ఎన్టీఆర్ విద్యోన్నతి కౌన్సెలింగ్ తేదీని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఎన్ఎస్‌యూఐ తాలుకా ప్రధాన కార్యదర్శి మౌనేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 4వేల మంది విద్యార్థులు కౌన్సెలింగ్ కోసం ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వీరేష్ యాదవ్, ప్రకాశ్, మురళీ, నాగేష్, లాజర్, అజయ్‌నాయుడు, భాస్కర్ పాల్గొన్నారు.

'మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలి'


శివయ్య స్వామి

ఎమ్మిగనూరు: వినాయక చవితి సందర్భంగా భక్తులు మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకొని పూజలు చేసుకోవాలని వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్యస్వామి సూచించారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ ప్లాస్టిక్, వివిధ రకాల రసాయనాలు కలిపిన విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం వాతావరణం, నీటి కాలుష్యం పెరిగిపోయే అవకాశాలు ఉంటాయన్నారు.పవిత్రమైన మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఏర్పాటు చేసుకోని వాటిని దైవ స్వరూపంగా భావించి పూజలు చేయడం వల్ల పుణ్యప్రాప్తి కలుగుతుందని తెలిపారు.

'ప్రజా సేవకు జీవితాన్ని అంకితం చేసిన టంగుటూరి'


నందవరం గ్రంథాలయంలో నివాళులు

ఎమ్మిగనూరు: ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత, మహా మనిషి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని వేణువిద్యాలయం కరస్పాడెంట్ యుయు ఉరుకుంద అన్నారు. ప్రకాశం పంతులు 145వ జయంతిని వేణువిద్యాలయం, మండల పరిధిలోని బనవాసి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు కర్నూలును రాజధానిగా ప్రకటించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ప్రాజెక్టులు, బ్యారేజీలు, యూనివర్సిటీలు ఏర్పాటు చేశారన్నారు. ప్రాథమిక విద్యను జాతీయం చేసే బిల్లు వంటి నిర్ణయాలను తీసుకున్నారన్నారు. చంద్రావతి, హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నందవరంలో..

ప్రకాశం పంతులు సేవలు మరవరానివని లైబ్రేరియన్ వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి పంపన్నగౌడ్ పేర్కొన్నారు. బుధవారం గ్రంథాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి జరుపుకున్నారు. గజేంద్ర నాయుడు, సూరి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు టౌన్..

ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం జయంతిఏపీ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కోఆర్డినేటర్ నాగభూషణరావు సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమాల్లోను ప్రత్యేక రాష్ట్ర సాధనలోను టంగుటూరి సేవలు అభినందనీ యమన్నారు.

కొత్త మోటార్ సైకిల్ ఆవిష్కరణ


బైక్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరెడ్డి

ఎమ్మిగనూరు: పట్టణంలోని గీతామందిరం సమీపంలోని బజాజ్ షో రూమ్ హారికా మోటార్స్‌లో కొత్త మోటార్ సైకిల్‌ను టీడీపీ జిల్లా కార్యదర్శి పాల కుర్తి శ్రీనివాసరెడ్డి ఆవిష్క రించారు. బుధవారం సీటీ- 100 ఎలక్ట్రానిక్ స్టార్టర్ మోడాల్ మోటార్ సైకిల్‌ను మార్కెట్‌లోకి విడుదల చేశారు. వీరాంజనేయులు గౌడ్, ఉరుకుంద గౌడ్, వెంకటస్వామి గౌడ్, సునీల్‌కుమార్, పాల్గొన్నారు.

పచ్చని చెట్లు నరికివేత


చింతచెట్టు ను నరికి వేస్తూ..

పర్యావ రణాన్ని పరిరక్షించేందుకు మొక్కలను పెంచాలని ప్రభుత్వం పిలుపునిస్తోంది. అవేమి తమకు పట్టవన్నట్లు అధికారులు పట్టణంలోని ప్రధాన కూడలిలో ఉన్న మండల కార్యాలయం ఆవరణలోని భారీ చెట్ల కొమ్మలను అకారణంగా నరికించారు. **- ఎమ్మిగనూరు**

మాజీ ఎంపీపీ మహాలింగారెడ్డి మృతి


మహాలింగారెడ్డి (ఫైల్)

ఎమ్మిగనూరు: మండలంలోని పార్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ మహాలింగారెడ్డి (61) బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. పార్లపల్లి గ్రామానికి చెందినప్పటికీ ఆయన గత కొన్నేళ్లుగా పట్టణంలో నివాసం ఉంటూ వస్తున్నారు. బుధవారం ఉదయం టిఫిన్ చేసిన అనంతరం గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు చికిత్సకు తరలించేందుకు సిద్ధమయ్యే లోపే మృతిచెందారు. మృతదేహాన్ని స్వగ్రామమైన పార్లపల్లికి తరలించారు. కాగా మహాలింగారెడ్డి 1994-99 మధ్య ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అనుచరుడిగా కొనసాగుతూ వచ్చిన ఆయన 1999 చివరిలో ఆయనతో విభేదించి టీడీపీలో చేరారు.

'వివాహాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి'

ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు పురపాలక సంఘ పరిధిలో జరిగిన వివాహాలను ప్రజలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కంపల్సరీ మ్యారేజ్ రిజిస్ట్రేషన్ యాక్టు -2002ను అనుసరించి ప్రతి వివాహం నమోదు కావాలన్నారు. వివాహం జరిగిన 90 రోజుల వ్యవధిలో మున్సిపల్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యాలయంలోని పౌరసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకొని వివాహ ధ్రువీకరణ పత్రాలను పొందాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారంలోపు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని ఆయన తెలిపారు.

రహదారి ఇలా.. నడిచేదెలా..?

- పెద్దనేలటూరు - పులకుర్తి రహదారికి మోక్షమెన్నడో..
- దారి పొడవునా ముళ్లకంపలు
- రూ. 10కోట్లతో బీవీ ప్రతిపాదనలు

గోనెగండ్ల మండలంలోని పెద్దనేలటూరు-పులకుర్తి గ్రామాల మధ్య ఉన్న రహదారి ముళ్ల పొదలతో నిండి ఉంది. పెద్దనేలటూరు ఎమ్మిగనూరు పరిధిలో, పులకుర్తి కోడుమూరు నియోజకవర్గ పరిధిలో ఉన్నాయి. దీంతో రహదారి నిర్మాణం కలగా మిగిలింది. ఈ మధ్యే ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ ప్రతిపాదనలు పంపారు. నిధులు విడుదల కావలసి ఉంది.



ముళ్లపొదలతో నిండిన పెద్దనేలటూరు-పులకుర్తి రహదారి



చిత్తడిగా మారిన రహదారి

గోనెగండ్ల: మండలంలోని పెద్దనేలటూరు - పులకుర్తి గ్రామాల ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. దీంతో అయా గ్రామాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. పెద్దనేలటూరు, పులకుర్తి గ్రామాల మధ్య రైతులు పంటలను గ్రామాలకు చేర్చుకోడానికి ఇదే ప్రధాన రహదారి. ఈ రెండు గ్రామాల మధ్య నాలుగు కిలోమీటర్ల దూరం ఉంది. రైతులు తమ పొలాలకు వెళ్లాలన్నా, పంట ఉత్పత్తులను ఇంటికి తెచ్చుకోవాలన్నా ఈ దారిలోనే రాకపోకలు సాగించాలి.

వాహనాల రాకపోకలకు ఇబ్బందులు

రహదారి అంతా ముళ్లపొదలతో నిండిఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. చివరకు ద్విచక్ర వాహనాలు వెళ్లాలన్నా కూడా అసౌకర్యంగా ఉంది. అలాగే పెద్దనేలటూరు నుంచి పులకుర్తి మీదుగా గూడూరు, కర్నూలుకు వెళ్లేందుకు గ్రామస్థులు ఈ రహదారి ద్వారానే వెళ్లాలి. అయితే చినుకు పడితే చాలు బురదమయంగా మారి ప్రజలకు అసౌకర్యంగా ఉంది. పెద్దనేలటూరు-పులకుర్తి మధ్య ఉన్న రహదారి ముళ్లకంపలతో నిండి ఉండి ప్రమాదాలకు నిలయంగా మారింది.

రూ.10కోట్లతో ఎమ్మెల్యే బీవీ ప్రతిపాదనలు

చిన్నమర్రివీడు నుంచే పెద్దనేలటూరు-పులకుర్తి, గూడూరుకు బీటీ రోడ్డు నిర్మాణానికి ఇటీవల ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి రూ. 10కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. త్వరలోనే నిధులు విడుదలవుతాయని ఎమ్మెల్యే ప్రకటించారు. పనులు ప్రారంభమైతే గ్రామాల రైతులు, ప్రజల రాకపోకల ఇక సమస్య తీరినట్లే.

వేర్వేరు నియోజకవర్గాల్లో రెండు గ్రామాలు

రెండు గ్రామాలు పక్కపక్కనే ఉన్నప్పటికీ పెద్దనేలటూరు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోకి రాగా, పులకుర్తి కోడుమూరు నియోజకవర్గంలోకి వస్తుంది. ఈంతో దాన్ని ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదన్న ఆరోపణలున్నాయి. రహదారిని బాగుచేయాలంటే ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలి. దీంతో రహదారి నిర్మాణం జరగటం లేదని సమాచారం.

రైతులకు ఇక్కట్లు



స్థానిక రైతుల పొలాలు ఎక్కువగా పులకుర్తి గ్రామ పరిసరాల్లో ఉన్నాయి. అయితే రహదారి మొత్తం ముళ్ల కంపలతో ఉండటంతో వారికి ఇబ్బందులు తప్పటం లేదు. వర్షం వస్తే ఇక అంతే సంగతి అధికారులు స్పందించాలి

- వీరన్న, సర్పంచ్, పెద్దనేలటూరు

ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి



పెద్దనేలటూరు-పులకుర్తి గ్రామాల మధ్య ఉన్న రహదారి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి. స్థానిక ఎమ్మెల్యే నిధులను విడుదల చేసేందుకు చొరవ చూపి చర్యలు తీసుకోవాలి.

- అజయ్‌కుమార్, పెద్దనేలటూరు

'చెత్తకు యూజర్ చార్జీలు చెల్లించాలి'

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని కల్యాణ మండపాలు, హోటళ్లు, దుకాణాల నుంచి పొగయ్యే చెత్తను సేకరించేందుకు చార్జీలు వసూలు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. కల్యాణ మండపం, హోటళ్లకు సంబంధించిన నిర్వాహకులు నెలకు రూ. 1000 దుకాణ యజమానులు రూ.500 చెల్లించాలన్నారు. అందరూ మున్సిపల్ ఆదాయానికి అందరూ సహకరించాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి కృషి: దేశాయి



దేశాయి మాధవరావు

నందవరం: స్థానిక ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని టీడీపీ జిల్లా కార్యదర్శి దేశాయి మాధవరావు పేర్కొన్నారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ దశాబ్దాల నాటి పురాతన ఆలయాన్ని నూతనంగా మార్చేందుకు దేశాయి కుటుంబ సభ్యులు రూ. 10లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. వచ్చే దసరా పండుగకు నూతన ఆలయం నిర్మిస్తామని తెలిపారు.

'మెనూ ప్రకారం భోజనం పెట్టాలి'



భోజనాన్ని రుచిచూస్తున్న ఎంఈవో వినోద్‌కుమార్

గోనెగండ్ల: ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని లేకుంటే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈవో వినోద్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం హెచ్.కైరవాడి ఎంపీయూపీ పాఠశాలలో భోజనాన్ని రుచిచూచసి, రికార్డులను తనిఖీచేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

'ప్రజా సేవకు జీవితాన్ని అంకితం చేసిన టంగుటూరి'



నందవరం గ్రంథాలయంలో నివాళులు

ఎమ్మిగనూరు: ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత, మహా మనిషి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని వేణువిద్యాలయం కరస్పాండెంట్ యుయు ఉరుకుంద అన్నారు. ప్రకాశం పంతులు 145వ జయంతిని వేణువిద్యాలయం, మండల పరిధిలోని బనవాసి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు కర్నూలును రాజధానిగా ప్రకటించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ప్రాజెక్టులు, బ్యారేజీలు, యూనివర్సిటీలు ఏర్పాటు చేశారన్నారు. ప్రాథమిక విద్యను జాతీయం చేసే బిల్లు వంటి నిర్ణయాలను తీసుకున్నారన్నారు. చంద్రావతి, హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నందవరంలో..

ప్రకాశం పంతులు సేవలు మరవరానివని లైబ్రేరియన్ వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి పంపన్నగౌడ్ పేర్కొన్నారు. బుధవారం గ్రంథాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి జరుపుకున్నారు. గజేంద్ర నాయుడు, సూరి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు టౌన్..

ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం జయంతిఏపీ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కోఆర్డినేటర్ నాగభూషణరావు సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమాల్లోను ప్రత్యేక రాష్ట్ర సాధనలోను టంగుటూరి సేవలు అభినందనీ యమన్నారు.

కొత్త మోటార్ సైకిల్ ఆవిష్కరణ



బైక్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరెడ్డి

ఎమ్మిగనూరు: పట్టణంలోని గీతామందిరం సమీపంలోని బజాజ్ షో రూమ్ హారికా మోటార్స్‌లో కొత్త మోటార్ సైకిల్‌ను టీడీపీ జిల్లా కార్యదర్శి పాల కుర్తి శ్రీనివాసరెడ్డి ఆవిష్క రించారు. బుధవారం సీటీ- 100 ఎలక్ట్రానిక్ స్టార్టర్ మోడాల్ మోటార్ సైకిల్‌ను మార్కెట్‌లోకి విడుదల చేశారు. వీరాంజనేయులు గౌడ్, ఉరుకుంద గౌడ్, వెంకటస్వామి గౌడ్, సునీల్‌కుమార్, పాల్గొన్నారు.

పచ్చని చెట్లు నరికివేత



చింతచెట్టు ను నరికి వేస్తూ..

పర్యావ రణాన్ని పరిరక్షించేందుకు మొక్కలను పెంచాలని ప్రభుత్వం పిలుపునిస్తోంది. అవేమి తమకు పట్టవన్నట్లు అధికారులు పట్టణంలోని ప్రధాన కూడలిలో ఉన్న మండల కార్యాలయం ఆవరణలోని భారీ చెట్ల కొమ్మలను అకారణంగా నరికించారు. **- ఎమ్మిగనూరు**

'ఎన్టీఆర్ విద్యోన్నతి కౌన్సెలింగ్ తేదీ ప్రకటించాలి'



మాట్లాడుతున్న ఎన్ఎస్‌యూఐ తాలుకా ప్రధాన కార్యదర్శి

ఎమ్మిగనూరు టౌన్: ఎన్టీఆర్ విద్యోన్నతి కౌన్సెలింగ్ తేదీని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఎన్ఎస్‌యూఐ తాలుకా ప్రధాన కార్యదర్శి మౌనేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 4వేల మంది విద్యార్థులు కౌన్సెలింగ్ కోసం ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వీరేష్ యాదవ్, ప్రకాశ్, మురళీ, నాగేష్, లాజర్, అజయ్‌నాయుడు, భాస్కర్ పాల్గొన్నారు.

'మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలి'



శివయ్య స్వామి

ఎమ్మిగనూరు: వినాయక చవితి సందర్భంగా భక్తులు మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకొని పూజలు చేసుకోవాలని వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్యస్వామి సూచించారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ ప్లాస్టిక్, వివిధ రకాల రసాయనాలు కలిపిన విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం వాతావరణం, నీటి కాలుష్యం పెరిగిపోయే అవకాశాలు ఉంటాయన్నారు.పవిత్రమైన మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఏర్పాటు చేసుకోని వాటిని దైవ స్వరూపంగా భావించి పూజలు చేయడం వల్ల పుణ్యప్రాప్తి కలుగుతుందని తెలిపారు.

'నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి'

కౌతాళం: రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న గ్రామ సేవకులను ప్రభుత్వం నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం ఆదోని డివిజన్ ఉపాధ్యక్షుడు ప్రహ్లాద డిమాండ్ చేశారు. బుధవారం కౌతాళంలో మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం గ్రామ సేవకులకు రూ.10,700 వేతనంగా ఇస్తోందని, మన రాష్ట్రంలో రూ. 6,400 మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మాజీ ఎంపీపీ మహాలింగారెడ్డి మృతి



మహాలింగారెడ్డి (ఫైల్)

ఎమ్మిగనూరు: మండలంలోని పార్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ మహాలింగారెడ్డి (61) బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. పార్లపల్లి గ్రామానికి చెందినప్పటికీ ఆయన గత కొన్నేళ్లుగా పట్టణంలో నివాసం ఉంటూ వస్తున్నారు. బుధవారం ఉదయం టిఫిన్ చేసిన అనంతరం గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు చికిత్సకు తరలించేందుకు సిద్ధమయ్యే లోపే మృతిచెందారు. మృతదేహాన్ని స్వగ్రామమైన పార్లపల్లికి తరలించారు. కాగా మహాలింగారెడ్డి 1994-99 మధ్య ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అనుచరుడిగా కొనసాగుతూ వచ్చిన ఆయన 1999 చివరిలో ఆయనతో విభేదించి టీడీపీలో చేరారు.